THE ANDHRA PATRIKA-MADRAS.

త్వరపడుడు! — త్వరపడుడు!
టామ్‌సాయర్ (మార్క్‌ట్వేన్) వెల 2-0-0
కాంచనద్వీపం (స్టీవెన్సన్) వెల 1-8-0
అనువాదం: నండూరి రామమోహనరావు
ఆంధ్ర గ్రంథమాల పోస్టు బాక్సు 212, మద్రాసు-1

ఆంధ్రపత్రిక

318245

విశాలాంధ్రయందు 21 కేంద్రములలో
ప్రజలు తండోతండములుగ వచ్చి చూచుచున్నారు.
యువవారి
టింగ్‌రంగా
దర్శకుడు బి ఎ సుబ్బారావు

Regd. N M ఎట 39 వచిక 81 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శనివార 21-6-1952 వె 1 అణా హాలీ 0 1-2

ఏకేంద్రీకరణ మంచిదే; ఐతే, దాన్ని తెగేవరకూ బిగించకూడదు

పునః కేంద్రీకరణకు దోహదమిచ్చే వరకే ఉపయోగపడాలని రాజాజీ

[illegible] ముఖ్యమంత్రి శ్రీ గోపాలాచారిగారు రాజాజీ హాలులో వా ఉ య పా ళి వారు

మద్రాసు, జూన్ [illegible], సాధ్యమైనంతవరకు అధికారం వికేంద్రీకరణం కావాలనే ప్రాతిపదిక సిద్ధాంతాన్ని నేను అంగీకరిస్తున్నాను అయితే ఈ సిద్ధాంతాన్ని చివరి దాకా లాగినట్లయితే వ్యవహారమంతా భిన్నాభిన్నం అయిపోగలదు దేహావయవాలు అన్నీ కలసి పనిచేసినప్పుడే బండి నడుస్తుంది లేకపోతే మృత్యువు ప్రాప్తిస్తుంది అందువల్ల, జీవితంలో క్రమమైన సంఘర్షణ అవసరమని మనం గుర్తించాలి మళ్లీ ఏకీకరణకు పనిచేసి ఉత్తమప్రయోజనాన్ని సాధించే ఉద్దేశంతోనే, సాధ్యమైనంతవరకు వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని వ్యవహరించాలి," అని మద్రాసు ప్రభుత్వముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు ఇవాళ ఉదయం రాజాజీ హాలులో రాష్ట్ర మున్సిపల్ అధ్యక్షుల మండలి తృతీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

స్థానిక శాఖా మంత్యులు కాయకాటి శంకరరెడ్డిగారు సభాధ్యక్షత వహించారు

కమిటీల నియామకంవల్ల ప్రయోజనం లేదనీ, సమస్యలన్నీ అందరికీ తెలిసేఉన్నవనీ, ఈ సమస్యలను ఎల్లా పరిష్కరించాలన్నదే నిర్ణయించవలసి ఉన్నదనీ రాజగోపాలాచారిగారు అన్నారు.

సమావేశం 9-30 గంటలకు ప్రారంభమైంది వేదికపై ముఖ్యమంత్రికితోడు మంత్రులు ఎ బి షెట్టి, శంకరరెడ్డి, రంగారెడ్డి పట్టి కృష్ణస్వామయ్యర్, వాగన్నగౌడ్ డా॥ మల్లవరపు వెంకట కృష్ణారావు, డా॥ ఉడేపి కృష్ణారావు చాంబరు అధ్యక్షులు టి కె రామా, కార్యదర్శి తెన్నేటి చలపతిరావు, మేయరు పి బసవలింగం గారలు ఆసీనులయ్యారు సభాంగణంలో స్థానిక ప్రభుత్వశాఖ కార్యదర్శి శివానందం, స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ ప్రభాకరరావు కాయకాలు, మద్రాసు కార్పొరేషను కమిషనరు పి వరదరాజులు నాయుడు, చీఫ్ ఇంజనీరు ఎం ఎస్ తిరుమలై అయ్యంగార్, అనేకమంది పురపాలకసంఘ అధ్యక్షులు ఉపాధ్యక్షులు హాజరయ్యారు

మధురై మున్సిపల్ సంఘాధ్యక్షులు టి కె రామాగారు స్వాగతోపన్యాసంలో ఇల్లా చెప్పారు

"ఈ తృతీయ సమావేశానికి మీరాందరూ హృదయపూర్వక స్వాగతమిస్తున్నాను ఎన్నిక అనంతరం దేశమంతటా ప్రజాప్రభుత్వములు పనిచేయుచున్నవి ప్రజాప్రభుత్వముల అండను నిలచి మన దేశ ప్రతిష్ఠను ఇనుమడింపచేయుట మన అందరి కర్తవ్యమై ఉన్నది మనరాష్ట్రమునకు రాజాజీ వంటి బుద్ధిశాలి, అనుభవశాలి అధినేత అవడము మన అందరి అదృష్టము ఆహారధాన్యాల కంట్రోళ్లను రద్దుచేసి సంస్కరణలలో వారు అప్పుడే మద్రాసుదే అగ్రతాంబూలమని ఋజువుచేసినారు ఈ విషయంలో అన్నిపార్టీల వారు తరతమ్యవ్యక్తులు ముఖ్యమంత్రికి హృదయపూర్వక సహకారము ఇవ్వాలి'

"ప్రజాస్వామ్య నిర్వహణకు పురపాలక సంఘములు శిక్షణా శిబిరముల నుండి ఉన్నవి గాని కమిషనర్ల వియోగముతో పురపాలక సంఘ అధ్యక్షులధికారములు కున్న చుట్టబడి, ఆ పదవివట్టి ఉత్సవ విగ్రహమే అయినది ఈ లోపంవల్ల ప్రజాప్రతినిధులు ఈ సంస్థలవల్ల చెయ్యవలసిన పనిని చేయుటకు తగిన ఉత్సాహమును పొందలేకున్నారు

"పురపాలక సంస్థలు నిజమైన ప్రజాస్వామ్య సంస్థలుగా చేయుటకు 1948 లో మా సంస్థ పృషింప బడినది ముక్తపరిగా మూడవది ఇది కమిషనర్లను తీసివేసి మద్రాసుజిల్లా మున్సిపాలిటీల చట్టాన్ని 1920 స్థాయిలోనికి తేవాలి రాష్ట్రాధికారులకు మా పై అనవసర అధికారాలు ఇస్తూ వచ్చిన ఉత్తర్వు

(2-వ పేజీ చూడుడు)

భొంబైకార్పొరేషన్‌కు ఆంధ్రులు మహాజరు

[illegible] రిజర్వ్‌లో తెలుగు [illegible] "కమాటీలు"గా పేర్కొన్న దాన్ని బొంబాయిలోని రెండు లక్షలమంది ఆంధ్రులు తీవ్రంగా నిరసించారు తెలుగువారిని "కమాటీ"గా పేర్కొనడం "ఆంధ్రజాతికి ఆంధ్ర సంస్కృతికి అవమానకర మని వారు అభిప్రాయపడ్డారు

నగరంలో తెలుగువారు ఎక్కువగా నివసించే ప్రదేశానికి ప్రస్తుత మున్న "కమాటీపురా" అనే పేరు తీసివేసి మరేదైనా గౌరవనీయమైన పేరు పెట్టమని కోరుతూ నగరంలోని ఆంధ్రులు మ్యునిసిపల్ కౌన్సిల్‌కు ఒక విజ్ఞప్తి సమర్పించారు వందలాది మంది ఆంధ్రులు దానిపై సంతకాలు చేశారు.

రెమిషన్ ప్రాంతాల్లో బలాత్కారంగా శిస్తు వసూలు పద్ధతికి స్వస్తి

మద్రాసు, జూన్ 20 ప్రతికూల వాతావరణ పరిస్థితులకు గురి అయిన ప్రాంతాలలోను, ప్రత్యేక రెమిషన్ మంజూరుచేసిన ప్రాంతాలలోను వర్షమూన భవిష్యత్ రైతులు ప్రభుత్వానికి చెల్లితి వలసిన లాండ్ రెవెన్యూ శిస్తులు వసూళ్ళ సందర్భంలో తుదరాదు రెవెన్యూ వసూళ్ళ చట్టంక్రింద అవలంబించ బడుతున్న బలాత్కార విధానాలకు తక్షణం స్వస్తి చెప్పవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది ఇంతవరకు వర్తింపచేసిన బలాత్కార విధానాలుకూడా వెంటనే విరమింపచేయు

రాష్ట్రమున్సిపల్ అధ్యక్షులమహాసభలో ముఖ్యమంత్రి ఉద్బోధ

'స్వల్ప అవరోధాలను గొప్పచేయక సత్వరమే రాష్ట్రం నిర్మించండి'

కొరియా సమస్యపై బ్రిటిష్‌వారి విమర్శలు

రక్షణమంత్రి అలెగాండర్ [illegible]

ఎడ్మంటన్, అల్బర్టా, జూన్ 19: కొరియా వ్యవహారం అమెరికా మూలానే పాడైపోయిందని బ్రిటిష్‌వారు చేస్తున్న విమర్శలు చాలా అయుక్తమైనవిగాను నిర్హేతుకమైనవిగాను ఉన్నవని బ్రిటిష్ రక్షణ శాఖామంత్రి లార్డ్ అలెగ్జాండర్ గత రాత్రి ఇక్కడ స్పష్టం చేశాడు

కొరియాను గురించిన సమాచారం బ్రిటిష్‌వారికి సరిగా అందటం లేదు, ఈవిమర్శలన్నీ అజ్ఞానంవల్ల పుట్టినవే గాని ఆచితూచి చేసినవికావు కొరియాలో అసలు ఏం జరుగుతున్నదో అక్కడి నిజస్థితిగతుల స్వరూపం ఏమిటో బ్రిటిష్ ప్రజలకు ఏమీ తెలియదు తెలిసిన వారెవరూ ఇలాంటి విమర్శలకు దిగరు."

గడ్డివాముల దహనం

తెనాలి, జూన్ 18 ఈ శాఖాబూకాయెడ్లపల్లి గ్రామంలో 9 గడ్డి వాములు తగులబడిపోయినవి ఇందువల్ల సుమారు 5 వేల రూ నష్టం వాటిల్లినట్లు తెలుస్తున్నది స్వ వి

నెహ్రూకు స్వామీసీతారాం విజ్ఞప్తి

ఆంధ్రుల ప్రత్యేక రాష్ట్రవాంఛకు కారణాల వివరణ

భీమవరం, జూన్ 19 ఇవాళ ప్రార్థనానంతర సమావేశంలో స్వామి సీతారాం "ఆంధ్రరాష్ట్రం ఎందుకు కావాలి" అన్న విషయంపై ఒక ప్రకటనచేస్తూ, భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఆంధ్రరాష్ట్ర సమస్యా పరిష్కారానికి, యింకా యేవో అవరోధాలున్నాయని పదే పదే వల్లించక, సత్వరమే రాష్ట్ర నిర్మాణానికి దర్యాప్తుకొనాలి అనివిజ్ఞప్తిచేశాడు

"అపరిష్కృతంగా మిగిలి ఉన్న కొద్ది అవరోధాలను సక్రమమైన పద్ధతిలో పరిష్కరించుకోవాలని ప్రజలకే వదలివేయవచ్చు రాష్ట్ర నిర్మాణ ప్రయత్నంలో, యీ అవరోధాలు ఎదారిలో ఎండమావుల్లా అదృశ్యమైపోతాయి కాండ్ బేబిల్ సమావేశం ద్వారాగాని, ముఖాముఖి సంప్రదింపుల ద్వారా గాని, సద్భావత్రిత్వం ద్వారాగాని, సమగ్రము, విస్పష్టికముగా ఆయా పక్షాల వాదోపవాదాలను విచారించి, భారతప్రభుత్వమే తుది నిర్ణయం చేయడం శ్రేయస్కరమైన పద్ధతి

అవరోధాలు తొలగిపోగలవు" అని స్వామి సీతారాం సూచిస్తున్నారు పరిష్కారం సాధ్యంగాని సమస్య అంటూ ఉండదన్న సంగతి ప్రభుత్వం గ్రహించాలని స్వామిజీ అన్నారు ఆంధ్రులకు రాష్ట్రం ఎందుకు కావాలో వివరిస్తూ యిలా చెప్పారు "ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రం యేర్పడితే అందువల్ల, పారిశ్రామిక యజమానులకే గాదు వారి పరిశ్రమలలో పనిచేసే కార్మికులకుగూడా, భూస్వాములకే గాదు, భూమిలేని నిరుపేద రైతులకు గూడా, బణిక్ ప్రముఖులు భూస్వాములకే కాయకష్టంచేసే వారికాలుబార్లకుగూడా మేలవుతుంటే గాక

(2 వ పేజీ చూడుడు)

ఏలూరులో మళ్లీ ధర హెచ్చుదల

ధాన్యధర బస్తా రు. 23. బియ్యం శేరు 8 అణాలు

ఏలూరు, జూన్ 17, [illegible] రద్దు ఫలితంగా, ప్రభుత్వం ఖరారుచేసి పడవబడుతున్న బియ్యపు కొటాలు మూసివేయ బడడంతో, బియ్యంధర (మొదటిపంట కొటాబియ్యం) శేరు 0-7-0 నుండి క్రమ 0-8-0 పెరిగింది మొదటికంటె ధాన్యంధర రు 20/- బస్తానుండి బస్తా 1 కి రు 26 వరకూ పెరిగింది ధాన్యంధర హెచ్చుగా పెరిగినా, బియ్యంధర శేరుకు 0-8-6 కంటె పెరగకపోవడానికి కారణం, ఎదివరలో రు 20/- బస్తాగూడ, ప్రభుత్వం సర్‌చార్జీ వేసి, తి మెత్తం కలిసి శేరు 0-7-0 కు అమ్ముచుండినది ఈ సర్‌చార్జీ ఇప్పుడు ప్రభుత్వం వసూలు చేయడంలేదు కనుక ఈ లేదా, ధరలో హెచ్చుదనప్పటికీ, బియ్యంధర ఎక్కువగా హెచ్చలేదు

అధికారుల మరల కొటాబియ్యపు డిపోలు తెరవవలసివచ్చినా ఉత్తర్వు తిచ్చివారనీ, అవి తెరవగానే బియ్యంధర మరలా పడిపోవచ్చునని అనుకుంటున్నారు.

కాశ్మీర్ రాజరికం భవిష్యత్తుపై ఢిల్లీలో త్రైపక్ష సమావేశం ఏర్పాటు

వచ్చేగురువారం నెహ్రూ అబ్దుల్లా కరణ్ సింగ్ లసమాలోచన

న్యూఢిల్లీ, జూన్ 19 కాశ్మీరులో వంశానుగత రాజరికం భవిష్యత్తు విషయమై అంత్యనిర్ణయం చేయడానికి జూన్ 26 వ తేదీన ఢిల్లీలో త్రివర్ణసభ జరుగుతుంది ఈ సభలో భారతప్రధాని నెహ్రూ, కాశ్మీరు ప్రధాని షేక్ అబ్దుల్లా, కాశ్మీర్ పాలకుడు యువరాజ్ కరణ్‌సింగ్ పాల్గొంటారు

ప్రారంభ సంభాషణల మొదటిదశ పూర్తి అవడంవల్ల కాశ్మీరు రెవెన్యూ మంత్రి బాయకశ్వామి యిక్కడికి వచ్చిన కాశ్మీరు రాయబారవర్గం శ్రీనగరుకు బయలుదేరి వెళ్లుతున్నది యువరాజ్ కరణ్‌సింగు ఢిల్లీలోనే వుంటారు. 26 తేదీలోపుగా నెహ్రూ, షేక్ అబ్దుల్లా, శ్రీ గోపాలస్వామి అయ్యంగారు కాశ్మీరులో రాజరికాన్ని రద్దుచేసే విషయమై తుది నిర్ణయంగా చర్చలు జరిపి కాశ్మీరు సంబంధమైన అసేంబ్లీ సమస్యలతో కూడుకొన్న ఈ సూచనపై భారతప్రభుత్వ వైఖరిని నిర్ణయిస్తారని తెలుస్తున్నది

భారతప్రభుత్వ ప్రతినిధులతో తాము జరిపిన చర్చలను కాశ్మీరు రాయబారవర్గంవారు అతి గూఢంగా అట్టిపెట్టుతున్నారు ఐనప్పటికీ కాశ్మీరు రాజ్యాంగపరిషత్తు నిర్ణయానికి అనుగుణమైన సిద్ధాంతాన్ని భారత ప్రభుత్వంవారు సంపూర్ణంగా అంగీకరిస్తారని బాగా తెలిసినవారు చెప్పుతున్నారు యువరాజ్ కరణ్ సింగును కాశ్మీరు మొదటి అధిపతిగా ఎన్నుకొందామని కాశ్మీరు ప్రతినిధులు సూచించినట్లు గూడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది

ఇదే తేదీన సమావేశంలో భారత ప్రభుత్వ ప్రతినిధి పండిత నెహ్రూతో బాటు మౌలానా ఆజాద్, శ్రీ గోపాలస్వామి అయ్యంగారలు గూడా పాల్గొంటారు కాశ్మీరు ప్రభుత్వప్రతినిధి షేక్ మహమ్మద్ అబ్దుల్లాతోపాటు ఎక్స్ ఏ షేగ్, ఇతర కాశ్మీర్ జాతీయ కాన్ఫరెన్సు నాయకులు పాల్గొంటారు.

కాశ్మీరు ప్రజాపరిషత్తు ఆందోళన

జమ్మూ, జూన్ 19 కాశ్మీరు రాజ్యాంగపరిషత్తు చేసిన అనుచితమైన నిర్ణయమునకు అపరిమితమైన ఆందోళన వెలిబుచ్చి తీర్మానాన్ని జమ్మూకాశ్మీరు ప్రజాపరిషత్తు కార్యవర్గంవారుచేశారు పంథాన్నానికి ప్రత్యేక పతాకము యేర్పరిచే విషయమునను రాజవంశమునకు వ్యక్తి చెప్పే విషయమునను జరిగిన అసేంబ్లీపూరితమైన ఉపన్యాసాలకుగూడా సభివారు ఆందోళన వెలిబుచ్చారు 'పంథాన్నానికి ప్రత్యేక ఒక్క పతాకము యేర్పరచుటం భారతరాజ్యాంగానికి విరుద్ధము రాష్ట్రాలు సర్వస్వాతంత్ర్యానికి చిహ్నంగా ప్రత్యేక పతాకాలను ఎగురవేయడానికి రాజ్యాంగ విధానం అనుమతించు పక్షాన ప్రత్యేకతకు చిహ్నము సంస్థానంలో వివిధ శ్రేణుల ఐక్యతకు చిహ్నమైన రాజరికాన్ని రద్దుచేస్తే సంస్థానం విచ్ఛిన్నమవుతుంది ఇలా చేయడానికి రాజ్యాంగ సంబంధమైన చిక్కులుగూడా అనేకం వున్నవి రాజ్యాధిపతిని ఎన్నుకోడం భారత రాజ్యాంగ ధిక్కరణ అవుతుంది కాశ్మీరు రాజ్యాంగపరిషత్తు చేసిన ఈ రెండు నిర్ణయాలను అన్యత్రుడు అంగీకరించకూడదు' అని తీర్మానం తెలుపుతున్నది

ఈ సందర్భమున అధ్యక్షునికి ఒక విజ్ఞప్తి సమర్పించ సభవారు నిశ్చయించారు

అమెరికన్ ఉక్కు పనివారి సమ్మె

టాఫ్ట్-హార్ట్లేచట్టంక్రిందచర్య

ట్రూమన్ వ్యాఖ్య

వాషింగ్టన్, జూన్ 19 ప్రస్తుతం పమ్మె జరిగిస్తున్న 6,00,000 మంది ఉక్కు పనివారిపై టాఫ్ట్ హార్ట్లే కార్మికచట్టం అనుసరించి చర్యలు జరిపే విషయం పరిశీలిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ తూరోజున ప్రకటించారు అయితే తిరిగి పనిలో ప్రవేశించమని టూ ప్రభుత్వం చేసే ఉత్తర్వును, న్యాయస్థానాల ఉత్తర్వును కూడా ఉక్కు పనివారు పాటించకపోవచ్చుననికూడా ఆయన చెప్పారు

పత్రికా విలేఖరులతో గోష్ఠిలో ఆయన ఇంకా ఇలా అన్నారు "1947 లో నేను టీటో చేసినప్పటికీ కాంగ్రెసు టాఫ్ట్-హార్ట్లే చట్టం చేసినది ఈ పమ్మె కొనసాగితే అమెరికాలో ప్రతి పరిశ్రమకు దెబ్బతగులుతుంది రక్షణపరిశ్రమ అప్పుడే దెబ్బతిన్నది"

నాల్గునెలలు గడపగలిగితే చెన్నరాష్ట్రం ధాన్యం కంట్రోల్ రద్దుకు తట్టుకున్నట్లేననికిద్వాయ్

సైనిటాల్ జూన్ 19: కంట్రోల్సు రద్దు చేయడంవల్ల యేర్పడిన పరిస్థితికి తట్టుకొని మద్రాసు నిలవ గలుగుతుందని ఆహారశాఖ మంత్రి కిద్వాయ్‌గారు నేడు ఇక్కడ పత్రికాప్రతినిధులతో అన్నారు 'మద్రాసులో పరిస్థితులు చక్కబడుతవని నేను తలుస్తాను నాలుగునెల్లు గడిచితే వారికి జయం చేకూరుతుంది రవాణా ఇబ్బందులవల్ల బహిరంగ మార్కెటులో ధరలు హెచ్చుపుంజా చేయడానికి మద్రాసు రాష్ట్రమునందలి మిగులు ప్రాంతాల్లో చవకధర దుకాణాలు తెరవాల్సి వచ్చింది' అని కిద్వాయిగారు అన్నారు

కంట్రోలు విషయమై ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ మంత్రి ఇలా అన్నారు "రేషను దుకాణాలలో కంటె బహిరంగ మార్కెటులో ప్రజలకు ఆహారం చవకగా దొరికేటట్లయితే వారిని అలాగా బహిరంగ మార్కెటులో కొనుక్కొనిస్తాను కంట్రోలు అవసరముండదు ధరలు హెచ్చుగా వున్నప్పుడే కంట్రోలు ప్రజలకు లాభకరంకాదు ధరలు తగ్గించడమే ప్రభుత్వ సమస్య ధరలు హెచ్చుగా వున్న ప్రదేశాల్లో ప్రజలు చాలా కష్టాలపాలవుతున్నారు భారతదేశం వంటి దేశంలో అన్ని ప్రాంతాలకు ఒకే ఆహార విధానం అవలంబించ వీలులేదు కావలసిన దానికంటె మనకు హెచ్చుధాన్యం వున్నది ఈ ధాన్యం సంవత్సరం పొడుగునా సరిపోతుంది ఆహారధాన్యాల దిగుమతి విషయంలో నష్టం చేసుకున్నాము ఈ సంవత్సరం ధాన్యం దిగుమతి పంటలపై ఆధారపడి వుంటుంది పంటలు పుష్కలంగా పండితే దిగుమతి చేసుకోవలసిన అవసరమే వుండదు."

కేంద్రప్రభుత్వ స్థాయి సంఘాల రద్దు

న్యూఢిల్లీ, జూన్ 20 భారత ప్రభుత్వం తన వివిధ శాఖలకూ సంబంధించి ఉన్న స్థాయిసంఘాలన్నిటినీ రద్దు చేయటానికి నిశ్చయించిందని నెహ్రూ పార్లమెంటులో వెల్లడించారు

40 లక్షలటన్నులబియ్యం సప్లయికి బర్మాసంసిద్ధత

బర్మాప్రధాని కార్యదర్శి ప్రకటన

బొంబై జూన్ 20 "ఇండియాకు సాలీనా కావలసిన 40 లక్షల టన్నుల బియ్యాన్ని సప్లయి చేయటానికి బర్మా సిద్ధంగా ఉన్నది ఇప్పటికన్నా ఎక్కువ బియ్యం కావలసిందీ లేనిదీ ఇండియా తేల్చుకోవాలి ఇండియా కావాలంటే మాదగ్గర మిగిలే యావత్తు బియ్యాన్ని సప్లయి చేయటానికి మేము సిద్ధం" అని బర్మా ప్రధానికి పార్లమెంటరీ కార్యదర్శిగాఉన్న ఉక్యిన్ సా నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు

బర్మా వైద్య సంఘానికి నాయకుడుగా ఇప్పుడీయన ఇక్కడకువచ్చారు "సింహళం, బ్రిటన్, ఇండోనీషియాలకు బియ్యం సప్లయి చేయటానికి బర్మా ప్రస్తుతం మాట ఇచ్చినది అయినప్పటికీ బియ్యం సప్లయి విషయంలో అన్ని దేశాలకన్నా ఇండియాకు మేము మొట్టమొదట ప్రాధాన్యత ఇవ్వవలసి ఉన్నది దీని ఖరీదును మేము ఇండియాకు చెల్లించవలసిన అప్పుల కింద చెల్లు చేసుకోవచ్చు బాకీలకు తొందరపెట్టకుండా ఇండియా మా పట్ల ఎంతో ఉదారంగా ప్రవర్తించింది ఇప్పుడు ఇండియా ఆహార కొరతను అనుభవిస్తుంటే మేము చాతనైన సహాయం చేస్తాము

బర్మా ప్రభుత్వం రైతుల దగ్గర 6200 టన్నుల బియ్యాన్ని 800 రూపాయల కొనుగోలు చేస్తున్నది కనుక, ధర ఎక్కువగా ఉండదు

ఇండియా, బర్మాలు రెండూ సహకరించటం అవసరం ఇది ఉంటే కలప దిగుమతులను తగ్గించుకుని ఆహార దిగుమతులను హెచ్చించవచ్చు బర్మా యిప్పుడు 20 కోట్ల రూపాయల ఇనుము తాళాలను దిగుమతి చేస్తున్నది

ఇండియా, బర్మా, ఇండోనీషియా ఇండోచైనా, మలయాలు ఏకమయితే ప్రపంచమంతా గౌరవిస్తుందని ఆయన అన్నారు బ్రిటిషువాళ్లను మా అయాలోనుంచి పెట్టి వేయాల్సిందే వనీ, అయితే కమ్యూనిస్టులపట్ల పక్షపాతి దనీ ఆయన అన్నారు తమ దేశంలో కమ్యూనిస్టు సమస్య ఈ ఏడాది లో పరిష్కారమవుతుందని ఆయన తెలియచేశారు.

కమ్యూనిస్టు వైఖరిమారితే సాయుధబలాల తగ్గింపు

అసెంబ్లీలో హైద్రాబాద్ ముఖ్యమంత్రిస్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాద్, జూన్ 17 "కమ్యూనిస్టు మూలవిభావంలో మార్పు కలిగిందని మా కు సమ్మకం చిక్కేవరకూ దౌర్జన్య చర్యలు జరిపేవారి వైఖరి మారినట్లు నమ్మకం కలిగేవరకూ సాయుధబలాలను తగ్గించటానికి ప్రభుత్వం సిద్ధపడదు తెలంగాణాలో ఇంకా దౌర్జన్యచర్యలు జరుగుతున్నట్లు పైలెన్సువారి రిపోర్టులు వస్తూనే ఉన్నవి కమ్యూనిస్టులు తమ ఆయుధాలను అప్పగించి, శాంతిమార్గాలను అనుసరించేవరకూ, పోలీసు బలాలను తగ్గించి తద్వారా ప్రజాభద్రతకు ప్రమాదం తెచ్చిపెట్టేది లేదు అని హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు నేడు శాసనసభలో పోలీసు శాఖ వ్యయంమీదవచ్చిన విమర్శలకు జవాబిస్తూ ఉద్ఘాటించారు

"రక్తపాతరహిత విప్లవంద్వారానే హైదరాబాదుకు నిరంతర ప్రభుత్వం నుంచి విముక్తి లభించింది భారత ప్రభుత్వపు సైనికచర్య అహింసాత్మక చర్యకు చిహ్నమే ఆ భావనతోనే ప్రస్తుత ప్రభుత్వవర్గము పరిగణించాలి ప్రజాస్వామ్య ప్రభుత్వస్థాపనకు కాంగ్రెసు కృషిచేస్తుంది కాని అంతా తానేచేయలేదు దేశంలో మరి కొందరు తాముకూడా దీనికితోడ్పడినట్లు చెప్పకుంటున్నారు వారు చేసింది ఆయుధాలతో తిరుగుతూ 'శాంతిని' పంచిపెట్టటమే భారత ప్రభుత్వపు సైనికచర్యలు జరక్కపోతే పరిస్థితులు మరింత విషమంగా ఉండేవి

ప్రభుత్వానికి యీ ఏడాది చివరవరకూ అవకాశం ఇచ్చిచూడమనీ, ఆ తరవాత దానిని విచారించవలసిందనీ ప్రతికూలపక్షానికి విజ్ఞప్తిచేస్తున్నాను" అని ఆయన అన్నారు.

మి మ్మ ను, మీ గృ హ ము ను
క ల రా
తీవ్రమైన విరోధనములు మొదలగు జాతినుండి
కాపాడుకొనండి
కవిరాజ్ యన్ యన్ సేన్‌వారి
క ర్పూ రా రి ష్ట
ఒక బుడ్డి దగ్గర ఉంచుకొనండి
అది నివారిస్తుంది! నయంచేస్తుంది! అది అమోఘమైనది!
విరోధనాలు ఆరంభమైన వెంటనే కొద్ది బొట్లు ఇస్తే వ్యాధిని బహు కొద్దికాలంలోనే అరికట్టుతుంది మరికొద్ది బొట్లు వ్యాధి తీవ్రతను పూర్తిగా తగ్గించి రోగాన్ని నయంచేస్తుంది తీవ్రమైన విరోధనాల (డయేరియా)ను ఈ మందు సులభ యోగంగా బహుశీఘ్రంగా నయంచేస్తుంది
ఒకబుడ్డి అనేకమందిని రక్షించగలదు!
కవిరాజ్ యన్ యన్ సేన్ & కో, లిమిటెడ్
16/1 & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు, కలకత్తా

గంటల పంచాంగం

[illegible]దవ సంవత్సర జ్యేష్ఠ బహుళ చతుర్దశి
1952 సం॥ జూన్ 21 శనివారం
[illegible] చతుర్దశి ప 12 48 తెల్లవారు 2 10.18
నక్షత్రం పూ 4.17 తె 6.1 కు
[illegible] అమావాస్య జూన్ 22 ఆదివారం
[illegible] అమావాస్య ప 2 18 మృ ప 12 18
నక్షత్రం పూ 9.28 తె 11.14 కు

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు యాభైరూపాయల చందా
యాభైరూపాయల చందా మరియు
పోస్టుతో కలిపి నెలకు రూ॥ 6
పరదేశములకు నెలకు రూ॥ 10
పరదేశములకు నెలకు రూ॥ 15 (మనీఆర్డరుతో)

సంవత్సర సంపుటి జ్యేష్ఠ బహుళ చతుర్దశి
శనివారం

కొత్త పన్నులు

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలు బయట పడిపోయినవి పెట్రోలు పన్నును నాలుగు అణాలనుంచి ఆరు అణాలకు పెంచడానికి మంత్రి వర్గం నిశ్చయించుకున్నట్లు వెల్లడి అయింది కొత్త పన్నులను విధించబోతున్నట్లు ముఖ్య మంత్రి రాయలసీమ సంచారం పంచత్వంలో వెల్లడించారు. అంతకు పూర్వమే కొందరు మంత్రులు కొత్తగా మోగాణి సాగుకు వచ్చిన భూములపై అభివృద్ధి పన్నులను విధింపమన్నట్లుసూచించారు వాణిజ్య పంటలపై పన్ను విధింపు సంకల్పాన్ని ప్రస్తుతానికి విరమించినట్లుకూడా వారు వెల్లడించారు అలాగే అమ్మకపు పన్ను రేటును పెంచడం గురించి కూడా రాష్ట్ర మంత్రివర్గం ఒక నిర్ణయానికి వచ్చిన సంగతికూడా వెల్లడి అయింది

బడ్జెట్ రహస్యాలు ముందుగా తెలిసిపోవడం అన్నది చాలా అసాధారణ విషయం కొత్తపన్నుల విధింపు విషయం ఆర్థిక మంత్రికి మాత్రం తెలిసి వుంటుంది మంత్రి మండలిలోని ఇతర సభ్యులకు సహితం బడ్జెట్ ప్రతిపాదింపబడే వరకూ తెలియక పోవచ్చును ఈ ప్రతిపాదనలను రహస్యంగా వుంచడానికి ఎన్ని కట్టుదిట్టాలు చేసినప్పటికీ అప్పుడప్పుడు ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తూనే వుంటవి సామాన్యంగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలు ముందుగా వెల్లడి కావడంవల్ల మార్కెటు పరిస్థితులు తలక్రిందులు కావడమే నేది సర్వసామాన్యంగా వుండదు పెట్రోలుపన్ను హెచ్చింపు విషయం ముందుగా బయటపడ్డం వల్ల బాధపడేది పెట్రోలు వాడకందారులు కొంతవరకు నష్టపడేది ప్రభుత్వం ఈ విషయం వెల్లడికాకుండా వుంటే ప్రభుత్వ ప్రతిపాదనలు అధికారికత్వా బహిరంగ మయ్యే వరకూ పెట్రోలు ధరలో పెరుగుదల వుండేదిగాదు రహస్యం బయటపడిన తరువాత పెట్రోలు అమ్మకం ఇంతవరకూ జరుగుతున్నంత స్వేచ్ఛగా జరగదు ఖరీదును మాత్రం పెంచి పన్ను ప్రభుత్వానికి దక్కకుండా వ్యాపారస్థులు చేసి వుంటారు ఈ పరిస్థితిని నివారించేందుకే గవర్నరు పెట్రోలు పన్నును విధించుతూ ఆర్డినెన్సు ద్వారా బడ్జెట్ ప్రతిపాదనను ప్రజలకు తెలియజేశారు

పన్ను విధింపుకు ఆర్డినెన్సు జారీ చేయవలసివస్తుంది కాలాసాధారణ విషయం విషయం బయటపడిపోయిన తరువాత ఆ ప్రతిపాదనలను ధృవపరచడం, తక్షణం అమలులోకి తీసుకు రావడంకంటె ప్రభుత్వం చేయకుండా వుండి లేదు అసలు ప్రభుత్వం సంకల్పించిన పన్నుల విషయం పరిశీలించితే ముఖ్యంగా అభివృద్ధి పన్నును విధించడానికి ఈ ప్రభుత్వానికి 'అధికారం' లేదనే చెప్పవలసి వుంటుంది భూమిపై అభివృద్ధి పన్ను వాణిజ్య పంటలపైపన్ను విధించడానికి కొనుకటి ప్రభుత్వమే సంకల్పించింది కాని ఎన్నికలకు ముందు ఇలాంటి పన్నుల విధింపు సమర్థనీయం గాదని, ఈ క్రొత్తపన్ను విధానంపై ప్రజాభిప్రాయాన్ని తెల్సుకోవడం, అట్టి విధింపుకు ప్రజా సమ్మతిని పొందడం అవసరమని పలువురు సూచింపగా అప్పటి ప్రభుత్వం ఆశ్చర్యక్రమంనుండి విరమించుకొన్నది తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పన్ను విధింపునుగురించి ఆలోచించగలమని కాంగ్రెస్ ప్రభుత్వంవారు సూచించారు వారు అధికారంలోకి రాలేదు అంటే అప్పటి ప్రభుత్వం ఇతర విధానాలతోపాటు పన్ను విధానాన్నికూడా ప్రజలు తిరస్కరించారని అంగీకరించవలసి వస్తుంది క్రిందటి ప్రభుత్వం అన్ని పన్నులనూ హెచ్చించింది అమ్మకపు పన్నును హెచ్చించింది పెట్రోలు పన్నును హెచ్చించింది మోటారు ప్రయాణీకుల చార్జీలు పెరగవని హామీ ఇచ్చింది కాని ఆఫార్జీలు పెరిగిపోయినవి తిరిగి పెట్రోలు పన్నును గాలనుకు రెండణాల వంతున పెంచడంవల్ల బస్సుఛార్జీలు హెచ్చుకతప్పదు

అమ్మకంపన్ను హెచ్చింపు ఎలా వుంటుందో పూర్తిగా బయటపడలేదు ఇప్పటికే మన రాష్ట్రంలో అమ్మకపు పన్ను చాలా హెచ్చుగా వుంటున్నది ఆహార ధాన్యాలపైనైనా విక్రయం పన్నును రద్దుచేయమని బాదాపు అయిదారు సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరుగుతున్నది ఆ పన్నును ఎత్తివేయడం జరగదని మంత్రి పట్టాభి రామారావుగారు స్పష్టం చేశారు ఆహారధాన్యాల కంట్రోల్సును రద్దుచేసి స్వేచ్ఛా వ్యాపారానికి అవకాశం ఇవ్వడంవల్ల అమ్మకం పన్నుద్వారా ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం లభించగలదు ఈ పెరుగుదలతో తృప్తిపడక, అమ్మకం పన్ను కూడా పెంచడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం శోచనీయం

అభివృద్ధి పన్ను కేవలం పెట్టుబడిపై పన్ను విధించడం లాంటిది ఆ పెట్టుబడిపై లాభాన్ని పొందినప్పుడు ఆ లాభంపై పన్ను విధించడం సబబుగాని, ఆ పెట్టుబడివల్ల ప్రయోజనం పొందక పోయినా పన్ను చెల్లించాలనడం న్యాయం గాదు నీటి వసరులు ఏర్పరచినందుకు ఆ ప్రాంతాల వెనుకటి మెట్ట శిస్తుకుబదులు వల్లపు శిస్తును, నీటితీరువను వసూలు చేయడం జరుగుతూనే వుంటుంది కనీసం పరిశ్రమల విషయంలో పన్ను విధింపు సందర్భంలో తిరుగుదల క్రింద కొంత మినహాయింపు అయినా జరుగుతుంది ఈ భూమి అభివృద్ధి పన్ను విధింపులో అట్టి మినహాయింపులకు ఏ మాత్రం అవకాశం వున్నట్లు కన్పించదు

సమగ్ర భూమి సంస్కరణలను సంకల్పించిన సమయంలో ఇలాంటి పన్ను విధింపులను ఇవాళ్టి పన్ను విధింపులను

ఎవరెస్ట్ శిఖరారోహణ ప్రయత్న వైఫల్యం

ఖట్మాండు జూన్ 19 ఎవరెస్టు పర్వత శిఖరం ఆరోహించడానికి స్విస్ పర్వతారోహకులు చేసిన ప్రయత్నం వాతావరణ పరిస్థితి ప్రతికూలంగా పరిణమించడంచేత విఫలమైనట్లు ఈ రోజున ప్రభుత్వ విదేశాంగశాఖకు చేరిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది

ఇంక 3 0 0 అడుగుల మేర మాత్రమే ఎక్కవలసిన సమయంలో వారు తమ ప్రయత్నం విరమించుకొనవలసి వచ్చినదట

ఇంతకుముందు పర్వతానికి చేరిన వార్తలలో వారు 25 000 నుంచి 26 500 అడుగులవరకు ఆరోహించినట్లు ఉన్నది ఎవరెస్టు పర్వతం 29 002 అడుగుల ఎత్తు ఉన్నది

పెంచి పర్వతారోహకులు జూన్ 13 సాయంకాలం 6 గంటలకు చొకాంబా పర్వత శిఖరం ఆరోహించినట్లు తెలుస్తున్నదని బదరీనాథ్ వార్త ఈ పర్వతం దాదాపు 22 400 అడుగుల ఎత్తు ఉన్నది

గోడ్విన్ 1938 లో ఆస్ట్రియన్ పర్వతారోహకవర్గము 1938 లో స్విస్ ఆరోహకులు హిమాలయాలలో ఉన్న ఈ చొకాంబా శిఖరం ఆరోహించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమైనవి

రాజాజీ ఉద్బోధ

(1-వ పేజీ తరువాయి)

లన్నిటినే వ్యక్తి చెప్పాలి ఈ సందర్భంలో రత్నసభాపతి కనుక ఇచ్చిన నివేదికను ప్రభుత్వం అమలు చేస్తే మాకు తృప్తిపడ్డగలదు"

"పంచవర్ష ప్రణాళికలో 7 20 నీటి శిక్షణ, మురికి నీటి కాల్వల ప్రణాళికలు కేటాయించకపోయినా రాష్ట్రమంతటికీ ఎటుల పరిపోగలదు కాన్ని పురపాలక సంఘాల స్థితి ఆర్థికంగా బాగా ఉన్నదని హేయం నిరాకరిస్తారు కొన్నిటిని ఆదరించుట కొన్నిటిని నిరోధించుట జరుగుచున్నది స్థానికసంస్థలకు కాలపరిమితి ఆర్థికసహాయం సమకూర్చే బాధ్యత ప్రభుత్వం స్వీకరించాలని స్థానికసంస్థల ఆర్థికవిచారణ సంఘం సూచించినది"

"బస్సుల నిర్వహణలో ప్రభుత్వం, రైల్వేఅధికారులు, స్థానికసంస్థలు ఒక పద్ధతిని భాగస్వాములగుట అవసరం విద్యుచ్ఛక్తి వ్యవహారాలలో గూడా ఈ పద్ధతి అవలంబింపబడక పోవుట విచారకరము. స్థానికసంస్థల స్థానికావసరములు తీర్చుట శక్తిమేరకు అందువల్ల స్థానికసమస్యల పరిష్కారమును స్థానికసంస్థలను వప్పచెప్పాలి అదనపుభుర్భు ధరించేమార్గం చూపించక కనిపిస్తేన చట్టభారం తగ్గించబడినది ఎక్ జి ఒ ల పిల్లలతీరం సౌకర్యం ముంచిదేగాని పనోయి పాఠశాలలకు స్థానికసంస్థలకు తారతమ్యం ప్రభుత్వం చూపరాదు బస్సులరవాణా, ఇనకం టాక్సు ఆదాయం నుండి కొంత ఇచ్చుటవల్ల ఇతర పన్నులవల్ల స్థానికసంస్థల ఆదాయాన్ని పెంచాలి విద్యాపన్ను వసూలుకు తులంగా ప్రభుత్వం ఏటా పన్నిడీ ఇవ్వాలి బస్సులమీద తిరిగే యాత్రికులపై గూడా ప్రయాణీకులపన్ను ఉండాలి వృత్తిపన్ను నిబంధన రు 250/- జీతం నుంచి రు 1000 వరకు పెంచాలి కొత్తతిరనవాల నిర్మాణాన్ని కంట్రోలు చేయుటకు కలెక్టర్లకు కొంత అధికారం ఇవ్వదగును ప్రజారోగ్యచట్టం వల్ల ద్వంద్వపరిపాలన ఏర్పడిన పని శూన్యమవుతోంది అందువల్ల ఈ సిబ్బందిని మున్సిపల్ సిబ్బందిమీదిరిగా చూడాలి ఈ చట్టాన్ని ప్రస్తుతపరిస్థితులకు అనుగుణ్యంగా మార్చాలి"

విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు తెన్నేటి చలపతిరావుగారు వారికి నివేదికను సమర్పిస్తూ రాజాజీ ప్రభుత్వ ఆశయానంతో అందరి ఆశలు పల్లవించినవనీ అపారధాన్యాల కంట్రోళ్ళు రద్దుచేసినటులె మున్సిపాలిటీలపై కంట్రోళ్ళు తీసి వాటి స్వతంత్రాని పునరుద్ధరించి వాటి ఉనికిని సార్థకం చెయ్యాలని ఆశిస్తున్నామన్నారు.

ప్రాంభోపన్యాసం

శ్రీ రాజగోపాలాచారిగారు సభను ప్రారంభిస్తూ ఇల్లా చెప్పారు "ఎవరి పనుల్లో వాళ్ళు మునిగి లేలుకూ ఉంటే వారందరికీ ఇల్లాంటి ఆటవిడుపు సమావేశాలు ఆనందించతగినవే మీరంతా సమావేశం చేయపెట్టి ఇక్కడకు మమ్మల్ని పిలిచి మాపై ఆలోచనలు ఏకరువుపెట్టి మమ్మల్ని దండించడానికి పూనుకొనేవుదులు మీరే పెక్రటేరియట్ కు వచ్చి పిటి పాలాయాగ జరిపితే బాగుండేది సమం మన పనిచేస్తున్నామనే అనుకుంటూనే పనులను ఎగగొడుతూ ఉంటాము మీరుపేపే సవాళ్లన్నిటినీ ప్రతిపక్షం చేసే ప్రతివాదం చెప్పకోవలసిన భారం మాపైన ఉంది ప్రభుత్వాన్ని శిక్షించ తలపెనికి పురపాలక సంఘాధ్యక్షులంతా ఏకమై పెక్రటేరియట్ కు మీరు రాకుండా మమ్మల్నే అక్కడకు రప్పించి, పూలదండలు వేసి దీపాలు, పంకాలు అమర్చి మీరు పని చేసుకుంటున్నారు కరువు క్రమం మారితుంటే బాగుండేది"

"నేను రాష్ట్ర పరిపాలనా బాధ్యతను స్వీకరించినందుకు మీరు నన్ను అభినందించారు గానివాళ్ళన్న కష్టాలు అనుభవిస్తున్నవారు మరొకరు లేరు దైవవశాత్తు నేను ఈ పదవిని వదలుట తటస్థించినట్లయితే మీలో ఎవరో ఒకరు దాన్ని స్వీకరించడానికి తగిన స్థితిలో ఉండాలి నేను పట్టుమాటలుగా ఈ సంగతి చెప్పడంలేదు చిత్తశుద్ధితోనే చెబుతున్నాను పురపాలక సంఘ అధ్యక్షులుగా మంచి అనుభవము ఉన్నవారు రాష్ట్ర ప్రధాని పదవి స్వీకరించుటకు అర్హులై ఉన్నారు ఆ పదవి అధిష్ఠించుటకు బాధ్యతను స్వీకరించుటకు ఇంతకన్న అర్హులైన, అనుభవం కలిగినవారు మరొకరు ఉండరు"

"రాష్ట్రప్రభుత్వంలో పదవీ నిర్వహణకు స్థానిక పరిపాలనలో అనుభవం ఒక యోగ్యత కావాలి రాజ్యాంగంలో అటుల వ్రాయుటకు సాధ్యపడదుగాని ప్రజల, ప్రజాప్రతినిధుల బుద్ధి కుశలతవల్ల అట్టి సంప్రదాయం ఏర్పడగలదని మనం ఆశిద్దాము మాలో కొందరము పురపాలక సంఘాల అధ్యక్షులుగా ఉన్నవారమే అయితే అది ఈ మధ్య కాలంలో కొదనుకొండి ఇప్పుడు స్థానికసమస్యలు పూర్వంకన్న మహాతీక్ష్ణమైనవి

"వంటనే ఏ సమస్య ఆలోచించుటకైనా, పరిష్కరించుటకైనా తీరిక ఎవరికీ కనిపించదు మీరు నివేదికను గూర్చి ముచ్చటించారు ఇదీ అవసరమన్నీ అచ్చువేయిస్తా, దీన్ని గూర్చి ఇతర పరిస్థితులలో నేను శ్రద్ధతగాంచినా ఇవాలకన్న అత్యావశ్యక సమస్యల పరిష్కారంలో మునిగి ఉండుటచేత ఈ సమస్యను ఆలోచించుటకవడలేదు మీరు మీరూ ఉన్న సమస్యను పరిష్కరించుకొనుటకు కోర్టుకు గూడా వెళ్ళారు ప్రతివారికి కోర్టుకువెళ్ళేహక్కు రాజ్యాంగం ఇస్తోంది శంకరరెడ్డిగారు గూడా నేను చేసినపనివల్ల ఆయనకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లవచ్చు కృష్ణారావుగారు వెళ్ళవచ్చు కాని మనంచేసే పనివల్ల వచ్చే ఫలితాలను అనుభవించుక తప్పదు కర్మఫలితాన్ని ఎప్పుడూగాని అనుభవించక తప్పదు ఒక ప్రక్క కోర్టుకుపోతూ మరో ప్రక్క ప్రాధేయ పూర్వక విజ్ఞప్తులు లాభంలేదు

"మీరు ఉదహరించిన సమస్యలు చిత్రవిచిత్ర మైనవి సాధ్యమైనంతవరకు ఈ అధికారం వికేంద్రీకరణ కావాలని మీరు కోరిన దానితో ఏకీభవిస్తాను అయితే శెశరకూ తాడు తెంపరాదు సర్వప్రయోజనం కలిగే పద్ధతిన, ఏకీకరణ ఉద్దేశ్యంతోనే వికేంద్రీకరణ పనే చెయ్యాలి"

"మాకు స్వేచ్ఛ కావాలని అంతా అంటే స్వేచ్ఛ ఎవరికి ఉందని నేను అడుగుతున్నాను. నేను మంత్రివర్గంలో స్వతంత్రుడనా? ఇతరులు అభిప్రాయాలకు దాసుడను నా సహచరులు స్వతంత్రులా? శాసనసభ్యులు స్వతంత్రులా? ఎవరికుటుంబవారు స్వతంత్రులనుకున్నా ఒకరికొకరు పరస్పరయాధీనులై వ్యవహరించవలసిఉన్నది"

"కమిషనర్లు కూడదని చెప్పడం ఒక పాట అయినపటికి కమిషనర్లు, కార్యదర్శి అధికారులలో అధ్యక్షులు ఎంతో కలసి మెలసి ఉంటున్నారని నేను అంతర్యంగాను ఇతరవిధాల తెలుసుకున్నాను వారు మంచిపని చేస్తున్నారు పురపాలక సంఘాలకు వచ్చే చెడ్డపేరంతా వారు భరిస్తున్నారు మంచిపేరు అధ్యక్షులు పొందుతున్నారు అల్లాగే నా పక్షాన అపకీర్తి భరించే కార్యదర్శా సంభవిస్తే బాగుండును అయితే మీరు చెప్పిన కోర్కెను ఆలోచిస్తానని మాత్రం చెప్పగలను మొదట్లో కొన్ని కలతలు ఉన్న అన్యాయులు కమిషనర్లు ఎవరి హక్కులను, బాధ్యతలను హద్దులను తెలుసుకొని వర్తించటం నేర్చుకొన్నారని నేను చెప్పగలను అదువల్ల కమిషనర్ల దోషాలెన్నడం పనిగా పెట్టుకోకండి ప్రతిపక్షమైనా, స్వపక్షమైనా ప్రభుత్వ దోషం లెన్నడమే ఈ రోజుల్లో ఫ్యాషనైంది దోషాలెన్నే అభ్యాసం వన ప్రజాజీవితంలో జీతించి పోయింది"

"కమిషనర్లు ఒక సంఘం పెట్టుకొని వారి ఆర్థికాభివృద్ధి మున్నగు వ్యవహారాలకు పనిచేస్తున్నారు వారిని చూసి మీరు మీ అధికారాల పెంపుకు కృషి చెయ్యడానికి మీగ సంఘం పెట్టుకున్నారు ప్రభుత్వంతో పోరాటానికి మీరు సంఘభావంగా ఉండి పనిచేస్తుమీ కష్టనిష్ఠురాలను ప్రభుత్వంతో చెప్పకోండి వాణిజ్య సంఘాలు, కార్మిక సంఘాలవలె మీ సంఘం ప్రయోజనకరం కాగలదు మీరు ప్రభుత్వంపై కోపంతెచ్చి ఒక ఏడాది సభగూడా పెట్టుకోలేదన్నారు గడియారంలో ప్రధాన యంత్రంపై పెండ్యులంకు కోపంవస్తే ఏమవుతుంది మా ప్రభుత్వంతో మీరు సహకారం చేస్తామని మళ్ళీ సభ పెట్టుకోవడం మంచిది"

"నాకో అవకాశం ఇచ్చి చూడాలని మీరు అనకున్నారు మీరు చెప్పిన నివేదిక రంజిల్లియింది గనుక పాతివాసన కొడుతోంది (నవ్వు) కొత్త కమిటీ వేస్తే ఆనివేదిక మరీ నవీనమై చూడ బుద్ధిపుట్టదు అందువల్ల నివేదికలు మూలపడి ఉంటయి మీ నివేదికలు చదువకుండా మీరు కోరింది నేను కనుక్కొన్నాను మీ నివేదిక పనుపరించి ప్రభుత్వం ఉద్యోగులు జారీ చేసినా, చెయ్యకపోయినా చేసిన కృషి, జరిగిన ప్రజాందోళన ఎన్నటికీ వ్యర్థం గాదని తిర్వాత జరిగే చర్యలలో దాని ఫలితం ఉంటుందనీ తెలుసుకోండి అతి పరిశీలనకు పోవద్దు పరిస్థితి అంతా మారిపోయి ఉంది,

"ప్రతి మున్సిపాలిటీలో పురపాలక సంఘానికి తలకు 7 రు వస్తోంది ఖర్చు రు 20 లు అవుతోంది తేలులు బయట ప్రజలనరిచి కిట్టిస్తేగదా ఎవరినుటుకు జారు ప్రజాద్రవ్యాన్ని రక్షించే వారిమనుకుంటూ ఎవరో తమను డొక్కలోపొడిచి లాక్కుపోతున్నట్లుగా వి భావిస్తారు"

"ఇప్పుడు మదరాసు వంటి ఒకటే మున్సిపాలిటీ ఉంటే ఎల్లాగో అల్లాగ్రామాలుపుట్టేలచేయవు 95 మున్సిపాలిటీలు ఉన్నప్పుడు ఏమికావాలి? ఈపట్నాలకోసం గ్రామాలను బాధిస్తే గ్రామాల మెడ ఆలించేవారు ఉండ్రా? మద్రాసు ప్రభుత్వదృష్టి మద్రాసుపైనా, కేంద్ర ప్రభుత్వదృష్టి ఢిల్లీపైనా రెండు రాజధానులపైనా ఉంది రాజధాని నగరాలు వృద్ధిపొందాల్సిందే అల్లాగే పట్టణాలకు ప్రధాన కేంద్రాలయిన పట్టణాలు వృద్ధిపొందాల్సిందే పూర్వకాలంలో రాజులు ఒక్క రాజధానిపైనే దృష్టిని లగ్నంచేసి, విజయ యాత్రలకుపోతే పరప్రజాదాలు ఇస్తూఉండేవాళ్లు అల్లాఅయితే చిక్కులేదు నుందు కడుపుహృదయం దేశంలో ఇతర అవయవాల విషయం శ్రద్ధ పుచ్చుకుంటాయి. ప్రభుత్వ వ్యవహారం ముందు తన కడుపు నింపుకొని తర్వాత పిల్లల సంగతిచూసే తల్లితో పోల్చబడింది తమ సంగతి చూడక ముందు పిల్లలసంగతి చూసే తల్లులూ ఉన్నారు. ఏమైనా ప్రభుత్వం తన సంగతి ముందుచూసుకొని తల్లులస్థితిలో ఉంది పురపాలక సంఘాల్లో ఏమి జరుగుతోంది చిన్న విషయాలన్న పెద్దరస్తాల సంగతి ముందు చూస్తారు అప్రధానులకన్న ప్రధానుల ప్రాంతాల ముందు చూస్తారు కి కోట్లు మీరు ఖర్చుపెట్టే 100 కోట్ల వంతులు గ్రాంటు ఇస్తోంది. ఇంకా ఎక్కువ ఇవ్వదల్చుగాని నీటిపారుదల ప్రాజెక్టులు, అనుపత్రులు మున్నగు ఇతర కార్యాధ్యక్షుల ప్రభుత్వానికి ఉన్నయి ఆ సంగతి ముందు నేను చూసుకోవాలిగదా కోటులబడ్జెటులు ప్రయత్నేటు జీవితంలో ఎంత కష్టమో ప్రభుత్వానికి అంత కష్టమే ఇచ్చావ్వేటును ఇమ్మంటే ఏమి ఇవ్వగలడు మద్రాసు ప్రభుత్వం లెఖ్ఖల విషయంలో అల్లాఉన్నా నిల్వలు వందిగా ఉన్నయి మద్రాసు ప్రభుత్వానికి ఉన్న ఆర్థిక స్థోమతు మరో ప్రభుత్వానికి లేదు మంచి సౌభాగ్య వంతంగా ఉంది ఆదాయం ఎంతెక్కువచ్చినా ఖర్చులు హెచ్చయినప్పుడు భార్యలు 'అదికావాలి ఇదికావాలి' అంటే భర్తలుకోపం కన్పుంది అల్లాగే ప్రతి శాఖ డిబ్బు అడుగుతోందని ఆర్థికశాఖపై కోపం తాము ఏమి అడిగినా ఆర్థికశాఖ ఇవ్వకుండా ఉందని ఆర్థిక శాఖపై ఇతరశాఖలకు కోపం ఇది సెక్రటేరియట్ లోని ప్రభుత్వం రాసమస్యం ఇల్లా అన్నానని మీరు నిరుత్సాహపడక, మీరు మంచిచెడ్డల చర్చించి మీ తీర్మానాలు మాకు అందచేస్తే మా పని మేము చేస్తాం"

అధ్యక్ష ప్రసంగం

అధ్యక్షులు మంత్రి శంకరరెడ్డిగారు ఇల్లా చెప్పారు "రాష్ట్రానికిచ్చిన ఇక్కట్లలో సారధ్యంవహించిన ధీమతాధురంధరుడైన రాజాజీ చలవవల్లనున సమస్యలు ఒకటొకటిగా పరిష్కారం కావాలని మనం ఆశించవచ్చు పెండ్లో కమిషనర్లు జిల్లాబోర్డు సెక్రటరీల నియామకంజాతీయోద్యమకాలంలో వచ్చినందువల్ల ప్రజలు ఇష్టపడకపోయినా తర్వాతి దద్దుకుపోయారు కాలం మారింది జనాభా పెరిగింది ప్రజల సమస్యలు పెరిగినయి పన్నులు పెరిగినయి. అల్లాంటప్పుడు వికేంద్రీకరణ మంచిదే అయినా అందువల్ల ఉంటే చిక్కులు మనం గమనించాలి అనుదినము పట్టణాలకువచ్చే గ్రామస్థుల ఆరోగ్యరక్షణకైనా పట్టణాల పారిశుధ్య పరిస్థితులు పాలనపదవలసిందే పురపాలకసంఘాలు, జిల్లా బోర్డులు, పంచాయితీలు తమ విధులను మారిన పరిస్థితులకు అనుగుణ్యంగా గ్రహించాలి పాధ్యమైనంతవరకు పేదిస్తూనే ఉంటాడు అతనికోస్కూడా ఓటుమిలేదు

సింహళంలో భారతీయులు తమ్ము మానమూక్రులుగా పరిగణిం చేందుకు పోరాటంసాగిస్తున్నారు

మాతృభావలో తమ పరిపాలన తామే నిర్వహించగలమాక్కు ఫలయింపుటకు ఆంధ్రులు పోరాటంసాగిస్తున్నారు సింహళ భారతీయుల పోరాటం న్యాయము, ధర్మబద్ధము అయినప్పుడు ఆంధ్రుల పోరాటము అందుకు భిన్నమైనదెలాఅవుతుంది

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు తమ అమూల్యమైన కాలాన్ని వృథాచేయకుండా ఆంధ్రరాష్ట్రసమస్యను సత్వరమే పరిష్కరించగలరని ఆశిద్దాం

హైదరాబాద్ జూన్ 18 ఆహార ధరల హెచ్చింపుకు నిరసనగా నేటి సాయంత్రం త్యాగరాజు జరిపిన రెండవదశోం పోలీసులు అరుగురు అరెస్టు చేయబడ్డారు ధాన్యాన్ని బీదవాళ్లకు పంచిపెట్టే నిమిత్తం నాంపల్లి దగ్గర ఉన్న ప్రభుత్వ ఆహార గిడ్డంగిని ఒదలు కొట్టబానికి వీళ్లు ప్రయత్నించారు

వేసు అరెయిన వారు శేషాద్రి, బహదూర్ సింగ్, రామసుందర్ ఈశ్వరయ్య, వెంటయ్య, జగన్ ప్రసాద్

నెహ్రూ కు స్వామి సీతారాం విజ్ఞప్తి

(1-జి పేజ తరువాయి)

అతుదజ్ఞాన కూన్యులకుగూడా, దోపిడీదారులకు గాదు దోపిడీకి గురియైన వారికి గూడా యీ విధంగా జాతి మత వర్గ వర్గ విభేదాలతో నిమిత్తము లేకుండా, యావదాంధ్ర ప్రజలకు ప్రయోజనం కలుగగలదనీ, సామాజిక రంగంలో ఎలక్ట్రానికైనా హింస అనేది బాధక నా లేకుండా చేయగలమని గాఢ విశ్వాసంతో, ఆంధ్రరాష్ట్రాన్ని వాంఛిస్తున్నాము

ఆంధ్రరాష్ట్రమంటే, పైపెట్టుకు వెండివి వర్గాల్లో అనేక సందర్భాల్లోని అనేక తిరుగుబాటులుగా అర్థం చేసుకోవన్న కాని దౌర్భాగ్య జనబాహుళ్యానికి ఆంధ్రరాష్ట్ర మంటే సర్వకాల సర్వావస్థలలో ఒక రకంగా అర్థమవుతుంది రాష్ట్రం ఏర్పడడమంటే, విదేశాలకి తిండి చేయ జానికి పని, విశ్రాంతి నివాసపోకర్యం లు త్యాగి జీవిత సౌఖ్యాలు లభించగలవని జనసామాన్యం అభిలాషపడుతుంది

డా॥ అలకసుందరి రంగారెడ్డి పండిట్ నెహ్రూ వ్రాసిన సమాధానము, ఆంధ్రరాష్ట్రి సమస్యను గత సంవత్సరమే పరిష్కరించివేయాలని ప్రభుత్వం అతిగా ఆదుర్దాపడిందని పదేపదే ప్రభుత్వం చెయ్యన్న మాటలు, పీటన్నింటిని అప్పుడేగారు ఇప్పుడు గూడా మనం పూర్తిగా గమనించామ అయితే ఆదుర్దాకన్న, అలక్ష్యము ఉజాసీనత ఎక్కువగా రాష్ట్ర సమస్య విషయంలో ప్రభుత్వాన్ని ఆవరించి నట్లు కన్పిస్తున్నది ఆంధ్ర రాష్ట్రం రోడ ప్రభుత్వం చూపుతూన్న అయిష్టత, అలక్ష్యము వల్లనే ఈముందు లేనివిలో కళారదీక్షకు మరణం అగా కొనవలసి వచ్చింది ఈ అగ్నిపరీక్ష వృథాకాలేదు, రాష్ట్రప్రజాభిప్రాయ దీక్షాపటులకు ఎంతటి బాధాదైనా సహించగల శక్తి ఉన్నట్లు నిరూపించింది పండిట్ జీ ఉదారి వ్యాదియం స్ఫురింపచేసి, సంతృప్తికరమైన పరిష్కారం సాధించగలుగుతుందనుట నిస్సంశయము ధర్మవిజయమే, చిరకాలంగా అపరిష్కృతంగా మిగిలి ఉన్న ఒక సమస్య, న్యాయంగా, పరిష్కరిస్తే అంతకన్న మనుజాతికి పరిపూర్ణమైన సంతృప్తి నిచ్చేది యింకేమిటి? ధర్మబద్ధమైన ఒక లక్ష్యాన్ని సాధించుటకు పరిహరించిన దీక్షలో దోషములను వెతకుటకు కృతకమైన ఎట్టి అంతరాలను, రాజకీయ ప్రోత్సాహమున్నా, కిక్కిరిసిన తరం కాలేదు అలాంటి అంతరాలను సహాయపడగా ఎదుర్కొనవచ్చు

పదవి బాధ్యతమీద నీతిస్థాయిలో వ్యవహరించే రాజకీయ నేతలు సర్వజా ప్రభుత్వంపై ప్రతిఘటనను రెచ్చగొట్టడం ఆంధ్రులను చిరాకు పరచి రెచ్చగొట్టడం తప్ప మరేమీ చేయలేదు ఈ స్వతంత్రతనివారంతా ఆంధ్రరాష్ట్ర సమస్య సత్వర పరిష్కారాన్ని వాంఛిస్తున్నారు

జవహర్‌లాల్ జీ, సైజాస్వభావాన్ని బట్టి, జాతీయ అంతర్జాతీయ రాజకీయ రంగంలో పైబడిన బాధ్యతలనుబట్టి, ఆయన ఆంధ్రరాష్ట్ర సమస్యను సత్వరమే పరిష్కరించివేయడం పరిష్కరించాలి ఆంధ్రరాష్ట్రసమస్యను గురించి, సరియైన దృష్టితో సక్రమమైన మార్గములో ఆలోచించి, సదాశయవసరు లందరికీ సంతృప్తికరమై పరిష్కారాన్ని ప్రతిపాదించాలి. ఈ ప్రతిపాదనను తన మంత్రివర్గంచేత, కాంగ్రెసు చేత సులభంగా ఆమోదింపచేయగలరు అవసరమైనంగా ప్రయత్నం చేయడం చేత, యీ సమస్య పరిష్కార దుర్ఘటంగా తయారైంది

అపరిష్కృతంగా మిగిలిన అవరోధాలను గురించి వల్లవేయడం మాని, పండిట్ జీ, ఆంధ్రరాష్ట్రమును సత్వరమే నిర్మించి ఆ అవరోధాలను పరిష్కరించడతగిన మీరే తొలగించుకోండని ప్రజలకు తదలిచేయాలి ఇందుకు ప్రయత్నం జరిగితే, ఆ అవరోధాలు వాటంతటవే, ఎడారిలో ఎండమావుల్లా అదృశ్యమైపోతాయి ఎలా విధంగా పరిష్కారం సాధించుటకు ప్రజలు ఒకరికొకరు తప్పనిసరిగా నిన్ని మీ తుశాతారు పైన నేను సూచించిన పద్ధతుల్లో-కాంట్రోవర్సీ నమూనేళంగాని, మధ్యవర్తిత్వంగాని, యేదైనా కమీషన్ గాని, లేక నిష్పాక్షికంగా సమగ్రంగా విచారణ జరిపిన మీదట ప్రభుత్వమే తుదినిర్ణయం చేయడంగాని ఏదైనా అనుసరించవచ్చు పరిష్కార దుర్ఘటమైన సమస్యఅంటు ఉంటుందనుకోవడం ఊహాతీతమైన విషయం

ఆంధ్రరాష్ట్రం విషయంలో ఎన్నడూ ప్రభుత్వంతో బలప్రదర్శన ప్రయత్నమంటూ లేదు బ్రహ్మాండమైన ప్రభుత్వబలమెక్కడ, అల్పాతి అల్పమైన ఆంధ్ర పత్యేగ్రహుల జట్టెక్కడా అయితే ఇది నైతికస్థాయిలో నైతిక్యానికి, జడత్వానికి పాలుతున్న పోలాటం జనసామాన్యపు నైతిక్యం, నిద్రాణమైయున్న ప్రభుత్వ నైతిక్యతి మేల్కొల్పుటకు కాయికస్థులా ప్రయత్నిస్తున్నది

ఇక్కడ జరిగించే తపోత్సాల చలుగుకరణం, అపేక్షమైన దుర్గమ మైన ప్రభుత్వ సౌధాంతరాళాల్లో నిద్రిస్తున్న వారిని మేల్కొల్పగలద

'పన్నుల భారాన్ని ఎక్కువచేస్తే ప్రజలు భరించలేరు'

హైదరాబాద్ అసెంబ్లీలో గనేరీవాల్ హెచ్చరిక: భారతప్రభుత్వసహాయం కోరాలని సూచన

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

హైదరాబాద్, జూన్ 19

"రాష్ట్రంలో ఇంకా పన్నులను పెంచాలని ప్రభుత్వం ప్రయత్నించకుండా పరిశ్రమలను అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ప్రయత్నించాలి. పేదప్రజలకు సంబంధించినంత వరకూ పన్నులభారం గరిష్ఠస్థితిని అందుకున్నది," అని నేడు హైదరాబాదు శాసనసభలో బడ్జెట్‌మీద జరిగినచర్చలో కాంగ్రెస్ సభ్యుడూ, అంచనాలకమిటీ సభ్యుడూ అయిన లక్ష్మీనివాస్ గనేరీవాల్ గారు హెచ్చరించారు.

"వస్తువుల అమ్మకాలమీద వేసే పన్నులను అమ్మకంపన్ను అనటం పొరబాటు. నిజానికి దానిని కొనుగోలుశక్తిపన్నే అనవలసి వుంటుంది. అదికూడా రాష్ట్రంలో అనేకతావుల్లో విధించబడుతున్నది. చివరికి ఇదంతా కలిసి ప్రజలపైన్తిన పడుతుంది. ప్రభుత్వం ప్రజలమీద అదనపుపన్నులు వెయ్యాలనిచూడక, పరిశ్రమలను అభివృద్ధి చేయటానికి ప్రయత్నించాలి. రాష్ట్రంలో బొగ్గుసమృద్ధిగా దొరుకుతుండగా బొగ్గులేదన్న కారణంమీద సిర్పూర్ కాగితంమిల్లు వారంరోజులు మూయబడటం ఆశ్చర్యకరమయిన విషయం.

కేంద్రసహాయం లేకపోతే రాజీనామా ఇవ్వాలి

హైదరాబాద్ ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇంకా ఎక్కువ గ్రాంట్లను యివ్వవలసిందని కేంద్రాన్ని ఒత్తిడి చేయాలి. అవసరమయితే ఆ అంశంమీద రాజీనామా పెట్టటానికి కూడా ప్రభుత్వం సిద్ధపడాలి. ఫైనాన్స్ కమిషన్ ఇక్కడికి వచ్చినప్పుడు శాసనసభ తరఫున కమిటీ ఒకటి కమిషన్ కలుసుకుని తమ అవసరాలను తెలియజేయాలి అని ఆయన అన్నారు.

పి డి ఎఫ్ నాయకులు దేశముఖ్ రాజిరెడ్డిగార్లు బడ్జెట్ ప్రతిపాదనలను విమర్శిస్తూ అది జాగీర్దారీ బడ్జెట్ అనీ, ప్రభుత్వ వైఖరిలో మార్పేమీ రాలేదనీ అన్నారు. నిజాముకు ఇస్తున్న భరణాన్ని నిలిపివేయాలని వారు కోరారు.

షెడ్యూల్డుకాస్టు ఫెడరేషన్ ప్రతినిధి రాజమణి దేవిగారు మాట్లాడుతూ పోలీసు బడ్జెట్‌లో రెండు కోట్ల రూపాయలను తగ్గించి ఆ డబ్బును విదర్భవాళ్ళకు పంచిపెట్టాలని కోరారు. నిజాముకు చెందిన భూములను భూమిలేని హరిజనులకు పంచిపెట్టాలని కోరారు. హైదరాబాద్‌లో పరిపాలనా సౌకర్యం నోటింగుమీద ఏర్పాటయిన శాసనసభ ఉన్నది కనుక, మీటింగులో నుంచి హైదరాబాద్ సమస్యను ఉపసంహరింపజేయాలన్నారు.

యునైటెడ్ పీపుల్స్‌పార్టీ ప్రతినిధి ఉద్ధవరావ్ పటేల్ మాట్లాడుతూ, నిజాముకు భరణాన్ని నిలిపివేయటమే కాక, 1950 నుంచి ఇప్పటివరకూ చెల్లించిన మొత్తాలను వసూలు చేసి నిర్మాణ కార్యక్రమానికి ఖర్చు పెట్టాలని సూచించారు. జి రాజారాంగారు మాట్లాడుతూ, ప్రభుత్వం సామాన్య ప్రజలకన్నా జాగీర్దార్ల హక్కులు ఇబ్బందులను గురించే యెక్కువ శ్రద్ధ తీసుకుంటున్నదని విమర్శించారు. వారాటికీ పెరిగిపోతున్న నిరుద్యోగ సమస్యను పరిశ్రమలకు తోడ్పడటం ద్వారా పరిష్కరించాలని అన్నారు.

కస్టమ్స్ రద్దువల్ల లాభం: మేల్కోటే జవాబు

ఆరిక మంత్రి డా॥ జి ఎస్ మేల్కోటేగారు చర్చకు జవాబిస్తూ బడ్జెట్ ప్రజాబడ్జెట్‌గా చేయటానికి ప్రభుత్వం సర్వశక్తులతో కృషి చేసిందని చెపుతూ కస్టమ్స్‌రద్దు పోలీసుశాఖ ఖర్చు తగ్గింపు మొదలైన అంశాలను ఉదహరించారు.

"రాష్ట్రంలో కష్టమును రద్దుచేయటంలో ప్రభుత్వం చాలా పెద్ద నిర్ణయాన్ని చేసింది. దీనివల్ల ప్రజలందరిపైనా సరుకుల ధరల్లో పది మొదలు 15 పర్సెంట్ వరకూ లాభం వచ్చింది. ఈ చర్య తీసుకున్నందువల్ల రాష్ట్రప్రభుత్వానికి 2 కోట్ల నష్టం వస్తున్నది. ఇంతేకాక పోలీసు ఖర్చులో 70 లక్షలను తగ్గించాము. తెలంగాణాలో ప్రచ్ఛన్నవర్గాల చర్యలను అరికట్టటములో ప్రతికూలపక్షం మాకు తోడ్పడితే ఆఖర్చును ఇంకా తగ్గించవచ్చును.

రాజప్రముఖ్ భారణాన్ని నిలిపివేయాలనీ, జాగీర్దార్లకు పరిహారాలు చెల్లించరాదనీ ప్రతికూలపక్షాలు చెపుతున్నవి. కాని రాష్ట్ర ప్రభుత్వం మూలసూత్రాల్లో భారత ప్రభుత్వాన్ని అనుసరించవలసివున్నదని అంతా గమనించాలి. అదీకాక రాజప్రముఖ్ తుంగభద్రా ప్రాజెక్టు కోసం, పడ్డీ లేకుండా ఏడాదికి 50 లక్షుల ఇండియా రూపాయలను అప్పు యిస్తున్నారని కూడ గమనించాలి.

పన్నుల విధానంమీద వివరణలు: ఏవి కాని హైదరాబాద్ ప్రస్తుతరెవెన్యూ సాధనాలు పెంచటానికి వీలులేనివి. ఫిల్లీలో నిజాం భవనాన్ని అమ్మటంవల్ల 1 కోటి ఆర్థిక వ్యవస్థ ఏకీకరణవల్ల వచ్చిన నష్టాన్ని కూడ పేందుకు ఆదాయపు పన్నులో ఎక్కువ వాటా రాగలదని భావిస్తున్నాము.

నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే, దేశమంతటి మీదను దానికి కృషి జరిగినప్పటికీ పాధ్యపడుతుంది. ముందు ఆహారం, గుడ్డ, ఇళ్ళ వసతి స్థలితీరాలు సిర్‌పూర్ కాగితం, సిల్కు మిల్లులను ప్రయివేట్ వాణిజ్య సంస్థలకు అప్పగించే విషయమై విమర్శలు వచ్చినవి. అయితే కాగితం మిల్లును అభివృద్ధిచేయాలంటే 2½ కోట్లు సిల్కు మిల్లును అభివృద్ధిచేయాలంటే 5 కోట్లు తక్షణం పెట్టుబడి పెట్టవలసి వున్నది. ఆ డబ్బు చేతిలో ఉంటే ప్రభుత్వం ఇతరులనుఆహ్వానించదు. అని ఆయన వివరించారు.

ఎదటిపక్షాల అభిప్రాయాన్ని గమనించాం

కార్మిక, ప్రచారశాఖమంత్రి బసవరాజారావు మాట్లాడుతూ, బడ్జెట్ నిలబెట్టేటప్పుడు ప్రతికూల పక్షాల అభిప్రాయాన్ని గుర్తించి, దానిని సవరించటానికి ప్రభుత్వం ప్రయత్నించినదని అన్నారు. కాంగ్రెసుపార్టీ అన్ని వర్గాల శ్రేయస్సునూ కనిపెట్టి ఉండటానికి ప్రయత్నించింది. కానీ భూలాళ్ళ స్వర్గాలను నిర్మించటానికి పూనుకోలేదని ఆయన అన్నారు. ప్రతికూలపక్షాలు అరాచకం తీసుకునిరా ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. అమ్మకపు పన్నుల విధింపును సమర్థిస్తూ పేదప్రజల ఆదాయంలో 65% ఆహారంకింద ఖర్చవుతుందనీ, ఆహార పదార్థాలమీద పన్ను విధించలేదనీ ఆయన అన్నారు. వ్యాపారపు పంటలమీద పన్ను హెచ్చింపు పేదప్రజలమీద పెట్టబడియదని ఆయన అన్నారు.

ప్రస్తుతం హైదరాబాదులో పారిశ్రామిక శాంతి వున్నదనీ, ప్రస్తుత సౌకర్యాలమీద మూడు సం॥ల వరకూ పనిచేయటానికి కార్మికులు అంగీకరిస్తే పరిస్థితులు యింతో అభివృద్ధి కాగలదని అన్నారు.

మైసూరు ఉభయసభల సంయుక్త సమావేశం

రాజప్రముఖ్ ఉద్బోధ

బెంగుళూరు, జూన్ 19

మైసూరు సంస్థాన ఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో రాజప్రముఖ్ ప్రసంగిస్తూ రాజ్యాంగం సక్రమంగా పనిచేసేటట్లు చూడవలసిన ప్రత్యేక బాధ్యత ఉభయ సభల సభ్యులపై వున్నదని ఉద్బోధించారు. 'భవిష్యత్తులో ఏర్పడనున్న శాసన సభలకు ఉత్తమ సంప్రదాయాలుస్థాపనద్వారా మార్గదర్శకులు కావాలన్నారు. సభ్యులు స్వయం నిగ్రహాన్నీ, సామరస్యసౌజన్యాలను పరస్పర అవగాహనా ప్రదర్శించాలని రాజప్రముఖ్ కోరారు.

తన ప్రభుత్వం సంస్థాన ఆర్థిక విధానాన్ని పునఃపరిశీలన చేస్తున్నదనీ, పూర్తిగా కంట్రోలు రద్దుచేయడం మంచిదా అవరమా అనే విషయం కూడా ఆలోచనలో వున్నదని రాజప్రముఖ్ ప్రకటించారు. కంట్రోలులను పూర్తిగా రద్దుచేస్తే భాగ్యవంతులు సరుకుకొని కృత్రిమ క్షామ పరిస్థితులను తెచ్చిపెట్టే ప్రమాదం వున్నదని హెచ్చరిక చేశారు.

రాజప్రముఖ్ విరాళం

బెంగుళూరు, జూన్ 19

మైసూరు రాజప్రముఖ్ తన ప్రత్యేక నిధినుంచి 30 వేల రూపాయలను సంస్థానంలోని క్షామపీడిత ప్రాంతాల సహాయార్థం విరాళంగా ఇస్తున్నట్లు నేడు ముఖ్యమంత్రి హనుమంతయ్యగారికి తెలియజేశారు. కోలారుజిల్లా ప్రాంతాలలో ఏర్పడిన క్షామప్రమాదస్థితిపట్ల రాజప్రముఖ్ తన ఆందోళనను ఈలేఖలో వ్యక్తపరిచారు. క్షామప్రాంతాలను ప్రత్యేకంగా దర్శించాలనీ క్షామం ఆదుర్దాపడుతున్నట్లు తెలియజేశారు. రాజప్రముఖ్ విరాళాన్ని ఒక్క కోలారుకేగాక అన్ని క్షామ జిల్లాలకూ ఉపయోగిస్తారట.

మైసూరు మాజీ లేబర్ కమిషనర్‌పై ప్రభుత్వ చర్య

బెంగుళూరు, జూన్ 18

మైసూరు మాజీ లేబర్ కమిషనరు ఇస్మాయిల్ పరీక్షను ఉద్యోగంనుండి విరమించుకోకుండా మైసూరుప్రభుత్వం ఉత్తర్వు చేసినది. అనినీతి చెడుప్రవర్తన కారణంగా ఈ చర్య జరిపినట్లు ప్రభుత్వం వెల్లడిచేసినది.

ప్రాంతీయభాష వచ్చివుంటేనే హెడ్‌మాస్టర్లుగా నియామకం

హైద్రాబాద్ అసెంబ్లీలో విద్యామంత్రి వివరణ

[ఆంధ్రపత్రిక విలేఖరి]

హైద్రాబాద్, జూన్ 18

స్కూళ్లలో హెడ్మాస్టర్లుగాను, ఇన్స్పెక్టర్లుగాను పనిచేసేవారికి విధిగా ప్రాంతీయభాషా విషయకమైన జ్ఞానంవుండితీరాలని పి డి ఎఫ్ తాలూకు శ్రీ హనుమంతరావు వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ విద్యామంత్రి శ్రీ భూల్‌చంద్ గాంధి తెలియజెప్పారు.

ప్రస్తుతంశాసనసభలో చర్చలోవున్న బిల్లులో నూచించబడిన హెచ్చు పన్నులను అవి శాసనసభ చేత ఆమోదింపబడి, అమలు జరపబడ వంతవరకు అట్టి పన్నులను వసూలు చేయవద్దని హైద్రాబాదు ప్రభుత్వం పచారీ వర్తకులను, పెట్రోలు వ్యాపారస్తులను హెచ్చరించింది. ఒకవేళ ఈ హెచ్చు రికను పాటించక, అట్టి పన్నులను వసూలు చేసినట్లయితే ప్రభుత్వం ఆ మొత్తాలను వశపరచుకోగలదని ఈ సందర్భమై జారీ చేసిన ప్రకటనలో స్పష్టం చేయబడింది.

రాష్ట్రేతర వ్యవస్థలకు విరాళాలు

హైద్రాబాదు ప్రభుత్వం ఇండియాలో ఇతర రాష్ట్రాలలో వున్న కొన్ని వ్యవస్థలు ఒక ఇరవై ఏడింటికి పాలుకు ఒకలక్ష 66 వేల 5 వందల 50 బి జి రూపాయలు, 20 వేల హాలీ రూపాయలు విరాళాల క్రింద ఇస్తున్నట్లు మరో పి డి ఎఫ్ సభ్యుని ప్రశ్నకు సమాధానం ఇస్తూ విద్యామంత్రి వెల్లడిచేశారు. ఇట్లాగే హోలం దులో ఒక వ్యవస్థకు 8 వేలు లండన్‌లోవున్న ఇండియా సొసైటీకి 100 పౌనులు పాలుకు విరాళంక్రింద ఇస్తున్నట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో వ్యవస్థలకువిరాళాలు

హైద్రాబాదు రాష్ట్రంలో ప్రభుత్వవిరాళాలను గ్రహించే వ్యవస్థలు 84, క్లబ్బులు 10 దాకా వున్నాయని పీటిల్లో వ్యవస్థలకు ప్రభుత్వం 1 లక్ష 75 వేల 5 వందల 55 బిజి రూపాయలున్నూ 32 వేల 6 వందల 55 హాలీ రూపాయలున్నూ విరాళాల క్రింద ఇస్తున్నదని క్లబ్బులకు హాలీ 15 వేల 6 వందల రూపాయలు, బి జి 17 వందల రూపాయిలు విరాళం ఇస్తున్నదని విద్యామంత్రి వివరం చేశారు.

మహబూబ్ నగర్ మ్యునిసిపల్ ఎన్నికలు

మహబూబ్‌నగర్, జూన్ 18

మహబూబ్‌నగర్ మ్యునిసిపల్ కవున్సిల్ ఎన్నికలలో 17 స్థానాలను కాంగ్రెసు వశపరచుకున్నది. వాటిలో 11 స్థానాలకు కాంగ్రెసు అభ్యర్థులు పోటీ లేకుండా గెలుపొందారు.

ఆరుస్థానాలకుస్వతంత్ర అభ్యర్థులు పోటీ చేశారు. వారిలో నలుగురు డిపాజిట్లు కూడా కోల్పోయారు.

హైద్రాబాదు సంస్థానం వెనుకబడిన జాతుల స్థితి

పరిశీలనార్థం ఆంధ్ర జిల్లాల నుంచి కమిటీ ప్రయాణం

విజయవాడ, జూన్ 17

క్రియతులు వేమల కేష్ణు గోపాలరాజు చల్లా కృష్ణరాజు ఆంధ్రరాష్ట్ర వడియరాజుల సేవాసంఘ అధ్యక్ష కార్యదర్శులు పలకలూరు నారాయణ ఆంధ్ర రాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘ అధ్యక్షులు ఎల్ గోపాలరావు తమ్మిశెట్టి వెంకటస్వామి గారలతో గూడిన ఒక సంఘము హైదరాబాదు స్టేటులోని నల్లగొండ వరంగల్లు జిల్లాలలోని వడియరాజులు, వెనుకబడిన జాతుల స్థితిగతులను పరిశీలించే నిమిత్తం ఈనెల 19 వ తేదీన బయలుదేరి వెళ్లుచున్నారు. (స్వ వి)

వదరాసు, జూన్ 19

మద్రాసు పోపల్ క్లబ్ యాజమాన్యమున 21 తేదీ శనివారం సా 6 30 లకు త్యాగరాయ నగర్‌లోని క్లబ్ భవనంలో దక్షిణ రైల్వే ఆర్థిక సలహాదారుడు శ్రీ ఎస్ రామయ్యగారు "విజయనగర సామ్రాజ్యప్రాశస్త్యం' గూర్చి ఉపన్యసిస్తారు.

హైదరాబాదు రాష్ట్రీయ శాసనసభలో భాషాసమస్య

సభ్యులప్రశ్నలు, మంత్రుల సమాధానాలు అర్థంగాని పరిస్థితి స్పీకర్ సలహా

హైదరాబాద్, జూన్ 19

సభ్యులందరికీ అర్థమయేందుకు వీలుగా సభ్యులు వేసిన ప్రశ్నలకు మంత్రులు హిందీలోగానీ హిందూస్తానీలో గానీ ఉర్దూలోగానీ జవాబివ్వటం మంచిదని స్పీకర్ కాశీనాథరావు వైద్యగారు నేడు శాసనసభలో సూచించారు. గ్రామాభివృద్ధిశాఖమంత్రి ఇంగ్లీషులో చెపుతున్న దాని ఒక సభ్యుడు అర్థం చేసుకోలేకపోగా స్పీకర్ ఈ సూచన చేశారు.

ఒక తెలుగు సభ్యుడు తన ప్రశ్నను మళ్ళీ తెలుగులో అడిగగా, హిందీలో చెప్పవలసిందని మంత్రిగారు అడిగారట. అప్పుడు ప్రతికూలపక్ష నాయకుడు దేశపాండేగారు లేచి, సభ్యుల్లో అధిక సంఖ్యాకులకు ఇంగ్లీషురాదు కనుక, జవాబులను ముందుగానే సభ్యులకు అందజేయటం అవసరమనీ దానివల్ల సప్లిమెంటరీ ప్రశ్నలు తయారు చేసుకునే వ్యవధి ఉంటుందనీ సూచించారు. దానికివీలు లేకపోతే, మంత్రులు ఉర్దూలోనే జవాబిచ్చేట్లు చెప్పవలసిందని ఆయన కోరారు. దానిమీదట స్పీకర్ మంత్రులను ఉర్దూలో జవాబివ్వవలసిందని కోరారు.

అప్పుడొక సభ్యుడు మంత్రులు హిందీలో జవాబివ్వాలని కోరగా మంత్రులు హిందీలోకానీ హిందూస్తానీలో కానీ, ఉర్దూలో కానీ జవాబివ్వాలని సూచించారు. (పి టి వి)

హైదరాబాద్ పోలీసుశాఖకు జోధ్‌పూర్ రాజాదగ్గర కొన్న కార్లగతి

అసెంబ్లీలో పశ్నలకు ముఖ్యమంత్రిసమాధానం

(ఆంధ్ర పత్రిక విలేఖరి)

హైద్రాబాదు, జూన్ 18:

"ఖానీలు, లూలీలు పీటితో సంబంధంలేని వ్యక్తుల పరపరినీ ప్రభుత్వం వదలిపెడుతుంది, వదిలిపెట్ట ప్రయత్నిస్తున్నది" అని హైద్రాబాదు హోంమంత్రి డి సి బిందూ నేడు రాష్ట్రశాసనసభలో పి డి ఎఫ్ తాలూకు శ్రీ వెంకట్రామరావు వేసిన ప్రశ్నకు సమాధానంఇస్తూ చెప్పారు.

ఇదే వ్యక్తిప్రశ్నకు సమాధానం ఇస్తూ మే 15 నాటికి 885 మంది డిటెన్యూలు జైలుల్లో వున్నారని ఆ అనంతరం 50 మందికిపైగా డిటెన్యూలను వదలిపెటడం జరిగిందని శ్రీ బిందూ వ్యక్తంచేశారు.

డిటెన్యూల విడుదలను గూర్చి సలహా సిఫారసులు ఎంతవరకు ఖాతరు చేయబడుతున్నవికి అన్న ప్రశ్నకు సమాధానంఇస్తూ శ్రీ బిందు తనకు తెలిసినంతవరకు' సలహాసంఘాలసిఫారసులు పూర్తిగా ఖాతరు అవుతున్నట్లు పై సభ్యునికి తెలియజెప్పారు.

కవుచుచట్టంక్రింద దరఖాస్తులు

పి డి ఎఫ్ తాలూకు శ్రీ పి రాజారెడ్డి వేసిన ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ముఖ్యమంత్రి శ్రీ బి రామకృష్ణరావు హైద్రాబాదు కవులచట్టం 82 (1) సెక్షను అనుసరించి 1951 జనవరి 1 నుంచి 1952 మార్చివరకు దఖలుపడిన 1044 దరఖాస్తులలోను 611 దరఖాస్తులు ఫైసలు చేయబడ్డవనీ, భూస్వాముల తరఫున పడిన 484 దరఖాస్తులలోను 192 దరఖాస్తులు ఫైసలుచేయబడినవని చెప్పారు.

కలెక్టర్లకు ఆదేశాలు

పి డి ఎఫ్ నాయకుడు శ్రీ దేశముఖ్ వేసిన సప్లిమెంటరీ ప్రశ్నకు సమాధానంఇస్తూ, ఈ దరఖాస్తులలో దేనినిగాని ప్రభుత్వంతో సంప్రదించకుండా ఫైసలు చేయవద్దని కలెక్టర్లకు ఆదేశాలు పంపబడినవని, ఈ ఆదేశాలు ముఖ్యంగా పై చట్టంలోని 44 సెక్షనుకు సంబంధించినదనీ ముఖ్యమంత్రి వివరించేశారు. ఈ 44 సెక్షను ప్రకారం భూభాగాలందులు రైతును పొలంలోంచి వెళ్లగొట్టేందుకుగాను దరఖాస్తును పెట్టుకోవచ్చు.

జోధ్‌పూర్ మహారాజావద్ద కొన్న కార్లు

జోధ్‌పూరు మహారాజావద్ద హైదరాబాదు ప్రభుత్వం కొన్న లారీలు వైజాన్ని గూర్చి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ గనేరీలాల్ ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు ముఖ్యమంత్రి ప్రత్యుత్తరం ఇస్తూ హైద్రాబాదుప్రభుత్వంపోలీసు ఉపయోగానికిగాను జోధ్‌పూరు మహారాజావద్ద 1950 లో 80 లారీలు కొన్నదని, ఒక్కొక్క లారీకి 9000 రూపాయలుపైన 875 కష్టమ్సు పన్నును చెల్లించిందని చెప్పారు. అయితే ఇవి పెట్రోలును ఎక్కువగా మింగుతున్నందువల్ల ప్రస్తుతం ఉపయోగంలో లేవనిగూడా ఆయన చెప్పారు. అప్పుడు కల్నల్ సుందరం పోలీసు రవాణా అధికారిగా వుండేవారు. ఆయన జోధ్‌పూర్ వెళ్లి, ఈ మోటారు లారీలను పరీక్ష చేసి బాగున్నాయని సర్టిఫికేటు ఇచ్చారు. అయితే ఈఉద్యోగిమీదవిమర్శా చర్య తీసుకోవాలనుకుంటున్నారా? అని ప్రశ్నచేయగా ఆయన ఉద్యోగం మానుకున్నాడని ఇందుకు సంబంధించిన సైట్లు అన్నీ ఇంకా ఆయన వద్దనే వున్నాయని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

అసెంబ్లీ సభ్యుని అరెస్టు: వ్యక్తి స్పీకరు రూలింగు

హైద్రాబాదు, జూన్ 18 1952

53 హైద్రాబాదు బడ్జెట్టును గూర్చిన చర్చ నేడుగూడా రాష్ట్రశాసన సభలో జరిగింది. నేడు ఈ చర్చ ప్రారంభం కాక ముందు స్పీకరు శ్రీ కాశీనాథరావు వైద్యా ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేశ్‌పాండే ఎ డి ఎఫ్ ఎం ఎల్ ఏ శ్రీ కే ఎల్ నరసింగరావు అరెస్టును గూర్చి ప్రివిలేజ్ కమిటీకి నివేదించాలని పెట్టుకొన్న దరఖాస్తును గూర్చిన ప్రస్తుతి తెచ్చి దాన్ని గూర్చి పరిశీలించి, తేలుతమ నిర్ణయాన్ని తెలియజేయగలమని ప్రకటించారు.

స్పీకరుకు ఈ అరెస్టును గూర్చి నీ, ఆ తర్వాత జెయిలుమీద అరెస్టీ వదలి పెట్టిన అంశమున్నూ సకాలంలో తెలియక పోవడాన్ని తాను గమనించి వున్నానని అయినా ఈ జెయిలుమీద వదలిపెట్టినంత మాత్రంగా ఈ విషయాన్ని ప్రివిలేజ్ కమిటీముందు వుంచడానికి ఎట్టి ఆక్షేపణా లేదని ఈ సందర్భంలో స్పీకరు త్రిపురా సంస్థానంలో ఒక పార్లమెంటు సభ్యుని విషయమై జరిగిన వ్యవహారాన్ని గమనించ దగునని శ్రీ దేశ్‌పాండే విన్నవించుకున్నారు.

సిర్పూర్ పేపర్ మిల్లు నిజాముకు విక్రయం?

సికందరాబాద్, జూన్ 19:

సిర్పూర్ కాగితం, సిల్కు మిల్లులను నిజాముకు అమ్మాలని హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ దాని విషయమై ఆయన్ను కలుసుకుంటున్నదనీ తెలియవస్తున్నది. తగినంత ధనం లేకపోవటాన ఈ పరిశ్రమలను ప్రభుత్వం నిర్వహించలేక, అమ్మజూపుతున్నదని తెలుస్తున్నదని యు ఎ ఐ విలేఖరి తెలియజేస్తున్నాడు.

(కంట్రోలు తమ చేతిలో ఉంటే పద్ధతిమీద ఫాక్టరీల షేర్లలో సగ భాగాన్ని అమ్మి ఒక మేనేజింగ్ ఏజన్సీచేత నాటిని నడిపించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఇటీవలనే శాసనసభలో ప్రభుత్వ ప్రతినిధి తెలిపి ఉన్నారు.)

ఇతర రాష్ట్రాల్లోని హైదరాబాద్ భవనాలు

ఢిల్లీ, బొంబాయి మొదలైన చోట్ల తమకుగల భవనాలనూ, తదితర స్థిరాస్తులనూ అమ్మటానికి హైదరాబాద్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఇంతవరకూ ఫలించలేదని తెలుస్తున్నది.

ఢిల్లీలోని హైదరాబాద్ భవనం ఖరీదు కోటి రూపాయలు ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసిందికాని ఇంతవరకూ వచ్చిన కేరాలనుబట్టి 50 లక్షులకు కూడా అడిగేవారు కనిపించనట్లు తెలుస్తున్నది. బొంబాయిలో ఉన్న భవనాల విషయంకూడ ఇట్లాగే ఉన్నట్లు తెలుస్తున్నది.

ప్రభుత్వానికి ఇప్పుడు డబ్బు అవసరంగా ఉన్నందువల్ల ఈ ఆస్తులను అమ్మటంకోసం పేలం వేసే కంపెనీలు కొన్నిటితో ప్రభుత్వం సంప్రదిస్తున్నదని కూడా తెలుస్తున్నది.

(యు పి ఐ)

కొత్త ఓటర్ల పట్టికలు

ఎలెక్షన్ కమిషనరు శ్రీ సుందరం ప్రకటన

హైదరాబాదు, జూన్ 19

'భారతదేశమునందలి అన్నిరాష్ట్రాలు ఈ సంవత్సరాంతమున నవరించబడిన వోటర్ల జాబితాలను పూర్తి చేస్తవి మొదట అనుకున్నట్లు 1952 సం॥ అక్టోబరులోనే ఈ పని పూర్తికావచ్చు' అని భారత ఎలక్షన్ కమిషనరు శ్రీ కే వి సుందరంగారు నేడు యిక్కడ ప్రకటించారు.

శ్రీ సుందరం ఇంకా ఇలా అన్నారు -ఎన్నికల విచారణసంఘాల స్థాపనకు యేర్పాట్లు పూర్తిచేయడానికిన్నీ, ఎలెక్షన్ తేదీలను నిర్ణయించడానికిన్నీ నేను హైదరాబాదు వచ్చాను. హైదరాబాదు రాష్ట్రంలో మూడు ఎన్నికల దరఖాస్తులు మాత్రమే వుండడంవల్ల ఒక్క విచారణ సంఘాన్ని మాత్రమే యేర్పరుస్తాము. పని త్వరగా అయిపోవడానికిగాను, పనినిబట్టి ఎన్ని విచారణ సంఘాలను నియమించడం అవసరమో అన్ని విచారణసంఘాలను నియమించడం భారత ప్రభుత్వ విధానమైవున్నది. కొన్ని రాష్ట్రాల్లో రెండుమూడు విచారణ సంఘాలుకూడ యేర్పడవచ్చు. 5 ఎసెంబ్లీ నియోజకవర్గాల్లో పై ఎలక్షన్లు జరిగే తేదీలను నేను నిర్ణయించాను. స్థానిక ప్రభుత్వం త్వరలో ఈ తేదీలను ప్రకటిస్తుంది. ఇతర ప్రదేశాల్లోవలె హైదరాబాదులో గూడ ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగాను జరిగాయి. ఇక్కడ వీండగా వాకు ఖర్చాయిలేమీ రాలేదు.

శ్రీ సుందరంగారు నేడు తెంగుళూరుకు బయలుదేరివెళ్లారు. గురువారం నాడు వారు త్రివాండ్రం చేరతారు. తిరుచినాపల్లి, మధురా, మద్రాసులు చూచి ఆదివారంనాడు వారు ఢిల్లీ చేరుతారు.

బట్టల బ్రేడ్‌మార్కు సలహా సంఘం

మద్రాసు, జూన్ 19

దక్షిణభారత వాణిజ్యమండలి సభ్యుడు శ్రీ పి ఆర్ పమ్మాల్ఖార్‌ను బట్టల బ్రేడ్ మార్కు సలహాసంఘ సభ్యుడుగా వాణిజ్యమండలి నామినేట్ చేసినది.

నవచైనాలో మహిళా భ్యుదయం

జైన్‌యార్జంగ్ అభిభాషణ

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

హైదరాబాదు, జూన్ 18

చైనాలో వ్యవసాయ సంస్కరణలు అమలు జరపడంవల్ల కల్గిన మార్పులనుగూర్చి, చైనా మహిళల బంధవిముక్తిని గూర్చి భారత సాంస్కృతిక రాయబారవరంలో సభ్యులుగా చైనాలో పర్యటించి వచ్చిన నవాబ్ జైన్‌యార్జంగ్ బహదూర్ నేడిచ్చట రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన సభలో ఉపన్యసించారు.

చైనాలో ఈ రెండేళ్లలోను ప్రభుత్వం సాధించిన అన్ని మహద్విషయాలకు ఉపోద్ఘాతంగా యీ వ్యవసాయక సంస్కరణల్లోనే వున్నదని, యీ సంస్కరణల మూలంగా తరతరాలకు అనుభవిస్తున్న భూస్వామ్య వ్యవస్థ యొక్క బంధాలను వదిలించుకొని రైతులు బయటపడగల్గారని ఆయన చెప్పారు.

చైనా మహిళలకు పురుషులతో సమానమైన ప్రతిపత్తి ప్రసాదించబడిందని పురుషకార్మికులతో సమానమైన వేతనాలు స్త్రీలకుగూడా ఇస్తారని చెప్పారు. చైనాలో స్త్రీలుయిప్పుడు బాగా చదువులకు వస్తున్నారని, ఒక్క పెకింగు విశ్వవిద్యాలయం లోనే మొత్తం విద్యార్థులలో 16% స్త్రీలు వున్నారని ఆయన తెలియ చెప్పారు. అదీకాక చైనాలో స్త్రీలు అన్నివిధాలయిన కృషుల్లోను వాల్గొంటున్నారని ఇంజనీర్లుగా రైలుడ్రైవర్లుగా కండక్టర్లుగా, ఫ్యాక్టరీ మేనేజర్లుగా పని చేస్తున్నారని హోవా బి వది ప్రాజెక్టు చైన్ ఇంజనీరుగా ముప్పదిసంవత్సరాల ఒక యువతి పని చేస్తున్నదని ఆయన చెప్పారు. ప్రభుత్వంలో గూడా స్త్రీలు పెద్ద పెద్దఉద్యోగాలు చేస్తున్నారు అని ఆయన అన్నారు.

చైనాలో ప్రాథమిక పాఠశాలదగ్గర నుంచి విశ్వ విద్యాలయాలకు పోయేదాకా చదువు వుచితంగాచెబుతారని పేదవిద్యార్థులకు గ్రాస వాహాచైన్యం లేకుండా తగినయేర్పాట్లు వున్నాయని వాంగ్ జైన్ యార్జంగుఅన్నారు. ప్రజల ఆరోగ్యం విషయం చాలా బాగా శ్రద్ధపట్టించు కుంటున్నదని అచ్చట దేశంఅంతటా 10 వేల వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయని ఆయన తెలియజెప్పారు.

ఓరుగల్లులో ఆంధ్ర సారస్వత సభలు

వరంగల్లు, జూన్ 16

ఈనెల 8 వ తేదీ సాయంకాలము ఆంధ్ర సారస్వత పరిషత్తు ఓరుగల్లుశాఖ ద్వితీయ వార్షిక సమావేశము వరంగల్లు ప్రభుత్వ మాధ్యమిక పాఠశాల ఆవరణలో ప్రారంభమైంది. పరిషత్తు అధ్యక్షులు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు అధ్యక్షత వహించి తమ ప్రసంగములో తెలుగులో విజ్ఞాన వాఙ్మయ నిర్మాణ అవశ్యకతనుగూర్చి విపులముగావివరించిరి.

సమావేశమును శ్రీ పాములపర్తి సదాశివరావుగారు ప్రారంభించారు. ప్రాచీన వాఙ్మయ పఠనావశ్యకతను గూర్చి, నేటి పాఠ్యపుస్తకాల అవకతవకలనుగూర్చి, శ్రీ ప్రయాగకోదండరామశాస్త్రి ప్రాంతీయ భాషల ద్వారా ఉన్నత విద్యాభ్యాసమును జరిపించవలసిన ఆవశ్యకతనుగూర్చి వరంగల్లు కళాశాల ఇంగ్లీషు లెక్చరర్ శ్రీ శర్మ ఉపన్యసించారు.

రెండవ సమావేశము 9 వ తేదీ సాయంకాలము వరంగల్లు విద్యాశాఖ డివిజనల్ ఇన్స్పెక్టర్ శ్రీ సందూరి పార్థసారథి అధ్యక్షతన జరిగింది. ఇందులో నార్మల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మద్దూరిసత్యనారాయణమూర్తి మన ఉన్నత విద్యాభ్యాసములను గూర్చి శ్రీ చిలమచర్ల రంగాచార్యులు పాముల ఎర్రి సదాశివరావు సేవ సారస్వతిమును గూర్చి విపులముగా ఉపన్యసించారు. తరువాత శ్రీ చిలమచర్ల రంగాచార్యుల అధ్యక్షతన కవి సమ్మేళనము జరిగి సుమారు ఇరువదిమంది కవులు పాల్గొన్నారు.

ఈ సందర్భమున వరంగల్

సి జే పేత్,
బందరువీధి మద్రాసు 1

ప్రకటన

శ్రీ శేయస్ మణిబి ఏ, మద్రాసు, మా ప్రతినిధిగా పనిచేయుటలేదనియు, మా తరపున ఆయనతో యెట్టి సంబంధము పెట్టకొన్నను మమ్ము బాధ్యులను చేయదనియు, ఇందుమూలమున మా ఖాతాదార్లందరకు తెలియపరుచుచున్నాము

టిటకో పెయింట్ & వార్నిష్ కంపెనీ లిమిటెడ్,
పోదనూరు (ద ఇండియా)

కావలెను

ఫౌంటెన్ పెన్‌లకు ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను జీతము రు 90/, డెయిలీ అలవెన్సు రు 3/-, ఇంటర్ క్లాసు ఫేర్ స్వంత అడ్రసు వ్రాసిన కవర్లు పంపనగరికి మాత్రమే జవాబు లివ్వబడును Fairburn & Co, Delhi

దక్షిణ రైల్వే

బెజవాడ జిల్లా - ఈశాన్య లైను మీద కడవకుదురు - వేటపాలెము మధ్యలో 205/21-22 మైలు వద్ద క్రొత్తగా వంతెన కట్టుటకు టెండరు

దక్షిణ రైల్వే, రాయపురం రీజినల్ ఇంజనీరుగారు పై పనికి సీలువేసిన టెండర్లు వారి ఆఫీసుకు 8-7-1952 తేది మంగళవారం మ 12 గంటల వరకు పంపగోరబడున్నారు

టెండర్లు నిర్ణీత ఫారములలో పంపబడవలెను ఈ ఫారములు రీజినల్ అక్కౌంట్సు ఆఫీసర్, సెంట్రల్ రీజియన్, మద్రాసు 8, కు ఫారముల ఖరీదు క్రింద రు 10/ లు (రెండు రూపాయలు మాత్రమే) చెల్లించి ఆరసీదును హాజరుపెట్టి రీజినల్ ఇంజనీరువారివద్దనుండిపొందవచ్చును టెండరు ఫారముల ఖరీదు ఏ పరిస్థితులలో నైనను వాపసు చేయబడదు

టెండరు ఫారములు 7-7-1952 తేది సోమవారం సా 3 గంటలవరకు జారీ చేయబడును

టెండరుదార్లు తమ టెండర్లతో రాబడిపన్ను చెల్లుబడి పర్మిషన్లను ఒరిజినలులో పంపవలెను

బయానా మొత్తము రు 1,520/-లు రీజినల్ అక్కౌంట్సు ఆఫీసరు, సెంట్రల్ రీజియన్, మద్రాసు 8 కు 7-7 1952 తేది సోమవారం సా 3 గంటలు దాటకుండ, అడ్వాన్సుగా చెల్లించవలెను

పనిని మొదట ఇంచుమించు రు 76,000/-లు

కనీసపు మొత్తపు టెండరునుగాని ఏ టెండరునుగాని అంగీకరించవలసిన బాధ్యత రీజినల్ ఇంజనీరుగారికి లేదు

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా బోర్డు సెకండరీ స్కూళ్లకు ఫర్నిచరు సప్లయి చేయుటకుగాను రు 50/- వేల విలువ గల టెండర్లను చిలకలపూడిలో కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసులో ప్రసిడెంటు గారి చే 2-7-52 తేది సాయంత్రము 4 గంటల వరకు తీసికొనబడును ఒకే స్కూలుకు గాని లేక మొత్తము స్కూళ్ల అన్నిటికి గాని టెండరు ఫారము దాఖలు చేసికొనవచ్చును వామనుల టెండరు ఫారము రు 2 0 0 లు ఖరీదు

(సం) కాకాని వెంకటరత్నం,
ప్రసిడెంటు
కృష్ణా జిల్లా బోర్డు ఆఫీసు,
15-6-52 చిలకలపూడి

రాయలసీమలో ఇనుములభ్యం · పార్లమెంట్‌లో మంత్రి ప్రకటన

('ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ జూన్ 17 "రాయలసీమలో ఇనుము లభిస్తుందని ప్రభుత్వానికి తెలుసును కాని 1948 లో భారతప్రభుత్వం నియోగించిన 'ఉక్కు ఉత్పత్తి సలహాదారులు', రాయలసీమలో ఉక్కు ఉత్పత్తి కర్మాగారాన్ని గాని, ఇనుము ఉత్పత్తి యంత్రాన్ని గాని నెలకొల్పవలని సూచించలేదు దక్షిణాదిన ఎక్కడా ఈ పరిశ్రమకు కావలసిన 'కోకింగ్ బొగ్గు' దొరకకపోవటమే ఇందుకు కారణం" అని శ్రీ టి యస్ విశ్వనాథరెడ్డి (చిత్తూరు) అడిగిన ప్రశ్నకు సే డు వాణిజ్య పరిశ్రమలమంత్రి పార్లమెంటులో వ్రాతపూర్వకంగా తెలియజేశారు ఈ మధ్య ఎప్పుడూ జపాన్ సాంకేతికనిపుణులు వచ్చి ఇనుము ఉక్కు పరిశ్రమలను నెలకొల్పాలని ప్రతిపాదనలను గురించి ప్రభుత్వానికి సలహాల నివ్వటము నేది జరగలేదనికూడా మంత్రి చెప్పారు

గూడూరు మైకా కార్మికుల క్షేమనిధి

శ్రీ రాఘవయ్య అడిగిన ఒక ప్రశ్నకు కార్మికమంత్రి శ్రీ వి వి గిరి ఈ క్రింది సమాధానం వ్రాతపూర్వకంగా ఇచ్చారు గూడూరు మైకా కార్మికుల అభ్యుదయానికి ప్రత్యేకంపబడిన నిధి, 31 మార్చి 1952 నాటికి రూ 90,2000 ఇందులో 31 మార్చి 1952 నాటికి రు 2 82,000 కార్మికులకోసం ఖర్చుచేయబడింది ఈ అభివృద్ధి నిధి సంఘ సభ్యులు, అధ్యక్షులు- సెల్లూరు కలెక్టరు శ్రీ పలపతి మొదలియార్, సభ్యులు- శ్రీయుతులు వెంచు రామానాయుడు, కె మణుమ్మగం ఎ ఎస్ అర్మగం (సెంట్రల్ కన్‌సిలియేషన్ ఆఫీసర్) బి రామచంద్రారెడ్డి (యజమానుల ప్రతినిధి), వి వెడ్డి (యజమానుల ప్రతినిధి), వేదగిరి సుబ్బరామయ్య (కార్మిక ప్రతినిధి), గంజి ఎచ్చయ్య (కార్మిక ప్రతినిధి), టి మునెమ్మ (శ్రీ కార్మిక ప్రతినిధి)

చేనేతవస్త్రం నూలు

శ్రీ ఎన్ వి రామస్వామిఅడిగిన ఒక ప్రశ్నకు వాణిజ్య మంత్రి యీ క్రింది సమాధానమిచ్చారు మద్రాసు రాష్ట్రంలో 841140 మగాలు, హైదరాబాదులో 1,49,000 మగాలు ఉన్నయి మద్రాసులో 1950-లో రూ 6,57 32 178 ఖరీదు చేసే 4 11,55 508 గజాల గుడ్డ తయారు చేయబడింది 1951 లో రు 89165128 ఖరీదుచేసే 88598866 గజాలు తయారైంది ఈ గుడ్డ మనదేశంలో ఉపయోగాలకే గాక, బర్మా మలయా, సిలోన్, సయాం జాంజిబార్, సుడాన్, మారిషస్, బోర్నియో, జావా, సుమిత్రా, ఫిజి, దక్షిణాఫ్రికా, పశ్చిమాఫ్రికాలకు ఎగుమతి అవుతోంది

మద్రాసు రాష్ట్రంలో 1500 లక్షల పౌన్లనూలు ఉత్పత్తి అవుతోంది అక్కడ ఒక్కొక్కమగ్గానికి యెంత నూలు కావాలో చెప్పటం కష్టం అక్టోబర్ 1951 నుంచి మార్చి 1952 వరకు 871 లక్షల పౌన్లనూలు మద్రాసు మగ్గాలకుయివ్వబడింది 1952 మార్చి, ఏప్రిల్ మాసాల్లో అనేకులు నూలుపుచ్చుకోలేదు

'ఆహారధాన్యాలను పొదుపుగా వాడాలి

ఆహార శాఖా మంత్రి సుబ్రహ్మణ్యంగారి హితవు

మదరాసు, జూన్ 19 కంట్రోలు రద్దుచేసినంత మాత్రమున ఆహారం పుష్కలంగా వుందనీగాని వృథాచేయవచ్చని గాని భావించటం పొరపాటని సేవాసమాజము అనుబంధ సంస్థలకు "శేర్" సంస్థవారు పంపిన ఆహార పొట్లాలను పంచుతూ ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంగారు అన్నారు

ఆహారమంత్రి అమెరికా ఉదారతకు కృతజ్ఞత తెలిపి భారత సంస్కృతి విజ్ఞానమునకు ప్రతీకములుగ వుండదగు వస్తువులను సంగ్రహించి అమెరికాకు పంపవలసిందిగ సేవా సమాజము వారికి సలహా ఇచ్చారు

"శేర్" వ్యవస్థ పంపిన ఆహార బంధీలలో వ్యవసాయక పనిముట్లు పాలపిండి మల్టివిటమిన్‌బిళ్ళలు వున్నాయి

సేవాసమాజ ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఆల్కార్ షెట్టిగారు మంత్రిగారికి స్వాగత మిచ్చి కంట్రోళ్లురద్దు చేసినందుకు రాజాగోపాలాచారి మంత్రివర్గమును అభినందించారు

ఉపాధ్యక్షులు శ్రీ వి భాష్యం అయ్యంగార్ సేవాసమాజం చేస్తున్న పనిని వివరించారు

శ్రీమతి క్లబ్‌వాలా శేర్ సంస్థ నుండిన అందిన సహాయమును వివరించారు

తాము పంపిన విరాళములు ఇక్కడ సద్వినియోగం అవుతున్నదని తెలుసుకొని అమెరికాలోని దాతలు పంపే పిండదగలరని అమెరికన్ కౌన్సిల్ రాబర్టు యం టయిలర్ అన్నారు

ఆహారమంత్రి ఈ విరాళములవల్ల ఇండియాపట్ల అమెరికాకు గల సుహృద్భావం వెల్లడి అవుతోందనీ అమెరికా నుండి మనం మనమనుండి వారు తెలుసుకొని పెర్చుకో వలసిన విషయాలు చాలవున్నాయన్నారు

మూరిస్ కందనము లర్పించారు

రాయలసీమ శెట్టిబలిజ విద్యార్థులు

అర్థజీతపు సౌకర్యం కల్పించమని ప్రభుత్వానికి విజ్ఞప్తి

నంద్యాల జూన్ 16 నంద్యాల తాలూకా శెట్టిబలిజ సంఘ సభ్యుల సమావేశము శ్రీయుత ఎ వి నారాయణ గారి అధ్యక్షతను ఈ నెల 11 వ తేదీ సాయంత్రము జరపబడెను రాయలసీమయందు నివసించుచున్న శెట్టి బలిజకులంవారు ఆర్థికముగా, సాంఘికముగా కడువెనుకబడి ఉన్నందున ఆ కులమునకు చెందిన విద్యార్థులకు విద్యాసంస్థలందు అర్థజీతపు వసతిని కల్గజేయవలసినదనియు, 1948 కి పూర్వము శెట్టి బలిజకులంవారికి ఆ సౌకర్యము లుండినను అనంతరము వాటిని తీసివేయుట మిక్కిలి అక్రమమనియు అధికారులకు తెలుపుచూ తీర్మానించారు మదరాసు విద్యానియమావళి 92 వ నిబంధన (ఏ కిరణ అయిటము) ను బి 124 వ అంశము ప్రకారము రాయలసీమయందలి శెట్టబలిజ విద్యార్థులకు గూడా వర్తింపజేయగోరుచూ తీర్మానించారు స్వ వి

ఉరవకొండ తా॥ కాం॥ నూతన కార్యవర్గం

ఉరవకొండ, జూన్ [illegible] యీ తాలూకా కాంగ్రెసుసంఘ [illegible] యులు నిన్నటిదినం శ్రీ బుశెట్టి హనుమప్ప శెట్టిగారి అధ్వర్యమున సమావేశమై ఈ క్రిందివారిని ఏకగ్రీవముగా నూతన కార్యవర్గమునకు ఎన్నుకున్నారు

శ్రీయుతులు సుద్దపల్లి పాపన్న (అధ్యక్షులు), యన్ ఉబ్బారెడ్డి (ఉపాధ్యక్షులు), బంగారు రమారెడ్డి (కార్యదర్శి), చందా వెంకటేశులు (సంయుక్త కార్యదర్శి), ఎ చలపతి (సంయుక్త కార్యదర్శి)

మిగతా సభ్యులు, పెనకలపాటి పక్కిరప్ప నల్లబోతుల తిమ్మప్ప, పాటిలు విరుపాక్షిరెడ్డి జి సీతారామిరెడ్డి కురుపాటి రంగప్ప

ఉరవకొండ పట్టణ కాంగ్రెసు నూతన కార్యవర్గం

ఉరవకొండ, జూన్ 10 పట్టణ కాంగ్రెసు సంఘ సభ్యులు నిన్న శ్రీ కాళిభట్ల శ్రీరామమూర్తిగారి అధ్వర్యమున సమావేశమై యీ క్రిందివారిని నూతన కార్యవర్గమునకు ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు

శ్రీయుతులు కాళిభట్ల శ్రీరామమూర్తి (అధ్యక్షులు), చింతిమాని పాపన్న (ఉపాధ్యక్షులు), చందా వెంకటేసులు (కార్యదర్శి) ఎ కంబణ్ణ (సంయుక్త కార్యదర్శి) జంఘాల చౌడప్పగార్లు బుశెట్టి హొన్నప్ప శ్రేష్ఠి (కోశాధికారి)

మిగతా సభ్యులు శ్రీయుతులు గట్టు ఓబళేసప్ప, బుసన్నగారి చవులప్ప జూటూరు రామలింగయ్య ఖరేరు శింగప్ప, ఖాజీసుల్తాన్‌సాబ్, నీలూరు చౌడప్ప హరిజన పాపన్న, ముక్కుర ఓబళేసప్ప, దేవిరెడ్డి నరసింహులు దొరపర్తి సోమప్ప, అంగడాల క్రిష్ణమూర్తెప్ప ముదలాపురం నారాయణప్ప, కసూరు ఎఱప్ప

కైకలూరుతాలూకా కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

బందరు జూన్ 17 తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యవర్గమువారు మొన్న నాగాయలంకలో సమావేశమై ఈ దినపత్రికలో వచ్చిన వారిని కైకలూరు తాలూకా కాంగ్రెసు సంఘమునకు అడ్‌హాక్ కమిటీకి సభ్యులుగా నియమించారు

అధ్యక్షులు శ్రీ దుట్టా కంభయ్యగారు కార్యదర్శి శ్రీ పొన్నాడ శ్రీరామచంద్రుడు సభ్యులు శ్రీయుతులు నూరాబత్తుల వీరవంకట్రావు, కమ్మెల పార్థసారథి వెంకటసూర్యనారాయణ వడ్డాది రమణయ్య అట్లూరి వెంకటసుబ్బయ్య, సూరగాని రామయ్య, మాగంటి సత్యనారాయణమూర్తి, అల్లూరి బంగారరాజు తోట గంగారావు, పెంటా కన్నయ్యగార్లు

వినుకొండ తాలూకా పంచాయితీ బోర్డు అధ్యక్షుల సభ

వినుకొండ, జూన్ 15 ఒంగోలు జిల్లా పంచాయితీ ఆఫీసరు దండా సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన యీ నెల 9 వ తేదీన స్థానిక డిప్యూటీ పంచాయితీ ఆఫీసులో, తాలూకా పంచాయితీబోర్డు అధ్యక్షుల సమావేశం జరిగింది 32 మంది అధ్యక్షులు హాజరైనారు తాలూకా పంచాయితీబోర్డు అధ్యక్షుల సంఘానికి యీ దిగువ వారితో కార్యనిర్వాహకవర్గం ఎన్నుకోబడింది

శ్రీయుతులు ముత్తినేని కోటయ్య (గంగవరం) అధ్యక్షులు, బందా సుబ్బారావు (అగ్నిమండల) కార్యదర్శి, భవనం నాగిరెడ్డి (బ్రాహ్మణపల్లి) కోశాధిపతి సభ్యులు తుపాకుల రామిరెడ్డి (తిమ్మాయపాలెం) యిడ్లూరి వీరయ్య (పమిడిపాడు) దుగ్గెంబాడి వీరయ్య (పచ్చికంపాలెం) వజ్రాల వెంకటరెడ్డి (రుమ్మడంపాడు) ఖజ్జాయి వెంకటకృష్ణయ్య (రావులూపురం)

ఆ సాహారవిధాన ఫోటో అనంతరం సమావేశం ముగిసింది

చేనేత బట్టల అమ్మకం సమస్య

ప్రభుత్వానికిసోమప్పగారిసూచన

మదరాసు, జూన్ 16 మదరాసు రాష్ట్ర చేనేతపనివారల సహకార సంఘ ప్రతినిధులు శ్రీయం సోమప్పగారు ఇవాళ్ల వ్రాస్తున్నారు మదరాసు ప్రభుత్వము చేనేతపనివారికి సహాయపడుటకుగాను ఇకముందు ఉత్పత్తియగు కొన్ని రకములచేనేత గుడ్డల నుకొనుటకు పూనుకొనుటకును దాదాపు రు 2 కోట్ల విలువగల చేనేత గుడ్డలు కొనుటకు ఒక ప్రత్యేక ఆరసైజేషను స్థాపించుటకును ఒక ప్రణాళిక నమలుపరచ తీర్మానించినందుకు నేను చాల సంతసించుచున్నాను నేతపని వారికి ముడి 1 కి 0-6-0 చొ॥ జీవన భృతి ఏర్పాటు చేయునట్లు రిలీఫ్ స్కీము ను ప్రవేశపెట్టుటకు ప్రభుత్వము చేసిన ప్రకటనకుకూడ సంతోషముగ గమనించియున్నాను భారత ప్రభుత్వము వారు కూడ చేనేత పనివారి దుస్థితి సవరించుటకు సాధ్యమైన సహాయము చేయ సంగీకరించినదనియు వీలైనపుడల్లు చేనేతఎగుమతులను కొనవలసినదిగా తమ కొనుగోలుశాఖల కిదివరకే ఆదేశమిచ్చియున్నారని కూడ తెలిసికొనుకృతజ్ఞుడను

చేతపనివారిస్థితి ఇప్పటికే అధోగతి నున్నది గనుక ఈ ప్రకటనలను తక్షణమే అమలు పరచవలెనని వేడుగ తెల్ప నవసరంలేదు మే నెల మొదటిలో ప్రతిపాదింపబడిన సహాయ ప్రణాళిక వెంటనే అమలు జరుపబడునని ఆశించుచున్నాను కొన్నిరకముల చేనేతగుడ్డలను కొనుగోలు చేయుటకు ప్రభుత్వమువారు తలపెట్టిన ఆరసైజేషనును శీఘ్రముగ ఏర్పాటు చేయవలసినదిగ విజ్ఞాపించుచున్నాను భవిష్య దుత్పత్తియారెదు రు 2 కోట్ల వరకు కొనుగోలుచేయు బూనుకొనుటవలన ప్రభుత్వము ఎట్టి నష్టముగాని పొంద నవసరములేదు సహకార సంఘము లుత్పత్తిచేయు సరుకులను ప్రభుత్వము నిర్ణయించిన ధరలకు వారు సూచించెడి పద్ధతులమీద మద్రాసురాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘము కొని అమ్మగలదు కనుక ఈయత్నమువ పాయపడుటకు ప్రత్యేక ఆరసైజేషను ఏర్పడువరకును వేచియుండనక్కరలేదు ఈ సందర్భమున ఒక విషయమును ఉదహరింపగోరుచున్నాను 1948 వ సంవత్సరమునూలుకు తిరిగి కంట్రోలు ప్రవేశపెట్టబడినపుడు రాష్ట్రమంతటను నూలు పంపకము చేయుపని మద్రాసురాష్ట్ర చేనేత పనివారల సహకార సంఘమునకు ఒప్పగించబడి, ప్రభుత్వము రు 2 కోట్ల అప్పు ఇచ్చినది రాష్ట్రసంఘము ఈపని జయప్రదముగ నిర్వహించి సకాలమున ప్రభుత్వ ఋణమును వడ్డీతో సహా పూర్తిగ తీర్చివేసినది 1949 లో సహాయక ప్రణాళిక ప్రవేశపెట్టబడి, ఆప్రణాళికక్రింద అవసరమగు ఆర్థిక సహాయముతోను వ్యాపారవస్తువును భరింప ప్రభుత్వపు లాంఛితోను రాష్ట్రమందు 18 జిల్లాలలో నడుపబడినప్పుడుకూడ ఈ రాష్ట్ర సంఘము ఆ ప్రణాళికను ప్రభుత్వమునకు ఎట్టి ఆర్థిక నష్టమును కలుగకుండ జయప్రదముగ నిర్వహించి యున్నది అడ్వాన్సు చేయబడిన అప్పు లన్నియు పూర్తిగ చెల్లింపబడినవి కాబట్టి ఈ సందర్భమున సహకార సంఘము పూర్వము చేసిన పేనము, వారి అనుభవమును గుర్తించి, ఈ సంస్థలకు తగినంత ప్రమేయము ఉండునట్లు క్రమమైన పద్ధతులమీద ఒక ఆర్గనైజేషను ఏర్పరచినచో ప్రభుత్వమునకు చేతపనివారికదనుండి చేనేతగుడ్డ పెద్దమొత్తములుగ కొనుటవలన ఎట్టి నష్టముగాని కలుగవచ్చునను భయము ఉండనవసరములేదు

చేతపనివారి కివి తాత్కాలిక సహాయకములు మాత్రమే కాని అడుగడుగునా ఒడుదుడుకులతో నున్న ఈ పరిశ్రమ సితిని చక్కబరచుటకు శాశ్వతమైన పరిష్కారము కావలెను స్టాండర్డైజేషనువల్లను, రకముల రిజర్వేషనువల్లను చేనేతగుడ్డకు విదేశ మార్కెటులు సేకరించుటవలనను ఈసమస్యపరిష్కారము ప్రభుత్వము, కేంద్ర ప్రభుత్వము కూడ పరిష్కార మార్గములను సాధించవలెను

చీరాలకు రాయలసీమ చేనేత కార్మికుల వలస

చీరాల జూన్ 15 ఈ వారంలో కర్నూలు, అనంతపురం కడప, చిత్తూరు, నెల్లూరు, సేలం మొదలగు జిల్లాలనుండి అనేక మంది చేనేత పారిశ్రామికులు తిండి, పని, లేక యిక్కడికి వలస వచ్చుచున్నారు వీరందరికి పేరాలలో సర్వమిత్ర వ్యాయామ మండలి ఆవరణములో గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెసు కమిటీ యాజమాన్యమున ప్రతిఒక్కరికి రెండు రోజుల వరకు రోజు 1కి ఒకసేరు బియ్యం ఎనిమిది దమాలు రొఖ్కం యిచ్చుచున్నారు ఆలోపల వలస వచ్చినవారు మగములలో చేరుతున్నారు ప్రగడకోటయ్య ఎంఎల్ ఏ, అక్కల కోటయ్య గోలి వెంకట సుబ్బయ్యగార్లు చీరాల డిప్యూటీ తీహశీల్‌దారు గారిని కలుసుకొని వలస వచ్చిన చేనేత వారిక్రిమికుల సహాయార్థమై గ్రామములలో ఒక సహాయ కమిటీని ఏర్పాటుచేసి విరాళములు వసూలు చేయవలెనని చెప్పారు అంతేగాక మద్రాసు గవర్నరు శ్రీమతి నిధిమంచి కొంత విరాళము లభించునట్లు చేయవలసినదనికూడా అర్థించారు

ఆంధ్రప్రాంతానికి ప్రత్యేకపు రైల్వే గ్రూపు ఏర్పాటు చేయాలి

పార్లమెంటు సభ్యులకు ప్రయాణీకుల సంఘ విజ్ఞప్తి

విజయవాడ, జూన్ 17 ఆంధ్రప్రాంతంలోని రైల్వే ప్రయాణీకుల సంఘ కార్యవరంవారు యిటీవల యిచ్చట, జంధ్యాల దక్షిణామూర్తిగారి అధ్యక్షతన సమావేశమై 4 కోట్ల జనాభా 4 వేల మైళ్ళ రైలుమార్గము గల ఆంధ్రప్రాంతానికి ప్రత్యేకంగా ఒక రైల్వే గ్రూపును యేర్పాటు చేయవలసిందిగా పార్లమెంటులో తీర్మానాన్ని ప్రతిపాదించవలెనని పార్లమెంటు సభ్యులను కోరుటకు తీర్మానించుకొన్నారు

దక్షిణరైల్వే అధికారులు ఉద్యోగులను పెలెట్టు చేయడంలో ఆంధ్రులకు అన్యాయం చేస్తున్నారని, రైల్వే బోర్డువారు కేంద్ర ప్రభుత్వమువారు యీ విషయం పరిశీలించి ఆంధ్రుల జవాబాధ్యతగ్గ నిష్పత్తిలో దక్షిణ రైల్వేలో ఆంధ్రులకు ఉద్యోగాలు లభించునట్లు చేయాలని కోరుతూ మరో తీర్మానం చేశారు తెలుగు ప్రాంతంలోని, స్టేషన్‌లలో తెలుగు ఆఫీసర్లను ఉద్యోగులను, నియమించవలసిందిగా రైల్వేబోర్డువారిని కోరారు

ఆంధ్రప్రాంతంలో, దక్షిణరైల్వేవారు, ఆంధ్ర వర్తకులకు తగినన్ని వాగన్లు సప్లయిచేయడంలేదని యీ విషయం దర్యాప్తు చేయవానికి ఒక కమిటీని నియమించాలని రైల్వేబోర్డువారిని కోరుతూ మరో తీర్మానం చేశారు

ఏలూరు, ఒంగోలు బెజవాడ గుడివాడ స్టేషన్లమ్మ రైళ్ళలో జనసమ్మర్దం విశేషంగా ఉంటున్నదని యీ సమ్మర్దాన్ని తగ్గించాలని విన్నవించుకొన్నారు, దక్షిణ రైల్వేవారు మానం వహించి ఉన్నందులకు అధికారులు తెలుపుతూ యింకా ఎక్కువ రైళ్లను గాని డీజిల్ కార్లను గాని, యేదీ వీలుగాఉంటే వాటిని నడుపవలసిందిగా ఉత్తర్వులు చేయాలని అధికార్లను కోరుతూ తీర్మానం చేశారు

మెయిన్ లైన్లమీద మిక్స్డ్ ట్రెయిన్లు నడపడంవల్ల ప్రయాణీకులు నానాయిబ్బందులు పడవలసివస్తున్నదని యీ పద్ధతి విరమించాలని రైల్వే అధికారులను కోరారు.

గుంటూరు, మార్కర్ల తెనాలివైపుకు ఎక్కువ బండ్లను నడుపవలసిందిగానూ సంఘం తరఫున పంపిన విన్నపములకు సమాధానంగా, కృష్ణవంతెనపై ఎక్కువ రైళ్ళను నడుపుటకు అవకాశంలేదని చెబుతుండడంబట్టి వంతెనపై మీటరు గేజి బ్రాడ్‌గేజి రైళ్లకు విడివిడిగా లైనులు ఏర్పాటుచేయడంగాని, లేదా యిప్పటి వంతెనను మామూలుబండ్లరాకపోకలకు వదలిపెట్టి కృష్ణానదిపై, యింతకంటె పెడిల్పైన కొత్తవంతెనను నిర్మించాలని రైల్వేబోర్డునుఅర్థిస్తూ తీర్మానం చేశారు

బందరు బెజవాడలమధ్య ఒక్కగుడివాడలోతప్ప యింకా స్టేషన్లలోనూ ఆగకుండా ప్రయాణించే రైలుబండ్లను యేర్పాటు చేసే విషయం తీవ్రంగా ఆలోచించాలని, రైల్వే బోర్డువారిని కోరుతూ తీర్మానించారు యిలాగే మరికొన్ని తీర్మానాలు గూడా చేశారు

అనకాపల్లి పురపాలక సంఘ సమావేశం

చెత్తబండ్లు కొనుటకు 8 వేల రూలు మంజూరు

అనకాపల్లి, జూన్ 17 స్థానిక పురపాలక సంఘ సమావేశం చైయిర్మన్ శ్రీ దాడిబోగలింగంగారి అధ్యక్షతను ఈనెల 10 వ తేదీ సాయంకాలం జరిగినది

చెత్తబండ్లు వగైరాలు కొనుటకు రు 8000 లకు ఆమోదించారు నిధానం దొడ్డి మ్యునిసిపల్ స్థలంలో గవరపాలెం హైస్కూలు భవనం కట్టించుటకు ఆమోదిస్తూ గవర్నమెంటు వారిని సగం గ్రాంటుగాను సగం ఋణంగాను యిమ్మని కోరుతూ తీర్మానించారు (స్వ వి)

శ్రీకాకుళం ఆహారోత్పత్తి సంఘ సమావేశము

శ్రీకాకుళం జూన్ 16 వ్యవసాయ శాఖామంత్రి శ్రీ వాగన్న గౌడుగారి అధ్యక్షతను 10వ తేదీ ఉదయం 11కంటలకు శ్రీకాకుళం జిల్లా ఆహారోత్పత్తి సంఘ సమావేశం జరిగింది

కలెక్టరు శ్రీయన్ భగవాన్‌దాసుగారు గత వెలలోని పనిసరించి నివేదిక చదివి వినిపించారు

మంత్రిగారు దేశంలో ఆహారకొరతను గురించి చెప్పుతూ రైతులు పూనకొంటే యీకొంకొంగొరతవేగంగా తీరగలదని ట్రాక్టర్లు బుల్‌డోజర్సు బాగా రైతులు వుపయోగించి హెచ్చు పండించాలన్నారు

శ్రీ గొతు లచన్న, కురుపాంరాజా సాహెబ్ తిరాలుస్వామిగార్లు బుల్‌డోజర్సు ట్రాక్టర్లు హెచ్చుగా సప్లయి చేసి బీదరైతుకు ఉపయోగపరచాలన్నారు

మంత్రిగారు సప్లయి హెచ్చుగా చేయగలమని హామీ యిచ్చారు

కడపజిల్లా ఐక్యక్షామ నివారణ సంఘం

కడప, జూన్ 16 ఈజిల్లా ఐక్యక్షామ నివారణ సంఘ సమావేశం ఈ 14 న వై ఆదినారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది కార్యదర్శి వెంకట్రామరెడ్డిగారు నివేదికలో రాష్ట్ర సంఘం ద్వారా అందిన 249 బస్తాల ధాన్యం, బియ్యం రు 500/ లతో రాజంపేటతాలూకాలో 4 రాయచోటిలో 1 భోజన కేంద్రాలను నడిపే ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు ఒక్కొక్క కేంద్రం లోను అన్నాతురులసంఖ్య వందలు దాటి వేలవుతూండడమువల్ల రాజంపేట, కొర్లకుంటల్లో 500 మందికి బాల బాలికలు, వృద్ధులు చాలా కష్టపడ్తూండే వారికి కొరులు యిచ్చామని, అదే పద్ధతిని యితరచోట్ల అనుసరించేలాగ సూచన లిచ్చామని అన్నారు అన్ని కేంద్రాల్లోనూ జాలంటీర్లు గ్రామాలు తిరిగి రాగులు, కూరగాయలు, చింతపండు, బట్టలు సేకరిస్తున్నారని కూడా అన్నారు

ప్రభుత్వం ఒక వైపునవర్షంచిచ్చినా కరువు నివారణ చర్యలు అవసరమని ప్రకటిస్తూన్నా, ఈ జిల్లాలో గంజి కేంద్రాలు కొత్తగా ప్రారంభించడం అవసరాలని కలెక్టరుగారు అర్థర్థిచ్చారనీ ఇచ్చే అప్పులు గూడా రు 80/- లేక రు 40/- యిస్తున్నారనీ అన్నారు ఇటీవలి వర్షాలవల్ల సంభవించిన అదనపు సమస్యలను వివరించి వీటిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే వచ్చే యేడాదికూడా కరువు తప్పదన్నారు

ఆతర్వాత ఈ దిగువ తీర్మానాలు చేశారు గండికోట, బారెనగడ్డ, కంచాలమ్మగండి, తుమ్మలూరు ప్రాజెక్టులు నిర్మాణానికి పూనుకోవాలి సగిలేరు ప్రాజెక్టులో టాంకు నిర్మాణం కూడా ప్రారంభించాలి అవసరమైన గ్రామాల్లో గంజికేంద్రాలు నెలకొల్పాలి మొన్న తెగిన చెరువుల మరమ్మత్తు వెంటనే చేయించాలి వరదలవల్ల మిట్టపల్లాలుగా యేర్పడిన భూములను బుల్‌డోజర్లద్వారా సాగుకు లాయకుగా తయారుచేయాలి పూడిపోయిన బావుల్లోని పూడికను మిలిటరీ సహాయంతో తీయించాలి పడిపోయిన బావులను తిరిగి కట్టించుకొనేందుకు సబ్సిడీలు వెంటనే యివ్వాలి విత్తనాలు వ్యవసాయ కొరముట్లు వగైరాలకు 50 లక్షలు ఎద్దులకుగాను 30 లక్షలు కరువు అప్పులకుగాను 50 లక్షలు కాంక్షను చేస్తూ, ఒక్కొక్కరికి కరువుఅప్పుగా కనీసము రు 100/-లకు తక్కువలేకుండా యివ్వాలి విత్తనాలకుగాను 30 000 బస్తాల ధాన్యాన్ని యిస్తామని ప్రభుత్వమే తెప్పించి యివ్వాలి పశువులు, గొర్రెలు కోల్పోయిన లంబాడీలు యాదవులు వగైరావారికి దీర్ఘకాల వాయిదాపై ఋణాలు యివ్వాలి చేనేత కార్మికులకిచ్చే రు 100/-ల అప్పుగూడా తాలూకా ఆఫీసులద్వారానే బట్వాడా కావాలి పైనరు యిర్రిగేషను పనులు, రోడ్డుపనులు అన్నింటినీ ప్రభుత్వమే నిర్వహించి కూలీలకు సక్రమంగా కూలిముట్టేటట్లు చూడాలి జిల్లాలో పలుగ్రామాల్లో పాకిస్తున్న శిస్తువసూళ్లను ఆపివేయాలి బంజరుభూముల పాసుబార్లపై పెనాల్టీలు రద్దుచేసి స్వంతపట్టాలివ్వాలి ఇటీవల అనేక గ్రామాల్లో వ్యాపిస్తున్న నంజు కలరావ్యాధుల నివారణకు తగినంతగా సంచార వైద్యదళాల్ను ఏర్పర్చాలి

ఈ కోర్కెలతో ఒక మెమొరాండం తయారుచేసి తొందరలో కలెక్టరుదగ్గరకు నివేదించాలనికూడా తీర్మానించారు

ధర్మవరం ప్రాంతంలో వ్యవసాయానికి చిక్కులు

ధర్మవరం, జూన్ 9 వరిపారు పోయుకాలవలు సమీపించుచున్నను ఈ తాలూకాలో చెఱువులకు తగిన నీళ్లు రాలేదు పెదచెఱువు నీయారి చెఱువులో నీటిబొట్టుకూడలేదు కొన రైతులు తగిన పనులు చేసికొన వీలు లేక యుండవలసివచ్చినది

ప్రభుత్వము ధాన్య సేకరణ ఆహార ధాన్యముల కంట్రోలు తొలగించుట ఇక్కడ జనులలో మొత్తముపై తృప్తి కలిగించినది 1948 లో కలె మరల ధాన్యముల వెలలు హెచ్చునని కొందఱున ఆర్థిక మాంద్యము స్వేచ్ఛా వ్యాపారముల కారణముగా వెలలింకను తగ్గవచ్చునని కొందరు చెప్పుచున్నారు

ఆచంటలో దోమలబాధా నిర్మూలనం

మూరుపేరు జూన్ 9 ఆచంట దోమలకు ప్రసిద్ధికెక్కిన, సుమారు 10 వేల జనాభాగలిగిన గ్రామం

పగంధర

స్విట్జర్లాండ్ దేశము నుండి దిగుమతి అయిన గడియారములలో పగటుపైగా యిప్పటికే అమ్ముడుపోయినవి ఈ సమాచారము పగటుపరిచిన) తగ్గింపు ధరల అవకాశము రెండు వారములకన్నా అధికించదు 16 17 జ్యాయల్సు గల గడియారములు అన్నియు 3 సంవత్సరముల గ్యారంటీ మిగిలినవి 1 సంవత్సరము గ్యారంటీ ప్రతి గడియారముతో గ్యారంటీ సర్టిఫికేట్ అందచేయబడును స్ట్రాప్ వెర్ వేట్ పెట్టె ఉచితముగా సంపాదించుము గ్యాకింగు పోస్టేజి అమ్మకపుపన్ను కంపెనీయే భరించును పరుకులు వి పి పద్వారాకూడా పంపబడును

ఉచితము మీకు ఉత్తేజిని అమర్చబడిన ఒక అమెరికాదేశపు ప్లానెట్ మనీఆర్డ్సు - కట్టులేదిని మరియు కొత్త సంవత్సరపు కాలెండరు ప్రతి గడియారంతోను ఉచితంగా పట్టియివేయబడును

తగ్గింపు ధరల వివరములు -



టాంటర్ బ్రాక్, రెడియం డైల్ 10.1/2		హ్యాండ్ సుందరటి డైల్ 6 8/4	
నం	రు	నం.	రు
3 క్రోం పిరబాక్	15 జ్యాయల్సు 49	31 క్రైడ్ రోలు రోలు 4 జ్యాయల్సు	32
8 రోల్డ్‌గోల్డ్ పిరబాక్	15 జ్యాయల్సు 51	22 క్రైడ్ క్రోమ్ కేసు 7 జ్యాయల్సు	39
15 క్రోమ్ పిరబాక్	17 జ్యాయల్సు 59	3 క్రోం పిరబాక్	15 జ్యాయల్సు 39
16 రోల్డ్‌గోల్డ్ పిరబాక్	17 జ్యాయల్సు 61	4 రోల్డ్‌గోల్డ్ పిరబాక్	15 జ్యాయల్సు 41

మెంటర్ పెకండ్ డైల్ 9 8/4	వాచ్ డ్ డైల్ 7 8/4
23 క్రైడ్ క్రోమ్ కేసు 5 జ్యాయల్సు 30	24 రోల్డ్‌గోల్డ్ పిరబాక్ 5 జ్యాయల్సు 30
5 క్రోం పిరబాక్ 15 జ్యాయల్సు 39	7 క్రోం ఎనిబాక్ 15 జ్యాయల్సు 39
8 రోల్డ్‌గోల్డ్ పిరబాక్ 15 జ్యాయల్సు 41	8 రోల్డ్‌గోల్డ్ పిరబాక్ 15 జ్యాయల్సు 41

బోనో డైల్ 6 8/4	లేడీస్ డైల్ 5 1/4
9 క్రోం పిరబాక్ 15 జ్యాయల్సు 39	11 రోల్డ్‌గోల్డ్ ఎనిబాక్ పిల్కా స్ట్రాప్ 15
10 రోల్డ్‌గోల్డ్ పిరబాక్ 15 జ్యాయల్సు 41	స్ట్రాప్ కిడ్ 15 జ్యాయల్సు 30

లేడీస్ డైల్ 5 1/4	రౌండ్ డైల్ 8 8/4
25 రోల్డ్‌గోల్డ్ పిరబాక్ కిల్కా బారముతో 15 జ్యాయల్సు 50	26 క్రైడ్ క్రోమ్ కేసు కిడ్ స్ట్రాప్ రేడియం డైల్ 22

PEARL WATCH CO, Forjett Street, Bombay 26

మీ మోటార్ బండ్లను

వాగార్డు

లో భీమా చెయ్యండి

దక్షిణదేశమున మోటార్ భీమా కంపెనీలలో పేటి సంస్థ అత్యల్పమైన ప్రీమియములకు అత్యధిక రక్షణ ఇస్తున్నది.

వాగార్డు ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్,

హెడ్ ఆఫీసు:

"వాగార్డు హౌస్" 11 & 12 సెకండ్ లైన్ బీచ్,

మద్రాసు 1

ఇండియా అంతటను, సింహళమునను బ్రాంచీలు,

ఏజన్సీలు ఉన్నవి

హెచ్. డి. రాజా: జనరల్ మానేజరు

రంజాన్‌కు ప్రత్యేక ఆకర్షణ!

బసంత్ వారి చరిత్రాత్మక చిత్రము

'అల్లాద్దీన్ - మాయదీపం'

"పెయ్యిన్నిఒకరాత్రి" కథల సంపుటిలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కథాంశము

మీనాకుమారి ఎం.పి.పాల్ అజిత్ లాడాయ్ మొదలగువారు నటించినది

ప్రొడ్యూసర్ & డైరెక్టర్: హోమిబాడియా

శే 21—6—52 నుండి

మినర్వా ప్రభాత్ విజయవాడ

మినర్వా న్యూసిటీ గుంటూరు

త్వరలో

క్రౌన్ కాకినాడ, మారుతి - రాజమండ్రి

మినర్వా మచిలీపట్టణం

యుకింగులకు, ప్రాంతీయహక్కులకు

గుడ్విల్ పిక్చర్స్ కార్పొరేషన్, బెంగుళూరు.

రేజిల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్

కే. రామన్ అండ్ కో (1948) 228 హాన్సన్ రోడ్ మద్రాసు 3.

రాయలసీమలో మెట్ట వ్యవసాయపు పనులు ప్రారంభం

అనేక ప్రాంతాలలో ముంగారు పంటలకు బీజావాపం

మద్రాసు, జూలై 19: ఇటీవల దుర్భర క్షామ పరిస్థితులనుండి రాయలసీమ యిప్పుడిప్పుడే కోలుకొంటున్నది

మేలులలో మండుటాకలగా కురిసిన వర్షాల అనంతరం క్రితంవారం ఆ జిల్లాలలో పర్యటించి వచ్చిన పి టి ఐ విలేఖరి, పెద్దుకుంటలు, కావులు జలప్రపూర్ణము లైనవని, వ్యవసాయానికి అనువుగా చేల బాగా పదునైనవని వ్రాస్తున్నాడు

అనంతపూరు కడప చిత్తూరు జిల్లాలలో కొన్ని ప్రాంతాలందు మెట్ట వ్యవసాయం జోరుగా సాగుతుందట

"రాయలసీమకు ముంచినీటి కరువు పూర్తిగా తీరిపోయిందిగాని నిరుద్యోగ సమస్య యింకా తీవ్రంగానే ఉన్నదని మద్రాసు ప్రభుత్వోద్యోగి ఒకరు యిటీవల అన్నారు

అనేక ప్రాంతాలలో ముంగారు పంటలు వేస్తున్నారు మళ్లా రెండు నెలల్లో వర్షాలు కురిస్తేగాని యీ పంటకు ఫలించదు.

చిత్తూరు పట్టణంలోనూ జిల్లాలోను కొన్ని ప్రాంతాలలోనూ, కడప పట్టణంలోనూ తప్పితే ఎక్కడా నీటి కరవులేదు ఉక్కు అనంతపురం జిల్లాలోతప్ప, మిగతా జిల్లాలలో క్షామ నివారణ పనులలోఉన్న కార్మికుల సంఖ్య యింకా తగ్గలేదు అనంతపురం జిల్లాలో నూటికి 80 40 మంది కూలీలు వ్యవసాయపు పనులకు తిరిగి వెళ్లారు

కడప చిత్తూరు జిల్లాలలో కూలీలంతా క్షామ నివారణ పనులలోనే ఉన్నారట. ఇప్పుడు వ్యవసాయపు పనులకు తిరిగి వల్లినవారు గూడా చిత్రాలు వేయడం పూర్తికాగానే, మళ్లీ క్షామ నివారణపనులకు కూలీలుగా వస్తారని అనుకొంటున్నారు

జనాభా పెరుగుదలతో దారిద్ర్యాభివృద్ధి

వ్యవసాయకూలీలు సహాయకేంద్రాలకు తిరిగివచ్చి పెట్టెబట్టలో కోతల తరుణం వచ్చేవరకు ప్రభుత్వ చిత్రమాద ఆధారపడివుండవలసివస్తుందని రాయలసీమ ప్రాంతంలో పరిస్థితులను సమీక్షిస్తూ ఎ టి ఐ విలేఖరి వ్రాస్తున్నాడు

మదరాసుప్రభుత్వం సహాయకార్యక్రమాన్ని జాగ్రత్తగా అగ్గించుకురావలసి వుంది ప్రభుత్వం వారానికి 8 లక్షల కూలీల క్రింద రు 13 లక్షల ఖర్చు చేస్తోంది

గత వత్సరాలలో రాయలసీమలో జనాభా 10% పెరిగింది. జానాతోపాటు ప్రజల బీదతనం కూడ పెరిగింది ఇటీవల దుర్భిక్షంవల్ల ప్రజల ఆర్థికస్థితి మరీ పాడయింది రాయలసీమలో శాశ్వతంగా క్షామం నివారణ అయ్యేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొనుటయోచిస్తున్నది ఈ విషయాన్ని ఇటీవల ముఖ్యమంత్రి తమపర్యటనలో చిత్తూరులో తెలియబర్చాయి రాయలసీమలో క్షామం కన్న బీదతనం ఎక్కువగ శాశ్వతంగా వుందని వారన్నారు కూలీలు యథాపూర్వం వారివారి పనులకు వెళ్ళి స్థిరపడేవరకు సహాయకార్యక్రమం జరుగుతూ వుండాలని స్థానిక అధికారులు అభిప్రాయపడుతున్నారు ఇటీవల అతివృష్టి కలవ రాయలసీమలో పశునష్టం విపరీతంగా జరిగింది జాతావరణ మార్పులకు నిలబడలేనంత బలహీనంగా రాయలసీమలో పశువులు, గొర్రెలు వున్నాయి పశువులను కొనుక్కోవడానికు ఉదారంగా అప్పులు మంజూరు చేయవలసిందిగ ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించింది

ఆహారధాన్యాలపై కంట్రోలు రద్దు చేసినందుకు రాయలసీమలో యావత్ప్రజలు హర్షించారు జొన్నలు కంట్రోలు ధరకంటె తక్కువ ధరకు గ్రామాల్లో దొరుకుతున్నాయని చెప్పారు బియ్యం కూడా గుంటూరు జిల్లానుండి ధారాళంగా రావటం మొదలయింది

భద్రాచలంలో రేషన్?

4 బోనుల బియ్యం సప్లయి చేయాల్సిందిగా అధికార్ల ఉత్తర్వు

భద్రాచలం, జూలై 18 ఈ 15 వ తేదీనుంచి, ప్రజలకు రేషన్‌లో 4 బోనుల బియ్యం ఇవ్వవలసిందిగా కోరుతూ స్థానిక రెవిన్యూ అధికారులు బియ్యం వర్తకులకు నోటీసులు పంపారు

రాష్ట్రమంతటా రేషనింగు ఎత్తివేసే టప్పుడు, భద్రాచలంలో సాటిస్ట్యూటరీ రేషనింగుగాని, ఇతర కార్డుల రేషనింగుగాని లేదు పైగా రాష్ట్రమంతటా రేషనింగు ఎత్తివేసినప్పుడు 4 బోనుల బియ్యం సప్లయి చేయాల్సిందిగా వర్తకులకు యిలా నోటీసులు జారీ చేయడం ఆశ్చర్యకరంగా వున్నది బియ్యం వర్తకులు వద్ద చాలా ధాన్యం నిల్వ ఉన్నవి కోఆపరేటివ్ స్టోర్సూ బియ్యం కావలసినన్ని ఉన్నవి యథేచ్ఛగా బియ్యం అమ్ముకోవాలని వర్తకులు ఆతురపడుతున్నారు.

మీర్జాపురంలో ఘోర మైన అగ్ని ప్రమాదం

110 ఇండ్లు, వెయ్యిబండ్లగడ్డి పరశురామ ప్రతి

గుంజిపేడు జూన్ 19 మొన్న 15 తేదీన మాజిలేడు తాలూకా మీర్జాపురం గ్రామములో రాయలక్రింద కరకు యిజ్జ తాలూకా ప్రజలు దొన్నదూ కనీ విని యెరుగనంతటి అగ్ని ప్రమాదము సంభవించింది 110యిండ్లు 36 పాకలు సుమారు వెయ్యిబండ్ల గడ్డి గల 85 కాపులు 8 బళ్లు పరశురాము ప్రతియైనవి కిరోసిమాడలు మంటలలో కాలి తుచ్చిపోయినవి ఈదృశ్యము హృదయ విదారకముగా నున్నది ఈ 110 కుటుంబాలకు కట్టుబట్టలు తప్ప మరేమి దక్కలేదు గుడిపాడు యేలూరు నుండి అగ్నిమాపక యంత్రములు వచ్చినవి 16 వ తేదీ సాయంత్రం 4 గంటలకు విధి విరామము లేకుండా కృషి చేసి మంటల పూర్తిగా కార్యగతి నిహారు నష్టం సుమారు ఒకలక్షం అని అంచనా వేయబడినది

వారం రోజులలో యీతాలూకాలో రుండు జాల్గల అగ్ని ప్రమాదము తప్ప 16 వ మిట్ట గూడెంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 16 యిండ్లు కాలి 60 వేల నష్టపడినది ఇగవల్లి లో మొన్న అగ్ని ప్రమాదము తిలక్షించినది కాని ఆస్థి నష్టం కలుగకుండా నే పంటనే మంటల ఆర్పినారు.

విపరీతమైన వడగాల్పులు

ఇది మెట్ట తాలూకా నిరుడు వర్షాలలో వర్షాలు లేక చాలా పరి పంట నష్టపడినది ఈయేడు మృగశిర కార్తె ప్రవేశించి యిప్పటికి 11 రోజులైనా యింతవరకు ఒక్క చినుకు పడలేదు. చెరువులు మాగులు వట్టి పోయినవి పశువులకు కూడా త్రాగుటకు నీరు లేదు పైపెచ్చు యిప్పటికి వారంరోజులుగా విపరీతంగా రాత్రింబగళ్లు, భరించలేని వడగాల్పులు వీచుచున్నవి

కొత్తగూడెం వద్ద అగ్ని ప్రమాదం

కొత్తగూడెం, జూలై 15: రైల్వే స్టేషనికు, రైటర్ బస్తీకి మధ్యగా ఉన్న గొల్లగూడెంలో గత రాత్రి అగ్ని ప్రమాదం సంభవించినది, జాడా పు 40 గుడిసెలు పరశురాము ప్రతియైనవి మొత్తం 8,000 రూపాయల నష్టం సంభవించినట్లు తెలుసున్నది 40 కుటుంబాల వారు నిరాశ్రయులైనారు

కర్నూలు జిల్లాబోర్డు ఉద్యోగి బర్తరఫ్

చెల్లనేరదని మార్కాపురం జిల్లా మున్సఫు తీర్పు

మార్కాపురం, జూలై 15 కంభం బోర్డు హైస్కూలులో గుమాస్తాగా పని చేస్తున్న ఆ కి హెచ్ వెంకట రెడ్డిగారిని జిల్లా బోర్డువారు బర్తరఫ్ చేయడం, న్యాయ సూత్రాలకు విరుద్ధమైనదని, కోర్టు చెల్లనేరదు అని మార్కాపురం జిల్లా మున్సఫ్ యం భాస్కరరెడ్డిగారు తీర్పుచెప్పారు

వాది వెంకట్రావుగారు తాము జిల్లా బోర్డుక్రింద 20 సంవత్సరాలుగా పని చేస్తున్నామని, కంభం హైస్కూలులో అతి క్లిష్టమైనపరిస్థితులో రెండు సంవత్సరాలుగా కంభం హైస్కూల్లో గుమాస్తాగా పనిచేస్తుండగా జిల్లా బోర్డు ఆఫీసు (కర్నూలు)కు బదిలీ చేసి, 26-7-48 తేదీన కంభం స్కూలులో తనస్థానికి మరొకర్ని వేశారని, జిల్లాబోర్డు ఆఫీసులో ఉద్యోగం చేయడం అసాధ్యంగా కన్పించి, 29-7-48న రాజీనామా యిచ్చానని ఆ రాజీనామా లేఖ 31-7-48 జిల్లా బోర్డుమెంబరికి అందినదని 31-8-48 తేదీన జిల్లాబోర్డు స్కూల్ ఆఫీసర్ తనను ఉద్యోగంనుండి తొలగించినట్లు ఉత్తర్వులు పంపుతూ, రాజీనామాలేఖ పంపారని, బర్తరఫ్ చేయడానికి కారణాలున్నట్టుగా తెలిపారని తన జీవనోపాధిలో కోర్కొన్నాడు పంపాయితీకి అవకాశం గూడా యివ్వకుండా యీవిధంగా బర్తరఫ్ ఉత్తర్వులు చేయడం అక్రమమని తీర్పు యివ్వవలసిందిగా వాది అర్థించాడు

వాది, తనపై అధికార్ల ఉత్తర్వులు ఎక్కడ అవిధేయతగా ప్రవర్తించాడని, విద్యుక్త ధర్మాన్ని సరిగా నిర్వర్తించలేదని, స్కూలు సంబంధించిన లెక్కలను సరిగా అందజేయాలని, విద్యార్థులనుండి వసూలుచేసిన జీతం మొత్తంలో 47-0-3 దుర్వినియోగం చేశాడని, పరారు అవడంచేత బర్తరఫ్ కారణాలు అవని తెలియక పరచడానికి వీల్లేకపోయిందని 26-7-1948 తేదీన స్కూలు సూపర్వైజర్ పదవినుండి జిల్లాబోర్డు ఆఫీసు సూపర్వైజర్ పదవికి మార్చుతూ ఉత్తర్వులు జారీచేసినా ఉద్యోగానికి హాజరు కాలేదని, సివిల్ అరెస్టు వారంటుగూడ పెండింగులో ఉన్నదని, కాబట్టి క్రమశిక్షణా చర్యకు తీసుకోబడిందని జిల్లాబోర్డు తరఫున వాదించబడింది

వాదిని ఉద్యోగంనుండి తొలగించటలో జిల్లా బోర్డువారు చాలా నిర్దాక్షిణ్యంగా, తీవ్రంగా ఆలోచించకుండా వ్యవహరించారని అభిప్రాయపడుతూ, బర్తరఫ్ ఉత్తర్వు చెల్లనేరదు అని మున్సఫ్ గారు తీర్పిచ్చారు (స్వ వి)

కృష్ణాజిల్లాకు బియ్యం నిల్వలు

జిల్లా సప్లయి ఆఫీసరు వివరణ

విజయవాడ, జూన్ 17: కృష్ణాజిల్లా సప్లయి ఆఫీసరుగారు ఈ సాయంత్రము పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో నిలకడించుటకు పర్మిట్ యింపబడిన 1,80,000 టాలాలో యిప్పటికి 1 25,000 టన్నుల బియ్యాన్ని సేకరించబడినదని మిగతా బాకీలో 25 000 టన్నులు సరఫరాకు, తిరోలుకు నెలలలో వచ్చే పంటలో మండి ప్రాంతాల్యాకు చేయ బడినవని, కాగా సుమారు 30,000 టన్నుల బియ్యం యింకా ప్రాంతాలు కొనుండ మిగిలియున్నదని అన్నారు

యిప్పుడు జిల్లాలోని మిల్లులవద్ద సుమారు 60 000 టన్నుల బియ్యం నిల్వయున్నదని అన్నారు

యితర జిల్లాలకు యిప్పటికి ఎంత పరకు ఎగుమతి చేయబడినదని అడుగగా వివరములు యివ్వలేదు కాని ఎగుమతి కి వాగల్లు సప్లయి సరిగా జేసందున ఎగుమతి మందగించినదని అన్నారు

జిల్లాలో 26 మంది ఫీర్కా సప్లయి ఆఫీసర్లు యీ కంట్రోలు రద్దువలన తమ పదవులనుండి తీసివేయబడినారని, అయినా వారు రీవెన్యూ డిపార్టుమెంటులో చాలవరకు చేర్చుకొనబడినవి తెలియజేశారు

ఈ సాయంత్రమునకు పట్టణంలో చాలచోట్ల అంగళ్లలో బియ్యము లేదు 0-8-0 నుండి 0-8-6 వరకు అమ్ముకున్నారు

బందరులో బియ్యం అమ్మకం

బెజవాడకు లారీలలో ఎగుమతి

(స్వకీయ విలేఖరి)

బందరు, జూన్ 18 మిల్లులవారు, స్వైచ్ఛగా పోర్టీల ధాన్యంబియ్యం చేయకచ్చునని మొన్నటిరోజున ఉత్తర్వులు చేరగానే యితర వర్తకులకు బియ్యం తరలాలుచేయడం మొదలు పెట్టారు నిన్న 20 లారీలతో బియ్యం బెజవాడ మార్కెటుకు, జగ్గయ్యపేట మొదలగు పెట్టప్రాంతాలకు వర్తకులు తీసుకొని వెళ్లారు రైతులు ధాన్యం తీసుకు వచ్చి మిల్లరులకు చేరాల నిస్తున్నారు రెండుమూడు రోజుల్లో యిచ్చట ధాన్యపు మిల్లుల పాలిడీ తిరిగి ప్రారంభించుతారని, అప్పుడు గ్రామాలనుండి పుష్కలంగా ధాన్యం వస్తుందని, యిప్పుడు బస్తా ధాన్యానికి రూ 21/- ఖరీదు చాలవరకు తగ్గుతుందని ఈ మార్కెటులో వదంతిగా యున్నది దిని గ్రామాల్లో కే 50 000 బస్తాల ధాన్య మున్నదనియు, దేవరకోట ఎస్టేటు గ్రామాల్లో కూడా ధాన్యం పుష్కలంగా యున్నదనియు ఈ ధాన్యం విరివిగా ప్రతిదినం మార్కెటుకు వస్తుందని తెలంచబడుతోంది రాబర్టుసన్ పేటలో రేపు నిలకుపూర్వం బియ్యం వ్యాపారం జరిగే బొట్టాయుండు బియ్యం రాసులు పోసి అమ్ముచున్నారు పేరు 0-7-0 0-7-6 చొప్పున అమ్మబడుచున్నది 14 వ తేదీ రాత్రితో రైసుమిల్లులలోను, పూలుమెంబర్లను రైసెన్సు డీలర్ల వద్ద యున్న బియ్యం, గోధుమలు అమ్మరాదని ఉత్తర్వులు ఉన్నటుల పూలు కార్యదర్శి చెప్పారు బెజవాడ మొదలగు ప్రదేశాల వర్తకులు బందరులో బియ్యం తీసాలు వేస్తూన్నారు బందరు వర్తకులు నిడుమోలులోని మిల్లులవద్దనుండి బియ్యం కొని ఈ మార్కెటుకు తీసుకువస్తున్నారు

హిందూపురంలో రూ 1-కి శేరున్నర బియ్యం

హిందూపురం జూన్ 18 ఇచ్చట బజారులో 1 రూపాయకు 1½ శేర్ల చొప్పున కావలసినంత బియ్యం దొరకుచున్నవి ఇతర కేంద్రములనుండి బియ్యం ఇంకను రాలేదు వచ్చిన చాలా ధరలు ఇంకను తగ్గగలవని ఆశింపబడుచున్నది (స్వ వి)

విజయవాడలో గానసభలు

విజయవాడ, జూన్ 17 సంగీతవిద్వాన్మణియ కీర్తన శ్రీ శ్రీ బ్రహ్మశ్రీ సుపర్ల దక్షిణామూర్తి శాస్త్రులవారి పంచదశి (85 పం॥) వార్షికారాధ శోత్సవములన్నూ, గాయక చూడామణి శ్రీ శ్రీ పారుపల్లి రామకృష్ణయ్య పంతులుగారి ప్రథమ వార్షికారాధనోత్సవములున్నూ ఈ నెల 25 వ తేదీ బుధవారం మొదలు 29 వ తేదీ ఆదివారం వరకు వారి శిష్య ప్రశిష్యాది బృందముచే విజయవాడ దుర్గాపురంలోని దుర్గాకరుణా సదనములో జరుపబడును ఈ సందర్భమున వారి శిష్య ప్రశిష్యాది గాయకులచే ప్రతిరోజు గానసభలు జరుగును

ఎం ఎల్ ఎలకు రాజమండ్రి క్లబ్బువారి సన్మానం

రాజమండ్రి జూన్ 16 గతజనరలు ఎన్నికలలో రాష్ట్రశాసన సభకు ఎన్నుకొనబడిన శ్రీద్వారంపూడి బసిరెడ్డి యం యల్ ఏ శ్రీనివ్వులపూడి సుబ్బారావు చౌదరి యం యల్ ఏ శ్రీపదాల సత్యనారాయణరెడ్డి యం యల్ ఏ గార్లకు హుషార్ క్లబ్బు వారిచల్ల యీ 22 తేది పాయంత్రము శ్రీకంచుమురి వారి హైస్కూలులో శ్రీతిన్నీరు బుల్లయ్య యం ఏ బి యిడి గారి అధ్యక్షతను సన్మానము జరుపబడును. (స్వ వి)

రాయలసీమలో ఆర్. ఎస్ ఎస్ కృషి

38 గంజి కేంద్రాలద్వారా 18 వేలమందికి అన్నదానం

విజయవాడ జూలై 16: చిత్తూరు, కడప కర్నూలు, అనంతపురం నెల్లూరు జిల్లాలలో ఆ స్థానీయ స్వయంసేవక సంఘంవారు 66 గంజికేంద్రాలు పెట్టి ప్రతిరోజు 18 వేల మంది బీదలకు గంజిపోయుచున్నారని ఆర్ ఎస్ ఎస్ సహాయక సంఘాల కేంద్రసమితి (విజయవాడ) కార్యదర్శి వివేదికను బట్టి తెలియవచ్చింది

క్షామ బాధితుల సహాయార్థం సహాయ సమితివారు అనుసరించిన వివిధ కార్యక్రమాలు ముందు ఉదహరించబడినవి రైతులకు పురాసరంట చేతికి అందేవరకూ సహాయం అవసరమని సూచన నివేదికలో పేర్కొనబడింది

మొక్కలంపాడు గ్రామంలో గంజి కేంద్రం

వెంకటగిరి, జూలై 10: ఈ తాలూకాకు చెందిన మొక్కలంపాడు గ్రామంలో, యిటీవల ఆర్ ఎస్ ఎస్ సహాయక సమితివారు గంజి కేంద్రం యేర్పాటుచేశారు పనుసుందరరామిరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు

బత్తులాపురం గ్రామంలో గంజికేంద్రం

మదనపల్లె, జూన్ 10 ఈ తాలూకాకు చెందిన బత్తులాపురంగ్రామంలో ఇటీవల రాయలసీమ సహాయక సమితి వారు టి ఎస్ కాశీ రెడ్డిగారి అధ్యక్షతన గంజికేంద్రము ను పెట్టి రోజు 16 వేలకు పైగా బీదలకు కడుపు యింపేస్తున్నామని సమితి కార్యదర్శి యం యల్ పరసింహారెడ్డిగారు చెప్పారు

ఉరవకొండలో బీదలకు వస్త్రదానం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రాయలసీమ క్షామనివారణ సంఘము వారి సహాయముతో ఉరవకొండ గ్రామములో ఈ 6 వే గంజికేంద్రమునందు శ్రీ చింతమాని పాపన్న గారు శ్రీ ఎస్ మునిరాజాగారు, శ్రీ అంగడాల క్రిష్ణమూర్తిగారు శ్రీ చందా పెద్ద వెంకటేశులు గారు యీ 4 గురు నిరుపేద బాల బాలికలకు బట్టలు పంచిపెట్టారు

పనిపెంట గ్రామంలో పాలపంపకం

మదనపల్లి జూన్ 9 రాయకృష్ణ మిషన్ వారు పనిపెంట గ్రామ గంజి కేంద్రంలో రోజూ 100 మందికి పాలు యిచ్చేనిమిత్తం పాలపొడి పరఫరా చేశారు మొన్న డాక్టరు వి రాయపరెడ్డి, పాల పంపకానికి ప్రారంభోత్సవం జరిపారు యీ పనిని పోపలిస్టు పార్టి సభ్యుడు కె వి ఎస్ పత్తిరాజాగారు నిర్వహిస్తున్నారు

ఇద్దేలు తాలూకాలో కొన్ని ప్రాంతాలలో ప్రజాసేవానికి కట్టుకోడానికి గుడ్డలుకూడ లేవట కడప జిల్లా పోపలిస్టుపార్టి జాయింటు డాక్టరు టి వి శ్రీనివాస రాఘవాచారిగారు మొన్న యిక్కడకువచ్చి స్థానిక వర్కర్లతో కలిసి సుమారు 100 గజముల కొత్తగుడ్డ తుంటలు, 150 ఉరుపులు పాతగుడ్డలు సేకరించారు వీటిని ఆ తాలూకాలో బీదలకు పంచిపెట్టేదరు

విజయవాడ డివిజన్ రాయలసీమ క్షామనివారణ సంఘం

విజయవాడ, జూన్ 10: నిన్న ఉదయం స్థానిక కలెక్టరు ఆఫీసులో జిల్లాకలెక్టరు శ్రీ కె శ్రీనివాసరావుగారి అధ్యక్షతన జరిగిన ప్రముఖులసభలో కృష్ణాజిల్లా విజయవాడ డివిజను రాయలసీమ క్షామనివారణకమిటీ ఏర్పాటు చేయబడింది కలెక్టరుగారు మాట్లాడుతూ రాయలసీమలో జూన్, జూలై మాసములు గడ్డు దినములనియు, తక్కువగా వర్షాయం సంభవించవలసిందిగాను విశాఖములను ఉదారంగా పంచించవలసిందిగా విజ్ఞప్తి చేశారు ఆంధ్రరాష్ట్ర ఐక్య క్షామనివారణ నిధి నుండి కె సుబ్బారెడ్డిగారు 5 బస్తాల ధాన్యము నిచ్చారు (స్వ వి)

ఇనుము గుడ్డలు బ్లాకుమార్కెటు

రేపల్లెవర్తకుల అరెస్టు

రేపల్లె జూన్ 16 స్థానికవర్తకులు బాలిశెట్టి శ్రీరాములు కుమారుడు అక్కిశెట్టి శివగపల్లి వెంకట కనకరావు ఇనుము బ్లాకుమార్కెటు చేసినందుకున్నూ, గుత్తికొండ వెంకటేశ్వర్లు గుడ్డలు బ్లాకుమార్కెటు చేసినందుకు గుంటూరు సి ఐ డి పోలీసు శాఖవారు వారలను అరెస్టుచేసి రేపల్లి అడిషనల్ ఫస్టుక్లాసు మేజస్ట్రేటు గారిముందు హాజరుపరచగా 15 రోజులు రిమాండులో ఉంచవలసిందిగా ఉత్తర్వుచేశారు (స్వ వి)

పులమతిగ్రామంలో 24 శేర్ల గంజాయి స్వాధీనం

హిందూపురం, జూన్ 17: నిన్నటి దినం స్థానిక మద్యనిషేధశాఖాధికారి శ్రీ జి వెంకటరత్నంగారు తమ సిబ్బందితో పలో పులమతి గ్రామంపై దాడిజరిపి ఒకనివద్ద 24 శేర్ల గంజాయి పట్టుకొన్నారు ఈ సందర్భంలో సుబ్బపురాళ్ళ వెంకటప్ప అనునతడు అరెస్టు చేయబడినాడు (స్వ వి)

ఉషా కుట్టు మెషినులు

(2 సంవత్సరాలకు ఉచిత సర్వీసు పూర్తి ఇవ్వబడినది)

దినుసువారివద్ద తక్కువగానే దొరికేటికి లభించగలవు

శ్రీ సాయిబాబా జనరల్ స్టోరింగ్ కంపెనీ, మెయిన్ రోడ్డు, విజయనగరం

డి వి రమణరావు సైకిళ్లవారు వీధి, శ్రీకాకుళం

కాసా వెంకటస్వామి టైలర్, బజార్ వీధి, పార్వతీపురం

జనరల్ ఏజెన్సీస్ (సర్కార్) లిమిటెడ్ మెయిన్‌రోడ్, రాజమండ్రి

గడ్డం అప్పారావు రేవాడ వీధి, తుని

మహమద్ యాకూబ్ షా సాహెబ్ వీధి కాకినాడ

శరత్ ఏజెన్సీస్ మెయిన్‌రోడ్, అమలాపురం

సింహాద్రి సత్యనారాయణ మూర్తి పాలకొల్లు

ఆంధ్రా మెయిలరింగ్ హౌస్ భీమవరం

గుప్తా & కంపెనీ 14/70,71 కాబర్టుపేట్, మచిలీపట్నము

పాకలపాటి నారాయణరాజు మెయిన్‌రోడ్, ఏలూరు

తూరిమాణిక్యం వెంకోజీరావు మహారాజకళాశాల, విజయవాడ & మెయిన్‌రోడ్ గుంటూరు

మహమద్ అహమద్ షాహ పెద్దమసీదువీధి, ఒంగోలు

మహమద్ ఆఫీజ్ నెం 414 మునిసిపల్ మార్కెట్‌రోడ్ నెల్లూరు

ఎల్. గంగయ్యరావు అండ్ సన్సు కర్నూలు

ఎస్ ఆర్ అండ్ సన్సు - పిఠాపురం దామవరగరి, తుమకూరు, చిత్తూరి దుర్గు చిక్‌మగలూరు, బళ్లారి & అనంతపూరు

ఆల్ ఇండియా సూయింగ్ మెషిన్ కంపెనీ చిన్ పేట, బెంగుళూరుసిటీ, మైసూరు, కోలారు అండ్ చిత్తూరు

మద్రాసు సిటీకి సంస్థానములకు పరిమితార్థ కాక్కుజంగల అమ్మకపు ఏజెంట్లు

శ్రీ పి యల్ మల్ హోత్రా

కమల్ హోత్రా బిల్డింగ్స్" 3/127 మౌంట్‌రోడ్, కాకా లైట్సు, మద్రాసు & బ్రాంచి "జగ్గంపేట బిల్డింగ్స్" లో, మైలాపూరు.

ఇండియన్ కాఫీ బోర్డు

1952 జూలై - పూర్ణ వేలములు

పూర్ణ కాఫీ వేలములు దినుక తేదీలయందు అయాచోట్ల జరుపబడును

కోయంబత్తూరు 8 జూలై 1952, మంగళవారం

మైసూరు 15 జూలై 1952, శనివారం

వేలముల ఫలితములు మరుసాడు వేలముల కేంద్రములవద్ద ప్రకటింపబడును

బెంగుళూరు, 16-6-1952. } ఎం వి కుత్తాలలింగం పిళ్లై, కన్ కాఫీ మార్కెటింగ్ అధికారి

మీ ఆహారమునకు తోడుగా వుపయోగించి ఈ ప్రత్యేక ఆరోగ్యకరమైన టానిక్‌ను వాడండి. మారక ఉత్సాహం, అమోఘమైన పటిమనుపొంది మీ నిత్యకృత్యములన్ని ఆనంద మయమగును అంతరమను విరోధించుటకు మీ శరీరమున కవసరమగు పుష్టికర పదార్థములన్ని లభించును

ఎదిగే పిల్లలకు మిక్కిలి ఉపకారమైన వాటర్‌బరీస్ కాంపౌండు అత్యావశ్యకం— దగ్గు పడిసెములను తట్టుకొనగల శక్తి నిచ్చును

వాటర్ బరీస్ కాంపౌండ్

మిమ్ములను శక్తివంతులుగా నుంచును

KAS 143

కళకళలాడేముఖం-కార్యసాఫల్యతకు కీటుకు

కె.పి.

క్రీడారంగం

రెండవ క్రికెట్ టెస్టు పోటీ

235 పరుగులకు ఇండియా జట్టు అవుటు

లండన్, జూన్ 19 ఇండియా, ఇంగ్లండులకు నేడిక్కడ లార్డ్సు గ్రౌండులో ప్రారంభమైన రెండవ క్రికెట్ టెస్టు పోటీలో ఇండియా జట్టు 235 పరుగులకు అవుటు అయ్యారు ఆ తరువాత బాటింగు ప్రారంభించి ఇంగ్లండుజట్టు ఆటనుగిసే సమయానికి ఎట్టివస్తం లేకుండా ఎనిమిది పరుగులు చేశారు.

ఇండియా జట్టు 'టాస్' గెలిచి మొదట బ్యాటింగు చేయడానికి పూనుకున్నారు పీపెనింగు బాట్స్‌మన్ మన్‌కడ్, పి. రాయ్ లంచిసమయానికి అవుటుకాకుండా 92 పరుగులు చేశారు మొదటి వికెట్ పార్ట్‌నర్‌షిప్ వల్ల మొత్తం 106 పరుగులు లభించినవి మన్‌కడ్ (72), రాయ్ (85) అవుటు అయిన తరువాత ఇండియా బాట్స్‌మన్‌లో హజారే మినహాగా మరెవ్వరూ ఇంగ్లండు బౌలింగును ఎదుర్కొని నిలువలేక పోయారు హజారే అవుటుకాకుండా 69 పరుగులు చేసి, ఇండియాజట్టుకు ఆమాత్రం పరుగులైనా లభించేటట్లు చేశారు

ఇంగ్లండుజట్టులో మార్పులేదు ఇండియా జట్టులో రెండు మార్పులు జరిగినవి ఇంగ్లండు—ఎల్ హటన్ (కాప్టన్) సింప్సన్, మే, కాంప్టన్, గ్రావినే వాట్కిన్స్, ఇవాన్స్, జేమ్స్ కిన్స్, షేకర్, టెస్టర్, ట్రూమన్

ఇండియా—హజారే (కాప్టన్) లాయ్, మంత్రి ఉమ్రిగర్ మన్కడ్, రామచంద్, అధికారి, మంజ్రేకర్, గులామ్ అహ్మద్, ఫాడ్కర్, పింజే

స్కోరు వివరాలు—ఇండియా మొదటి ఇన్నింగ్సు—మన్కడ్-72 రాయ్ 85 ఉమ్రిగర్-5 హజారే (నాట్ అవుట్)-69 మంజ్రేకర్-5 ఫడ్కర్-8, రామచంద్-18, అధికారి-0, మంత్రి-1, పింజే-5, గులామ్ అహ్మద్-0, ఎక్ట్రా 5-17, మొత్తం 235 ఇంగ్లండు మొదటిఇన్నింగ్సు- లెన్ హటన్ (నాట్ అవుట్)-6, పింప్సన్ (నాట్ అవుట్)-3, మొత్తం-9

ఇండియా మొదటి ఇన్నింగ్సులో టెస్టర్ 62 పరుగులకు 3 వికెట్లు, జేమ్స్ కిన్స్ 26 పరుగులకు ఒకవికెట్ వాట్కిన్స్ 87 కు 3, ట్రూమన్ 72 కు 4 తీసుకున్నారు

ఇండియా ఒలింపిక్ హాకీజట్టు

బొంబాయి, జూన్ 19: ఇండియా ఒలింపిక్ హాకీజట్టులో కొందరు ఆటగాళ్ళను తూర్చుతారనే వార్తలు నిరాధారమైనవని ఇండియా హాకీ సమాఖ్య కార్యదర్శి శ్రీ మేజర్ ధ్యాన్‌చంద్ నేటి ఘోషణం కాలం ఇక్కడ ప్రకటించారు

ఇదివరకే ఎన్నుకొనబడిన 17 మంది ఆటగాళ్ళను, మేనేజరు శ్రీ ఎస్ ఎల్ మిశ్రా కోచ్ మేజర్ ధ్యాన్‌చంద్ సింగు హెల్సింకీ వెళ్ళడం నిశ్చయమనికూడా ఆయన చెప్పారు హాకీజట్టు ప్రయాణానికి ఉదారంగా విరాళాలు ఇమ్మని తిరిగి అభ్యర్థిస్తూ ఇంతవరకు 1,500 రూపాయలు మాత్రమే తనకు చేరినవని ఆయన వెల్లడిచేశారు

సిటీ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు జూన్ 20 మద్రాసు యునైటెడ్ క్లబ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో గతశాయంకాలం మిలర్వా ఫుట్‌బాల్ క్లబ్ చేతిలో తంజావూరు యునైటెడ్ క్లబ్ జట్టు ఓడిపోయారు (2-2) మిలర్వా తరపున రాజులింగం రెండుగోల్సు, వేలు, విలియమ్సు, మాధవన్‌లు ఒక్కొక్క గోలు చొప్పున తంజావూరు తరపున కిట్టు, క్రిస్టీ చెరొక గోలు చేశారు

ఇండియా ఒలింపిక్ జట్టు

కలకత్తా, జూన్ 18 హెల్సింకీలో జరుగనున్న ఒలింపిక్ పోటీలలో పాల్గొనే ఇండియా ప్రతినిధులు రెండు జట్లుగా హెల్సింకీ వెళ్లుతారు ఈ సందర్భంలో ఆఖరివార్తలు చేయడానికై జాతీయ ఒలింపిక్ సంఘ కార్యదర్శి హెయక్ ఉల్‌హాక్ ఈ రోజున ఇక్కడికి వచ్చారు మొదటి జట్టు కలకత్తానుంచి జూన్ 28 న, రెండవజట్టు జూలై 7 న బయలు దేరుతారు తిరిగి వచ్చేటప్పుడు కూడా వారు రెండు జట్లుగానే ప్రయాణం పొగిస్తారు

సిటీహాకీ టూర్నమెంటు

మద్రాసు జూన్ 20 ఎమ్ సి సి హాకీ టూర్నమెంటులో గత సాయంకాలం చీపాక్‌లో చెంగల్పట్టు రిజర్వ్ పోలీసు (2-0) పెలి గ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్‌ను ఓడించారు క్వార్టర్ ఫైనల్ చెంగల్పట్టు పోలీసుకు బొంబాయిరాష్ట్ర పోలీసుకు పోటీ జరుగుతుంది

మద్రాసు చతురంగం పోటీలు

మద్రాసు, జూన్ 20 చెన్నరాష్ట్ర చతురంగం సంఘం యాజమాన్యంలో జరిగిన చెన్నరాష్ట్ర చతురంగం లీగు ఛాంపియన్ షిప్‌లో పాల్గొన్న ఆటగాళ్ళకు గత సాయంకాలం చెన్నపురి ఆంధ్రమహాసభ భవనంలో బహుమతులు పంచిపెట్టారు. మద్రాసు ప్రభుత్వ గ్రాంథికాధికారి ప్రధానకార్యదర్శి కాళ్ళ జైరెక్టరు శ్రీటి ఎస్ రామచంద్రన్ అధ్యక్షత వహించారు శ్రీమతి రాజమ్మాళ్ అవంతరామన్ బహుమతులు పంచిపెట్టారు

ఈ టోర్నమెంటు డైరెక్టరు శ్రీ టి ఎస్ వేదిక చదివి వినిపించారు లీగు చ్యాంపియన్‌షిప్‌లో చెరొక పది పాయింట్లు సాధించిన శ్రీ జి ఎస్ సంగీకరించారని నడు వడమానన్‌లకు [illegible] క్రీమిటాంబులు విచ్చ[illegible] లో ఈయన ఈ అంశాన్ని తెలిప[illegible]

గడువుతేదీ దాటిన మిల్లువస్త్రాల నిల్వలు

కంట్రోల్‌శాఖ డైరెక్టర్ ప్రకటన

మద్రాసు, జూన్ 20 కంట్రోలు వస్తువుల డైరెక్టరు ఈ క్రింప్రకటన చేస్తున్నారు

మిల్లులు 1-1-51 వ తేదీన ఆ తరువాతను ఉత్పత్తిచేసి, గడువుదాటిన బట్టలను వర్తకులు 31-7-52 వ తేదీ వరకు విడిగా నుంచుతూ వ్యాపారం సాగించవచ్చునని ఇదివరకు 17-6-52 తేదీన జారీచేసిన ఉత్తరువులో తెలుపబడింది అట్టిగడువు మీరిపోయిన బట్టలను 1-8 52 వ తేదీవాటికి ఉంచుకోవే వర్తకులు తమ నిలవల వివరాలను ఆయాజిల్లాల కలెక్టర్లకు తెలిపి, అందుకు చెల్లించ వలసిన రుసుము చెల్లించి, కొత్తగా తిరిగి నమోదు చేయించుకోవాలి

1950-51లో ప్రభుత్వ పరీక్షల సమీక్ష

మద్రాసు, జూన్ 18 1950-51 లో మద్రాసు ప్రభుత్వ పరీక్షల కమిషనర్ జరిపిన పరీక్షలను గురించిన రిపోర్టులోని ముఖ్యాంశాలు దిగువన ఉదహరించ బడినవి 16 ప్రభుత్వ పరీక్షలు 1465 కేంద్రాల్లో (1949 50 లో 1528 కేంద్రాల్లో) జరుపబడినవి 2,05 662 మంది విద్యార్థులు రిజిస్టరు చేయబడి, 1,96,164 మంది పరీక్షలకు హాజరయారు యస్ యస్ యల్ సి, 8 వ స్టాండర్డు పాంశికిక పరీక్షలు వీటికి వచ్చినవారి సంఖ్యలో అభివృద్ధి కనబడుతుంది 1950 అక్టోబరులో మొదటిసారి, 1951 మార్చిలో 2వసారి మొత్తం 2 యస్ యస్ యల్ సి పరీక్షలు సంవత్సరంలో జరుపబడినవి 1951 మార్చిలో యస్ యస్. యల్ సి పరీక్షకు 860 స్కూళ్ళనుంచి (క్రితం సంవత్సరం 769 స్కూళ్ళ నుంచి) విద్యార్థులు హాజరయారు ఈ స్కూళ్లలో 849 స్కూళ్ళ విద్యార్థులు భాషాకాని ఇతర సబ్జెక్టులను రాష్ట్ర భాషల్లో ఏడో ఒక దానిలో వ్రాశారు 1951 మార్చి పరీక్షకు జతలేకుండా 502 మంది హరిజన విద్యార్థులు క్రితం సంవత్సరం 1078 మంది హాజరయారు

8 వ స్టాండర్డు పరీక్షకు ఈ సంవత్సరంలో ఈ పబ్లిక్ పరీక్షలు చేయబడింది పరీక్ష మొదటిసారి 1951 లో జరుపబడింది క్రితం సంవత్సరంలోకన్న 5,352 మంది ఎక్కువ విద్యార్థులు పరీక్షకు హాజరయారు పరీక్ష వ్రాసిన 18 918 మంది విద్యార్థుల్లో 4781 మంది ఉత్తీర్ణులయారు

బేసిక్ టి ఎస్, ఎల్ సి పరీక్ష ఈపరీక్ష మూడవసారి 1951 ఏప్రిలులో జరుపబడింది

కాలేజియేటు ట్రెయినింగు టీచర్ల సర్టిఫికెట్టు పరీక్ష సైదాపేట ఉపాధ్యాయ కళాశాలలోను, రాజమండ్రి ప్రభుత్వ ట్రైనింగు కళాశాలలోను ఈపరీక్షలు జరుపబడినవి. 1950 ఏప్రిలు, 1950 అక్టోబరు నెలల్లో 85 మంది పురుషులు, 4 మంది స్త్రీలు పరీక్షలకు హాజరయారు 81 మంది పురుషులు, 8 మంది స్త్రీలు పాసైనారు

పండితుల ట్రైనింగు సర్టిఫికెట్టు పరీక్షలు రాజమండ్రి ప్రభుత్వ ట్రైనింగు కళాశాలలోను, సైదాపేట ఉపాధ్యాయ కళాశాలలోను, కళికోడ్ ప్రభుత్వ ట్రైనింగు కళాశాలలోను, మంగళూరు ప్రభుత్వ ట్రైనింగు కళాశాలలోను, పండితుల శిక్షణకోర్సులు, తెలుగు, ఉర్దు తమిళం, మళయాళం, కన్నడ భాషల్లో జరుపబడి, రెండు పరీక్షలు జరుపబడినవి

ఈ సంవత్సరంలో జరుపబడిన ఇతర పరీక్షలు భారతీయ సంగీతం ఉపాధ్యాయ సర్టిఫికెట్టు పరీక్ష సాంశికిక ఉపాధ్యాయ సర్టిఫికెట్టు పరీక్ష ప్రభుత్వ సాంశికిక పరీక్షలు, పార్టు 1 పార్టు 2 తోయిపైద్య పరీక్షలు

మరికొన్నిపల్లెలకు విద్యుచ్ఛక్తి

మద్రాసు, జూన్ 16 మద్రాసు ప్రభుత్వం తాజాగా 8 విద్యుచ్ఛక్తి స్కీములను మంజూరు చేసింది

చిత్తూరుజిల్లా, పుత్తూరుతాలూకాలోని తిరుపుకేట పరస్వతీపిలాపురం పిరకాపేరిర జపురం, 8 పల్లెటూళ్లు గ్రామాల్లో 48 వ్యవసాయ పంపుసెట్లకు, 8 పరిశ్రమలకు, 10 ఇళ్ళకనెక్షన్లకు విద్యుచ్ఛక్తి సప్లయి అంచనా ఖర్చు రూ 1,31 000 ఉత్తర ఆర్కాటు జిల్లా ఆర్కోణం తాలూకాలో 4 గ్రామాలకు కోయంబత్తూరుజిల్లా అవినాశితాలూకాలో 4 గ్రామాలకు అంచనా ఖర్చు రూ 8 84 500

ప్రైవేటు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష

మద్రాసు, జూన్ 18 సెకండరీ స్కూళ్లలో 2 వ, 8 వ ఫారములకు వచ్చే ప్రైవేటు విద్యార్థులకు ప్రవేశ పరీక్షను జరుపాలని ప్రభుత్వం చేసిన ఉత్తర్వులు ఈ సంవత్సరం అమలు జరుపబడనని సమాచార ప్రకటనశాఖ డైరెక్టరు నేడు ఒక ప్రకటనచేశారు

కమ్యూనిస్టు చైనా ప్రాతినిధ్య సమస్య

అంతర్జాతీయ కార్మిక సమాఖ్య ఆర్థికసంఘ నిర్ణయం

జనీవా, జూన్ 18 అంతర్జాతీయ కార్మికసమాఖ్య ఆర్థికసంఘం యిరోజున ఇండియా, బర్మాల ఆక్షేపణలను నిరాకరిస్తూ, ప్రస్తుతం-యిక్కడ జరుగుతున్న సమాఖ్య సర్వసభ్యసమావేశంలో ఓటుచేయడానికి జాతీయవాద చైనాకు అనుమతి ఇచ్చినది జాతీయవాద చైనా చుంగ్‌కింగ్‌లో కకావికలై ఉన్నది కాకీమాట అటుంచినా, చైనాప్రజలకు ప్రాతినిధ్యం వహించే హక్కు జాతీయవాద చైనాప్రభుత్వానికి లేదని భారతప్రతినిధి శ్రీ వి కె ఆర్ మీనన్ వాదించారు

కాకీలు చెల్లించకపోతే అంతర్జాతీయ కార్మికసమాఖ్య కార్యవర్గంనుండి జాతీయవాద చైనాప్రతినిధిని తొలగించాలని బర్మాప్రతినిధి కోరారు ఓటుచేయడానికి అనుమతించమంటూ జాతీయవాద చైనాప్రతినిధి చేసిన అభ్యర్థనకు అనుకూలంగా 81 ఓట్లు ప్రతికూలంగా 7 ఓట్లు వచ్చినవి అరుదేశాలు తటస్థంగాఉన్నవి

పాకిస్థాన్ భారతదేశాల మధ్య ప్రయాణం

పెప్టెంబరు 1 నుండి పాస్ పోర్టుల పద్ధతి అమలు

కలకత్తా, జూన్ 18: పాకిస్థాన్ భారతదేశాల మధ్య ప్రయాణాలకు పాస్ పోర్టు-విసాపద్ధతి వచ్చే సెప్టెంబరు 1 తేదీ నుండి అమలులోనికివస్తుందని పాకిస్థాన్ ప్రధాని నూరుల్ అమీన్, ఢాకానుంచి కరాచీ వెళ్లుతూ డమ్‌డమ్ మీదుగా వెళ్లిన వారు, నేడు ప్రకటించారు ప్రయాణాలకు ఈ పద్ధతిని అమలుచేసే విషయమై నిర్ణయం ఇటీవల కరాచీలో జరిగిందని వారు అన్నారు భారతీయులు పాకిస్థాన్‌లోనికి ప్రవేశించడానికి యిచ్చే అనుమతి పత్రాలు 6 రకాలుగా వుంటవని తెలుస్తున్నది ఈ అనుమతి పత్రాలను పోస్టులో తెప్పించుకోవచ్చు బసప్పటికి ఈపాస్ పోర్టు పద్ధతి సెప్టెంబరు 1 నుంచి అమలులోనికి రావడం సంతోషాస్పదమని విజ్ఞులు అంటున్నారు

మద్యపాననిషేధం

దేశం అంతటా ఏకవిధానావశ్యకత

పట్నా, జూన్ 18 ఇండియాలో అంతటా అమలులోఉన్న ఎక్సైజ్ విధానాన్ని మద్యపాననిషేధ విధానాన్ని పరిశీలించి, వివిధ రాష్ట్రప్రభుత్వాలకు తగిన సూచనలు చేసే నిమిత్తం ఒక ఉన్నతాధికారసంఘాన్ని నియమించాలని మధ్యప్రదేశ్ మద్యపాననిషేధ పరిశీలనసభ్యుడు శ్రీ కె కోదండరావు భారతప్రభుత్వానికి సూచించారు ఆయన సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటి సభ్యుడు

మధ్యప్రదేశ్‌లో మద్యపాన నిషేధంపై రాష్ట్రప్రభుత్వానికి విడిగానుర్పించిన నివేదికలో ఆయన ఇలా సూచించారు "మద్యపానవిషేధం విషయంలో ఇండియాలో అంతటా ఒకే విధానం అనుసరించాలి వివిధ రకాల మత్తుపదార్థాలను నిషేధించడంలో రాష్ట్రంలో అంతటా ఒకే విధానం అనుసరించడంకాని, ఒకే సమయంలో అన్ని ప్రదేశాలలో అట్టి చర్యలు తీసుకోవడంకాని జరగడంలేదు కల్లు ఒక రోజున, విదేశీ సారాయి మరొక రోజున నిషేధించడం జరుగుతున్నది ఒక ప్రదేశంలోఒకప్పుడు, ఇతరచోట్ల ఇతర సమయాలలోను అట్టి చర్యలు జరుపుతున్నారు నిషేధం కారణంగా దొంగతనంగా సారాయిబట్టీ పట్టడము, అక్రమవ్యాపారం పెరిగినవి

"వ్యక్తిగతమైన రేషనింగు విధానం అనుసరించాలి ఇతర పట్టాలవలెనే ఈ పట్టాన్నికూడా ప్రజలు పాటించకపోగా, రహస్యంగా మత్తుపదార్థాలు సేవించడం అధికమౌతుంది కాని తగ్గదు నిషేధంవల్ల కాపాలాంటేకే నిర్లక్ష్యం ప్రబలుతుంది ఎక్సైజ్ నిబంధనలవల్లకూడా ప్రయోజనం లేకపోతున్నది మద్యపాన నిషేధంవల్ల అనీతికూడా ప్రబలినది"

చేనేత కాంగ్రెసు కార్యదర్శి హర్షం

నిడుబ్రోలు, జూన్ 9 మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన ఆహారధాన్యాల కంట్రోలు రేషనింగు రద్దు చేయడం గూర్చి శ్రీ ప్రగడ కోటయ్య గారిలా ప్రకటించుచున్నారు

ఆహారధాన్యాల కంట్రోలు, రేషనింగు రద్దుపరచటములో ప్రభుత్వము అతిసాహసపైన పని చేసినదనటంలో సందేహములేదు చాలా కాలంగా ప్రజలు కావాలని కోరుచుండిన కంట్రోలు రద్దుకు మద్రాసు ప్రభుత్వం మున్ముందుగా పూనుకోవడం సంతోషము ప్రజాభిప్రాయము మన్నించబడిందన్న ప్రతిష్ఠ రాజాజీ ప్రభుత్వమునకు దక్కింది

అయితే ఈనిర్ణయము వలన ముందే కృష్ణగిల పరిణామములపట్ల ప్రభుత్వం తన కార్యాచరణను సుస్థిరపరచుకొనియున్నది.

ఒరిస్సా కమ్యూనిస్టు శాసనసభ్యులు

సభనుండి నిష్క్రమణ

భువనేశ్వర్, జూన్ 18 ఒరిస్సా శాసనసభలోని కమ్యూనిస్టుపార్టీ సభ్యులు వివిధపార్టీలతో అసెంబ్లీలో స్థానాలను సక్రమంగా కేటాయించలేదనే కారణంవల్ల సమావేశంనుంచినిష్క్రమించారు ఇటీవల సోషలిస్టుపార్టీనుంచి రాజీనామా ఇచ్చిన గిరీశచంద్ర రాయ్‌గారు కూడా కమ్యూనిస్టులతో పాటు బయటికి వెళ్లిపోయారు

వీరందరూ అసెంబ్లీ విద్యాశాఖ గ్రాంటుపై చర్చ ఉపక్రమించగానే తిరిగి సభాభవనంలోకి వచ్చారు

నవరస సత్యాగ్రహం

గణతంత్ర పరిషత్ సభ్యుడువేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ప్రధాని నవకృష్ణచౌధరిగారు గుంటూరు ప్రాంతంలోని ఆదిమవాసులు (కోరాపుట్టి జిల్లాలో) 'భూసత్యాగ్రహం' పాగిస్తున్నారనీ ఇతరుల భూములలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారనీ తెలియజేశారు పరజాతికి చెందినవారు ఇటీవల ఒక ప్రత్యేక కమిటీని నియమించారనీ, 'అన్యులు ఆక్రమించిన భూములను తిరిగి తమకు ఇవ్వాలని తీర్మానించారనికూడా ప్రధాని చెప్పారు భూములు ఓంప్రభుత్వంలో తమవే అనిబట్టి అని తమకే చెందాలని పిరి వాదన అన్నారు ఆందుకోసం సత్యాగ్రహం సాగిస్తున్నారట పరజాతివారిని కొందరు కాంగ్రెసువారే రెచ్చగొడుతున్నారనే వాదనను ప్రధాని నిరాకరించారు

కరూర్ వద్ద భూకంపాలు

జియలాజికల్ సర్వేశాఖ వారి పరిశోధన

మద్రాసు, జూన్ 19 తిరుచినాపల్లి జిల్లాలో కరూర్ వద్ద పర్వత ప్రాంతంలో గత రెండుమాసాలుగా అడపా తడపా భూమి కంపించుటము, భూమిలోనుంచి ఉరుములవంటి శబ్దాలు వినపడడము జరుగుతున్నది, ఈ వైపరీత్యం పరిశోధించడానికి ఇండియా జియలాజికల్ సర్వేశాఖ ఇరువురు అధికారులను పంపినది

రంగమలై పర్వతాలలో ఏప్రిల్ 26 నుంచి అట్టిశబ్దాలు వినపడుతున్నవి భూమికూడా స్వల్పంగా కంపిస్తున్నది మొదటిసారి ఏప్రిల్ 26 నుంచి 30 వరకు వరుసగా ఈ వైపరీత్యం సంభవించినది. ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు మొదట భీతావహులైనారు ఇప్పుడు వాటికి అలవాటు పడినట్లు తెలుస్తున్నది అయితే పూనాలోని నేషనల్ జియలాజికల్ కేంద్రంలోని సీస్మోగ్రాఫ్ యంత్రాలు ఆయా సమయాలలో ఎట్టి భూకంపాలను రికార్డు చేయలేదు ఇతః పూర్వం ఇండియాచరిత్రలో ఇదివరకెన్నడూ వింధ్యపర్వతాలకు దక్షిణ ప్రాంతంలో ఎట్టి భూకంపాలు సంభవించలేదు

జమీందారీలకు నష్టపరిహారం

మద్రాసు, జూన్ 19 మద్రాసు ప్రభుత్వంవారు ఈవిధంగా ప్రకటిస్తున్నారు 1947 సెప్టెంబరు 7 తే ప్రభుత్వం స్వాధీనంచేసుకున్న కొన్ని అండరు పైన్యూరు ఎస్టేట్లకుగాను (మొదటి గ్రూపులో ప్రకటించబడినవి) 1859 ఫసలీకి ముద్దన ఇచ్చే నెల్లింపుగా ప్రభుత్వం తిరపున మద్రాసు సెటిల్మెంటు డైరెక్టరు విజయనగరం, చిత్తూరు ఎస్టేట్ల రద్దు ట్రిబ్యునలు సైర్ మన్ వద్ద కొన్ని అదనపు మొత్తాలను జమకట్టారు కొన్ని ఎస్టేట్ల విషయంలో ఇంతకుముందే జమకట్టిన మొత్తాలు తిరిగి తీసుకోబడినవి ఏయే ఎస్టేట్లకు మొత్తాలను జమకట్టిందీ యే యే ఎస్టేట్లకు కట్టిన మొత్తాలను తిరిగి తీసుకున్నదీ ఎంతెంత జమకట్టిందీ తిరిగి తీసుకున్నదీ ఈ వ్యవహారం యే యే తేదీలలో జరిగినదీ వగైరా సమాచారం 1952 ఏప్రిలు 30 తే పార్టు సెయింటు జార్జి గెజెటు 543-545 పేజీలలో ప్రకటించబడినది

సత్రవాడ గ్రామంలో స్త్రీ హత్య

అనుమానంపై భర్త అరెస్టు

వరంగల్, జూన్ 17 వాయల్పాడు తాలూకా మూరపల్లి గ్రామవాసైన సి వెంకట్రామయ్య అను అతను వరంగల్కి సమీపమునగల సత్రవాడ గ్రామంలో తన భార్యయగు పుల్లక్క అనే కామాక్షిఅమ్మను నిన్న వుదయం కత్తితో పొడిచి హత్యచేశాడన్న అనుమానంపై పోలీసు యిన్‌స్పెక్టరు శ్రీ సి జె గర్భన్నాథంగారు అరెస్టుచేసి వరంగల్ తీసుకొనివచ్చారు పోలీసులు దర్యాప్తులు సాగిస్తున్నారు శవాన్ని పరీక్షకు పల్లిపట్టు వైద్యశాలకు పంపారు (స్వ ని)

సింహళభారతీయులపై పోలీసుల దౌర్జన్యం

న్యాయశాఖమంత్రి సమర్థన

కొలంబో జూన్ 18 జూన్ 9 తేదీన సింహళ పోలీసులుభారత కాంగ్రెసు వాదులపై గైకొన్న దర్యాయాయమైన దేవని సింహళ న్యాయశాఖ మంత్రి శ్రీ లలిత రాజపాక్సే నేడు సెనేటు సభలో ప్రకటించారు

"పోలీసులు కాంగ్రెసు వాదులను తెత్తలతో కొట్టలేదు తమ నాయకులను అనుసరిస్తున్న 2 వేల మంది భారతకార్మికులను, పార్లమెంటులో వీరు ప్రతినిధులు ప్రవేశించడం చూడడానికి వచ్చిన వేలాది సింహళీయులను సంఘర్షణ జరగకుండా చేయడానికి భారతనాయకులను ఒక కూటార్ వ్యాన్‌లో వుంచారు ఆవాడు ఉదయం నుండి 2 వేల భారత కార్మికులు తమ ఎస్టేట్లనుండి వచ్చి నగరమునందలి వివిధ భాగాల్లో వుండి అంతా కలిసి పార్లమెంటు భవనందగ్గరకు రాదలచారు రురుక్షేత్రంలోనే ఆవాడు వారు పార్లమెంటు వద్దకు రావడానికి సమాచేశైనవారు అదిగాక 5 గురు అంతకు యెక్కువమంది ఒక్కచోట చేరడం న్యాయవిరుద్ధము ఇట్టి న్యాయవిరుద్ధమైన పనిని చేయకుండా వారించడం పోలీసుల విధి" భారత నాయకులను మధ్యాహ్నం 12 30 దాకా వ్యాన్‌లో వుంచడం న్యాయమే పార్లమెంటు సమావేశంముగిసేందాకా వారినిమాటాడులో అట్టిపెట్టడంవల్ల పోలీసులు సంఘర్షణ జరగకుండా చేశారు అని లలిత రాజపాక్సే అన్నారు.

శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్న భారతీయులపై పోలీసులు చేసిన అత్యాచారాన్ని విచారించడానికి నిష్పాక్షికమైన కమిషన్ను యేర్పరచాలని కోరుతూ శ్రీ సలేకా చేసిన ఉపన్యాసానికి సమాధానంగా మంత్రి పైవిధంగా చెప్పారు పోలీసుల దర్యాప్తీనిజమ్‌ను తెలదన్ని పోయిందని సలేకగారు ఆరోపణ చేశారు.

రైలు క్రిందపడి సివిల్ సప్లయిశాఖ ఉద్యోగి మరణం

బర్వాన్, జూన్19 బర్వాన్‌సివిల్ సప్లయి శాఖ గస్తీదళాధ్యక్షుడు సుధీర్‌కుమార్ మజుందార్ ఈ ఉదయం శక్తిఘర్ స్టేషన్‌వద్ద ఒక గూడ్స్ రైలు బండికిందపడి వెంటనే మరణించాడు దియ్యం దొంగరవాణాలను అరికట్టడానికి పర్యవేక్షణ జరుపుతుండగా ఈప్రమాదం జరిగింది

రేడియో

జూన్ 22 ఆదివారం

విజయవాడ ఉ॥ 7-0 తెలుగున వార్తలు 7-15 మద్రాసు(బి)వలె 7-30 మద్రాసు (ఎ) వలె 8-0 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు

మ॥ 1-0 మద్రాసు వలె 1-30 మద్రాసు (ఎ) వలె 1-40 హిందీలో వార్తలు 1 50 నుంచి 2-0 వరకు తెలుగున వార్తలు 4-0 నుంచి 4-30 వరకు లోమ్మర్లిలు

సా॥ 5-30 ఎమ్ రామలింగశాస్త్రి 5-50 టి శేషవులు- వయోలిన్ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమము విధి భాగవతం (మొదటిభాగం) 7-0 తెలుగువార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము— విధి భాగవతం (రెండవ భాగము) 7-30 ఎమ్ రామలింగశాస్త్రి 7-45 పాంఘళ భీమపర్వతి ప్రసంగము— చిట్టా మల్లికార్జున రావు 8-0 షేక్ ఆదంసాహెబ్- నాదస్వరం 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 చిత్రవాణి (రి) 9-30 ముగింపు

మద్రాసు (ఎ): ఉ॥ 7 హ్యాకతము 7-15 తమిళమున వార్తలు 7-30 ఉదయగానము రి 8 నుంచి 8-15 వరకు ఆంగ్లమున వార్తలు

మ॥ 1 టి వి విశ్వనాథన్ ఎ ఐ ఆర్ ఆర్కెస్ట్రాసహా 1 30 గీతమంజరి రి 1-40 హిందీలో వార్తలు 1-50 గాన మంజరి రి 2 తమిళమున వార్తలు 2-10 గానమాలిక రి. 2-30 గీతికాంశువు 3 టి జానాంజాలి చిత్తూరు గోపాలకృష్ణన్ వయోలిన్, పాలఘాట్ కె తుంజామణి మృదంగం 4 మళయాళమున కార్యక్రమము 4-15 అపత్యప్రేమం కన్నడమున వాటిక 4-30 నుంచి 5 వరకు పాశ్చాత్య సంగీతము రి

సా॥ 5-30 ఎస్ అనంతకృష్ణన్ 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-15 ఎస్ విశాలాక్షి 6 45 మైలాం వి. ఎస్ పాండియాయకం 7-15 తమిళమున వార్తలు 7-30 గీతమంజరి రి 7-45 మద్రాసు (బి) వలె 9 ఆంగ్లమున వార్తలు 9-15 తారంగేశ ఆర్ ఆర్ మూర్తి 10 పాశ్చాత్య సంగీతము రి 10-30 ముగింపు

మద్రాసు (బి) ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 ఎ ఆర్ సుందరం(రి) 7-30 తమిళమున పిల్లలకార్యక్రమము 8నుంచి 8-15వరకు మద్రాసు (ఎ)వలె

మ॥ 1 మద్రాసు (ఎ) వలె 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గానమంజరి (రి) 1-50 తెలుగువార్తలు 2 వేణువు నిలయవిద్వాంసుడు 2-15 ఆటవిడుపు పిల్లల కార్యక్రమము 3 మద్రాసు (ఎ) వలె 4 గానమాలిక (రి) 4-30 నుంచి 5 వరకు మద్రాసు (ఎ) వలె

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె వలె 6-15 పాయంసంగీతము (రి)6-30 గ్రామస్థుల కార్యక్రమము - విధి భాగవతం (మొదటిభాగం) 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము-విధి భాగవతం (రెండవ భాగం) 7-30 మద్రాసు (ఎ) వలె 7 45 ఎస్ ముత్తుమీనాక్షి 8-15 వెల్లూర్ ఆర్ కె శ్రీరాములు - వయోలిన్ 9 మద్రాసు (ఎ) వలె 9-45 శ్రోతలుకోరినపాటలు (రి) 10 30 ముగింపు

హైదరాబాదు ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 పూపలి కృష్ణమూర్తి, 8 ఆంగ్లమున వార్తలు 8-15 కన్నడయలాల్, 8 35 లెంగారీబాయ్, 8-40 ఎ ఎమ్ గాడ్ బోలే, 8-50 జహీద్ అలీ, 9 ఉర్దూలో వార్తలు 9 15 బాలవినోదం 9-45 నుంచి 10-30 వరకు స్త్రీ సంపాదకీ

మ॥ 12-30 చిత్రపటోపే(రి) 12-50 మహారాష్ట్రమున వార్తలు 1 పిల్లల కార్యక్రమము, 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజూష (రి) 1-50 నుంచి 2 వరకు తెలుగున వార్తలు

సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమము, 6 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు, 6-15 జహీద్ అలీ 6-35 ఎ ఎమ్ గాడ్ బోలే, 6-35 లెంగారీబాయ్, 6-45 గ్రామసీమ, 7 తెలుగుల వార్తలు 7-15 గ్రామసీమ, 7-40 కన్నడమున వార్తలు 8 ఉర్దూలో వార్తలు 8-15 జేళ్ళదిమ్మరుల వర్తనలు ప్రసంగము గాజేపల్లి జగన్నాథం, 8-35 కన్నయలాల్, 8-40 లెంగారీబాయ్, 9 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు 9-30 ఏ హీరాలాల్-మాలికోష్, హిందోల్ 10-15 ముగింపు

కావలెను

బంగలక్ష్మి ఇన్సూరెన్సు లిమిటెడ్ 58 వి సెకండ్ లైన్ బీచ్ మద్రాసు

సెలవు రు 150/- లతో ఆంధ్రజిల్లాలలో పని చేయుటకు ఇన్‌స్పెక్టర్లు కావలెను చీఫ్ లేక స్పెషల్ ఏజెంట్సీలకు పంపుకొనిన దరఖాస్తులు కూడా ఆలోచించబడును కరీమ వేతనము, ఉదారమైన ఆదరణ. అనుభవము, పలుకుబడి గల వారే క్రొంచి మేనేజరుగారికి దరఖాస్తు చేయవలెను.

కంచన*

(తెలుగు)

ఇప్పుడు

ఆంధ్రదేశమున అన్ని ముఖ్యకేంద్రాలలోను

ప్రదర్శింపబడుచున్నది.


మిథైనందిన రవాణా
సమస్యను పరిష్కరించుకొనండి.
పెర్గూసన్ 3 - టన్నుల ట్రెయిలర్‌తో
ట్రాక్టరు దర యా. 7300/ లు మీ దగ్గరవున్న
డీలరు వద్దనికి ఉచిత రవాణా ఇవ్వబడును. అమ్మకం ఇతర
స్థానిక వస్తువులు ప్రత్యేకంగుమిహాలంలోప్రదర్శన ఏర్పాటుఅవుతుంది
K
FERGUSON SYSTEM
కమాని ఇంజనీరింగ్ కార్పొరేషన్